




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 09 శనివారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 324

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatnam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur









## 30 ఏళ్లుగా మోదీకి రాఖీ కడుతున్న ముస్లిం మహిళ..

- ఖమర్ మొహ్సిన్ షేక్ - ఎవరు ఈ మోదీ చెల్లెలు?
- ఒక లేఖతో మొదలైన సోదర-సోదరి బంధం
- సరిహద్దులు దాటిన అనుబంధం

3




## తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన నిర్ణయం..

- కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరిన స్టాలిన్
- త్రిభాషా సూత్రానికి బదులుగా ద్విభాషా అజెండా
- మాతృభాష, ఆంగ్లానికి సమాన ప్రాధాన్యం

9

# రాహుల్ ఆరోపణలతో ఈసీ అలర్ట్

- రాహుల్ గాంధీ ఆరోపణలతో రాజకీయ కలకలం
- కర్నాటక, మహారాష్ట్ర ఈసీ చీఫ్‌ల నుంచి రాహుల్‌కు సవాళ్లు
- ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం అఫిడవిట్ డిమాండ్
- కాంగ్రెస్ వెనక్కి తగ్గనన్న స్పష్టమైన సంకేతాలు
- 4 రాష్ట్రాల ఈ-ఓటర్ వెబ్‌సైట్లు డౌన్
- డేటా లీక్ భయంతోనే వెబ్‌సైట్లు మూసేశారా?
- ఈసీ మౌనం - కాంగ్రెస్ అనుమానాలు మరింత గాఢం



2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

కర్నాటక, మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల సందర్భంగా భారీగా ఓట్ల చోరీ జరిగిందని, దీనికి ఈసీయే కారణమంటూ లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. రాహుల్ ఆరోపణలతో ఇన్నాళ్లూ స్వతంత్ర సంస్థగా చెప్పుకుంటున్న ఈసీ ఆత్మరక్షణలో పడిపోయింది. రాహుల్ ప్రెస్ మీట్ పెట్టి ప్రజెంటేషన్ ఇస్తుండగానే కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారులు ఆయనకు సవాళ్లు విసరడం ప్రారంభించారు.ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రమాణం చేసి అఫిడవిట్ సమర్పించాలని, లేకపోతే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ కర్నాటక, మహారాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారులు ట్వీట్లు చేయడంతో పాటు రాహుల్‌కు లేఖలు పంపారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గేది లేదని తేల్చేసింది. దీంతో రాహుల్ తదుపరి ప్లాన్ ఏంటో తెలియక మల్లగుల్లాలు పడుతున్న ఎన్నికల కమిషన్ వర్గాలు తదుపరి చర్యలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో ఇవాళ ఉదయం నుంచీ మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారుల వెబ్ సైట్లు పనిచేయడం మానేశాయి. ఆయా వెబ్ సైట్ల నుంచి కూడా రాహుల్ గాంధీ ఎన్నికల డేటా తీసుకుని బయటపెడతారన్న భయంతోనే ఇలా వెబ్ సైట్లు మూసేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఈసీ మాత్రం వీటిపై వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా లేదు. దీంతో కాంగ్రెస్ నేతల అనుమానాలు బలపడేలా ఉన్నాయి. ఈసీ నిష్పాక్షికత ప్రదర్శన ప్రారంభమైందంటూ కాంగ్రెస్ ఎంపీ రణ్ దీప్ సూర్జేవాలా ఇవాళ వ్యంగంగా ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ ఆరోపణలు చేయగానే... మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఈ-ఓటర్ పేజీలు

## రాహుల్ డిక్లరేషన్ విడుదల చేయాలి


- రాహుల్ ఆరోపణలపై స్పందించిన ఈసీ
- డిక్లరేషన్ విడుదల చేయాలని ఈసీ డిమాండ్
- లేకపోతే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలన్న ఈసీ
- రాహుల్ ఆరోపణలు నిరాధారం..పారదర్శంగా ఈసీ

2




# అక్కా చెల్లెళ్లకు రాఖీ కానుక

- రాఖీ కానుకగా అక్కా చెల్లెళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- హనుమకొండలో 592 లబ్ధిదారులకు గృహప్రవేశాలు
- పార్టీలకు అతీతంగా పారదర్శక లబ్దిదారుల ఎంపిక
- పట్టణ పేదలకు కూడా గృహవసతి కల్పించనున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- బీఆర్ఎస్ మోసాన్ని ఎత్తిచూపిన మంత్రి పొంగులేటి



2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందించడంతో పాటు, ఎంతోకాలంగా నిరుపేదలు ఎదురు చూస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో కూడా పేదలకు లబ్ది జరిగేలా ప్లాన్ చేసింది. శ్రావణమాసంలో అందులో రాఖీ పౌర్ణమి సందర్భంగా నిరుపేదలైన అక్కాచెల్లెళ్లకు శుభవార్త చెప్పింది. ఈ మేరకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తాజాగా హనుమ కొండలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందించారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ విషయంలో బీఆర్ఎస్ మోసం: మంత్రి పొంగులేటి**

పేదలకు ఆరేళ్లకు పైగా డబుల్ బెడ్ ఇండ్ల ఆశలు చూపి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరి వద్ద అక్రమ వసూళ్లు చేసి పేదలను దోచుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. రెండు ఎన్నికల్లో ఇవే ఇండ్లను చూపిస్తూ ఎవరికీ ఇవ్వలేదని, మూడోసారి కూడా మోసం చేయడానికి గత ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజలు తగు రీతిలో బుద్ది చెప్పారని ఆయన అన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు దగ్గరుండి మరీ గృహప్రవేశాలు

వరంగల్ జిల్లా హనుమకొండ బాల సముద్రంలో నేడు 592 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేసి మంత్రి పొంగులేటి దగ్గరుండి మరీ గృహ ప్రవేశాలు చేయించారు. అత్యంత ఆనందోత్సాహాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ఎంతో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం ఆ పార్టీ కార్యకర్తలకు , కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఇండ్లు మంజూరయ్యాయని ఆరోపించారు.

**పేదలకు ఇళ్ళు ఇవ్వటానికి కట్టుబడిన ఇందిరమ్మ ప్రభుత్వం**

గతంలో కట్టిన ఈ ఇండ్లను ఎందరో పేదలకు చూపించి అడ్డగోలుగా బి ఆర్ ఎస్ నేతలు వసూళ్లు చేసి ఎవరికీ ఒక్క ఇంటిని ఇవ్వలేదని ఆరోపించారు. అంతేగాక ఈ ఇండ్ల ఆశను చూపి ప్రతిసారి ఎన్నికల్లో లబ్దిపొందారని అయితే మూడోసారి వారి మోసాన్ని గమనించి

# బీజేపీలోకి బీఆర్ఎస్ ముఖ్య నేతలు

- తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు
- బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ 3 పార్టీల వ్యూహం
- ఒత్తిళ్లలో బీఆర్ఎస్ కీలక నేతలు
- కాళేశ్వరం నివేదికపై ప్రభుత్వ చర్యలపై అందరిలో ఆసక్తి
- బీఆర్ఎస్‌పై బాలరాజు సంచలన ఆరోపణలు
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీకి చేరికకు రంగం సిద్ధం
- 2014, 2018లో అచ్చంపేట ఎమ్మెల్యేగా బాలరాజు వరుస విజయాలు
- బీసీ రిజర్వేషన్ల అమలుతో రేవంత్ వ్యూహంతో మారిన రాజకీయం
- 11 తర్వాత బీజేపీలోకి మరికొంతమంది గులాబీ నేతల చేరికలు



2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త వ్యూహాలతో 3 ప్రధాన పార్టీలు ముందుకు వెళ్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రాజకీయంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ లో కీలకంగా వ్యవహరించిన కొందరు నేతలు బీజేపీతో టచ్‌లోకి వెళ్లారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల వేళ బీజేపీలో చేరేందుకు ఈ నేతలు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. గులాబీ పార్టీ నేతలు వరుసగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. పార్టీ ముఖ్య నాయకత్వం పైన విచారణలు కొనసాగుతున్నాయి. తాజాగా కాళేశ్వరం కమిషన్ నివేదిక పైన ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందనేది కీలకంగా మారుతోంది. అటు బీసీ రిజర్వేషన్ల అమలు పైన ఒత్తిడి పెంచటం ద్వారా రేవంత్ భారీ రాజకీయ వ్యూహం అమలు చేస్తున్నారు.

## బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- బాంబు పేల్చిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు
- బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారన్న బీజేపీ నేత
- పేర్లను చెప్పేందుకు నిరాకరించిన బీజేపీ అధ్యక్షులు



2

# మధ్యతరగతి, మహిళలకు మోదీ కేబినెట్ గుడ్ న్యూస్

- రూ.52,667 కోట్ల పథకాలకు ఆమోదం
- మధ్యతరగతికి 30,000 కోట్ల ఎల్‌పీజీ సబ్సిడీ
- ఉజ్వల యోజనకు 12,000 కోట్ల కేటాయింపు
- అస్సాం, త్రిపురకు ప్రత్యేక ప్యాకేజీ
- టెక్నికల్ విద్యకు మెరిట్ పథకం ఆమోదం
- ఇంజనీరింగ్, పాలిటెక్నిక్‌లకు నిధుల మద్దతు



2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

ఢిల్లీలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలోని వివిధ రంగాలకు సంబంధించిన 5 ప్రధాన పథకాలకు మొత్తం 52,667 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ నిధులు వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చడంతో పాటు, దేశ మౌలిక సదుపాయాలు, విద్యారంగాలను బలోపేతం చేయనున్నాయి. మధ్యతరగతి, మహిళలకు ఉపశమనం కేబినెట్ సమావేశంలో తీసుకున్న

# కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేయించారు

- ట్యాపింగ్ ద్వారా వేల కోట్లు దోచుకున్నారంటూ బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు
- కేసీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డికి లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శ
- సిట్ విచారణపై అనుమానాలు, కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా వాంగ్మూలం నమోదు చేసిన బండి సంజయ్

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన సొంత కూతురు కవిత, అల్లుడు అనిల్ కుమార్‌తో పాటు మేనల్లుడు, అప్పటి మంత్రి టీ. హరీశ్ రావు ఫోన్లను కూడా ట్యాప్ చేయించారని అన్నారు. శుక్రవారం నాడు ఈ కేసుకు



# నేడు అల్లూరి జిల్లాకు సీఎం చంద్రబాబు

- అల్లూరి జిల్లాకు సీఎంగా బాబుకు తొలి పర్యటన
- పాడేరులో ఆది వాసుల కోసం ప్రత్యేక షెడ్యూల్
- కాఫీ రైతులతో ముఖాముఖి కార్యక్రమం
- ప్రజావేదికపై అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- బహిరంగ సభలో గిరిజనులకు వరాల వెల్లువ
- వంజంగి గ్రామంలో దేవాలయ దర్శనం, గిరిజనులతో భేటీ
- రోడ్డు మార్గంలో తిరిగి విజయవాడకు బాబు ప్రయాణం



2

అమరావతి-నవభూమి ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారి ఒక ప్రాంతానికి వెళ్తున్నారు. ఆయన తొలిసారి వెళ్ళడమేంటి అని అనుకోవచ్చు. సుదీర్ఘకాలం ఉమ్మడి ఏపీకి విభజన ఏపీకి సీఎం గా ఉన్న బాబు పర్యటించని ప్రాంతాలు లేవు అని అంతా అంటారు. ఇక ఒకసారి కాదు అనేక సార్లు బాబు ఏపీలో చాలా ప్రాంతాలలో పర్యటించారు. అయితే ఆయన నాలుగవ సారి సీఎం అయిన తరువాత తొలిసారి ఆ ప్రాంతానికి వస్తున్నారు అన్నదే ఇక్కడ వార్తా విశేషం. ఇంతకీ ఆ ప్రాంతం ఏంటి అంటే ఉమ్మడి ఏపీలోని గిరిజన ప్రాంతం అయిన పాడేరు. అల్లూరి జిల్లాగా ఏర్పాడిన తరువాత తొలిసారి బాబు పాడేరుకు వస్తున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది. ఈ నెల 9న అంటే శనివారం బాబు పాడేరులో పర్యటిస్తారు. దానికి తగిన ఏర్పాట్లు అయితే పూర్తి అయ్యాయి.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

2

# 13న అల్పపీడనం ఏపీకి భారీ వర్ష సూచన

- ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- శనివారం ఆరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు
- ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు
- వచ్చే బుధవారానికి బంగాళాఖాతంలో అల్పపీడనం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల శాఖ సూచన



అమరావతి-నవభూమి ప్రతినిధి

13వ తేదీ (వచ్చే బుధవారం) నాటికి వాయవ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) స్పష్టం చేశాయి. దీని ప్రభావంతో ఏపీలో విస్తారంగా, పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించాయి.మరో వైపు ద్రోణి ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా రేపు (శనివారం) ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొన్నారు.

# వెనెజువెలా అధ్యక్షుడిపై రూ.430 కోట్ల రివార్డు

- మదురో అరెస్టుకు సహకరిస్తే 50 మిలియన్ డాలర్ల బహుమానం
- అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తికి ప్రయత్నిస్తున్నారని మదురోపై ఆరోపణ
- ప్రైవేట్ జెట్‌లు సహా 700 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తుల స్వాధీనం
- మదురో, ఆయన సన్నిహితులకు సంబంధించిన 30 టన్నుల కొకైన్ సీజ్ చేశామన్న అమెరికా

2



వాషింగ్టన్-నవభూమి బ్యూరో

అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తిని, హింసను ప్రేరేపిం చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అగ్రరాజ్యం మండిపడుతోంది. ఈ ఆరోపణలతో మదురోను అరెస్టు చేయాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే మదురో అరెస్టుకు సహకరిస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (రూపాయల్లో దాదాపు 430 కోట్లు) ముట్టజెబుతామంటూ సంచలన ప్రకటన చేసింది. డొనాల్డ్ ట్రంప్ ఫస్ట్ టర్మ్ లో ఈ నజరానా 15 మిలియన్ డాలర్లు ఉండగా.. జో

# గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన.. పరిహారం ప్రకటించిన సీఎం

- వైజాగ్‌లో గ్యాస్ సిలిండర్ పేలుడు కలకలం
- వెల్డింగ్ షాపు తునాతునకలై ప్రాణనష్టం
- మంటల్లో కాలి గణేష్, శ్రీను సజీవదహనం
- ముత్యాలు ఆసుపత్రిలో మృతి
- మిగతా బాధితుల పరిస్థితి విషమంగా ఉంది



2

అమరావతి-నవభూమి ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాఖ గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతేకాకుండా.. మృతుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారు.

సంఘటన వివరాలు..వైజాగ్ హార్బర్ సమీపంలోని బుక్కా వీధిలో బీచ్‌రోడ్డును ఆనుకుని హిమాలయా బార్ పక్కన 40 ఏళ్ల చల్లా గణేష్ కుమార్ వెల్డింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. విడి భాగాలు దెబ్బ తిన్న బోట్లకు ఈ వెల్డింగ్ షాపులో రిపేర్లు చేస్తుంటారు. ఈ షాపులో ఒడిశా రాష్ట్రానికి


# వైసీపీ గూండాల దాడి.. పవన్ ఆచూకీ కనిపెట్టిన పోలీసులు

- వైసీపీ గూండాల దాడిలో పవన్ గాయాలు
- ఆచూకీ కోసం ఆరు బృందాల గాలింపు
- చిత్తూరులో పవన్‌ను గుర్తించిన పోలీసులు
- తల్లిదండ్రులకు అప్పగించిన పవన్

**తిరుపతి-నవభూమి:** వైసీపీ గూం డాల చేత కిడ్నాపయిన పవన్ కుమార్ ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది. చిత్తూరులో పవన్‌ను శుక్రవారం పోలీసులు గుర్తించారు. అనంతరం అతడిని పోలీసులు తిరుపతికి తీసుకు వచ్చారు. ఇటీవల తిరుపతిలో వైసీపీ మూకల దాడిలో పవన్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దాడి అనంతరం అతడి ఆచూకీ లభ్యం కాలేదు. అదీకాక వైసీపీ గూండాలు.. పవన్‌పై దాడి చేసిన వీడియోలు వైరల్ అయినాయి. దీంతో అతడి తండ్రి జయరాజు పోలీసులను ఆశ్రయించి.. ఫిర్యాదు చేశాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

నవ వార్త



హైదరాబాద్-నవభూమి: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మీ ఆరోపణల్లో కొంతైనా నిజం ఉందో లేదో నిరూపించాలని సవాలు విసురుతూ.. బండి సంజయ్ కు అధికారికంగా లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో నా పై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.
సంర్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పటికీ బండి సంజయ్‌కు తెలివితేటలు ఎలా పనిచేస్తాయో అర్థం కావడం లేదంటూ ఎక్స్ వేదికగా భగ్గుమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అతడి నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయి. ఇంత చౌకబారు ఆరోపణలు చేయడం, థర్డ్ క్లాస్ ప్రకటనలు చేయడం అతడికి కొత్త కాదని విమర్శించారు. బండి సంజయ్.. నీకు అధికారికంగా లీగల్ నోటీసు పంపిస్తున్నా.. నువ్వు చేసిన ఆరోపణలు నిజమని నిరూపించకపోతే న్యాయపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## తెలంగాణలో మరో రెండు రోజులు భారీ వర్షాలు..



హైదరాబాద్-నవభూమి: తెలంగాణను వర్ష భయం వీడటం లేదు. ఉదయం పూట వాతావరణం బాగానే ఉంటున్నా.. సాయంత్రం, రాత్రి పూట వానలు దంచుతున్నాయి. ఇక మరో రెండు రోజుల పాటు తెలంగాణలోని దక్షిణ, మధ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజాగా వెల్లడించింది. క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడటం వల్ల గురువారం రోజున కుండపోత వర్షాలు కురిసినట్లు వెల్లడించింది. ఇక ఇవే క్యుములోనింబస్ మేఘాల కారణంగా శుక్రవారం, శనివారాల్లో కూడా రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దక్షిణ, మధ్య తెలంగాణలోని జిల్లాల్లో ఈ రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వివరించారు. శుక్రవారం సాయంత్రం, రాత్రి సమయాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. సాయంత్రం 4 గంటల వరకు మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో వానలు పడే అవకాశముందని తెలిపింది. మరోవైపు.. ఈనెల 13వ తేదీన అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడనం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్నట్లు అంచనా వేశారు. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈనెల 13, 14, 15వ తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.మరోవైపు.. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక గురువారం ఏర్పడిన ఈ ఉపరితల ఆవర్తన ద్రోణి.. శుక్రవారం నాటికి మరింత బలపడింది. దీంతో హైదరాబాద్ నగరంలో వచ్చే 2 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసరం అయితే తప్ప హైదరాబాద్ నగరంలో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావొద్దని సూచించారు.మరోసారి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), హైడ్రా సిబ్బంది అలర్ట్ అయ్యారు. వర్షం రాకముందే మూసుకుపోయిన నాలాలు, మ్యాన్ హోల్‌లను సరిచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు.. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇప్పటికే వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గంటకు 30 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేయించారు

(1వపేజీ తరువాయి)సంబంధించి సిట్ ఎదుట సాక్షిగా హాజరైన ఆయన, విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ పాలనలో మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ ఆరోపించారు. కేవలం తన ఫోన్లే కాకుండా తన కుటుంబ సభ్యులు, పీఏ, చివరికి డ్రైవర్ ఫోన్లను కూడా ట్యాప్ చేశారని అన్నారు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సినీ నటుల ఫోన్లు కూడా ట్యాపింగ్ జాబితాలో ఉన్నాయని, ఆ జాబితా చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. పేపర్ లీకేజీ కేసును విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి ఫోన్‌ను సైతం ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు.
ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజకీయ నాయకులను బెదిరించి వందల కోట్లు స్వాధీనం చేసుకున్నారని బండి సంజయ్ ఆరోపించారు. అలా దొరికిన డబ్బును కేసీఆర్, కేటీఆర్, అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు, మరో పోలీసు అధికారి రాధాకిషన్ రావు పంచుకున్నారని అన్నారు. "రూ. 20 కోట్లు పట్టుకుంటే, రికార్డుల్లో కేవలం రూ. 2 కోట్లు మాత్రమే చూపించేవారు" అని ఆయన వివరించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి నుంచి రూ. 7 కోట్లు పట్టుకున్నారని, ఆ డబ్బు ఏమైందో ఇప్పటికీ తెలియదని అన్నారు.
ఈ కేసు దర్యాప్తు విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. వేల కోట్ల దోపిడీపై ఆధారాలున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. సిట్‌కు ఈ కేసును దర్యాప్తు చేసే అధికారాలు లేవని, నిజాలు బయటకు రావాలంటే కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంపై విచారణ జరపాలని కోరుతూ ఈడీకి లేఖ రాయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేసుకు సంబంధించిన కొన్ని ఆధారాలు, సమాచారాన్ని సీల్డ్ కవర్‌లో సిట్‌కు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## వెనెజువెలా అధ్యక్షుడిపై రూ.430 కోట్ల రివార్డు

(1వపేజీ తరువాయి)బైడెన్ ప్రెసిడెంట్ అయ్యాక ఈ రివార్డును 25 మిలియన్ డాలర్లకు పెంచారు. తాజాగా ఈ మొత్తాన్ని 50 మిలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండీ ఎక్స్‌లో ఓ వీడియో పోస్టు చేశారు.
'అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తికి, హింసను ప్రేరేపించేందుకు నికోలస్ మదురో ట్రెన్ డె అరాగువా, సినలో, కార్టల్ ఆఫ్ ది సన్స్ వంటి వాటిని వినియోగిస్తున్నారు" అని పామ్ బాండీ ఆరోపించారు. ఇప్పటివరకు నికోలస్ మదురోకు సంబంధించిన 7 టన్నుల కొకైన్ తో పాటు ఆయన సన్నిహితులకు సంబంధించిన 23 టన్నుల కొకైన్‌ను డ్రగ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ సీజ్ చేసిందని బాండీ వెల్లడించారు. వెనెజువెలా, మెక్సికోలలోని డ్రగ్ మాఫియాకు ఇదే ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు. ఫెంటెనిల్ స్మగ్లింగ్‌తో కూడా మదురోకు సంబంధాలున్నాయని బాండీ పేర్కొన్నారు. ఇప్పటికే 2020 మార్చిలో ఆయనపై దక్షిణ న్యూయార్క్ డిస్ట్రిక్ట్‌లో కేసులు నమోదైనట్లు చెప్పారు. కాగా, మదురోకు సంబంధించిన ప్రైవేట్ జెట్ లు, తొమ్మిది వాహనాలు సహా 700 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సీజ్ చేసింది.

## అక్కా చెల్లెళ్లకు రాఖీ కానుక

(1వపేజీ తరువాయి)పేదలు తగు బుద్ధి చెప్పారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకే గాక పట్టణ పేదలకు గృహ వసతి కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

### రాఖీ పండుగ వేళ తీవ్ర విషాదం.. చనిపోయిన తమ్ముడికి

# రాఖీ కట్టిన అక్క.. కన్నీళ్లు పెట్టిస్తున్న ఘటన



హైదరాబాద్-నవభూమి:అక్క అంటే అమ్మ తర్వాత అమ్మ అంటారు. చెల్లి, తమ్ముడే అక్కకు తొలి సంతానం అవుతారు. అమ్మానాన్నల తర్వాత వారి బాగోగులు చూసుకునేది అక్కే. ఇక మగ పిల్లలకు అయితే అక్కే తొలి స్నేహితురాలు. స్కూల్, కాలేజీ గొడవలు, ఫ్రెండ్స్, గర్ల్ ఫ్రెండ్ ఇలా ప్రతి విషయం అక్కకు చెప్పుకుంటారు. రాఖీ పండుగ వేళ అక్కతో రాఖీ కట్టించుకుని.. అక్క దగ్గరే డబ్బులు తీసుకుంటారు. పెళ్లైన తర్వాత కూడా ప్రతి విషయం అక్కతోనే చెప్పుకుంటారు. అక్కా తమ్ముడి మధ్య అనుబంధం అంత ప్రత్యేకమైంది.. అపురూపమైంది కూడా. మిగతా పండగల మాట ఎలా ఉన్నా.. తోబుట్టువుల మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను మాత్రం వారు చాలా ఘనంగా జరుపుకుంటారు.అంతటి ప్రాధాన్యత ఉన్న రాఖీ పండుగకు మరొక్క రోజు సమయం మాత్రమే ఉంది. ఆగస్టు 9, శనివారం నాడు రాఖీ పండుగ. పండుగకు మరి కొన్ని గంటల వ్యవధి మాత్రమే ఉండగా.. తీవ్ర విషాదం చోటు చేసుకుంది. తమ్ముడికి రాఖీ కట్టడం కోసం సంతోషంగా ఎదురు చూస్తోన్న ఓ అక్కకు.. తన తోబుట్టువు ఇక లేడనే చేదు వార్త తెలిసి గుండె పగిలింది. తమ్ముడి మృతదేహంపై పడి విలపిస్తూ.. 'తమ్ముడూ.. రాఖీ కట్టడానికి వచ్చాను..ఒక్కసారి లేవరా..' అంటూ ఏడుస్తూ.. చనిపోయిన తమ్ముడి చేతికి చివరి రాఖీ కట్టింది ఆ అక్క. ఈ దృశ్యం ప్రతి ఒక్కరిని కదిలించింది. ఈ విషాదకర సంఘటన వివరాలు..ఈ విషాదకర సంఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని కిష్టాపురంలో వెలుగు చూసింది. గ్రామానికి చెందిన పందిరి పెద్ద లింగారెడ్డి, శారదలు వ్యవసాయ కుటుంబానికి చెందిన దంపతులు. వీరికి ఇద్దరు సంతానం.. జ్యోతి, అప్పిరెడ్డి(24)లు ఉన్నారు. అయితే అప్పిరెడ్డి పుట్టిన కొన్ని రోజులకే అతడి తల్లి చనిపోయింది. జ్యోతికి అప్పటికి రెండేళ్ల వయసు. అప్పటి నుంచి పిల్లలకు అన్నీ తానై వారి ఆలనాపాలనా చూసుకున్నారు. జ్యోతి.. తన తమ్ముడికి అక్క మాత్రమే కాదు అమ్మయ్యింది. అతడిని కన్నబిడ్డ కన్నా ఎక్కువ ప్రేమగా పెంచి పెద్ద చేసింది. జ్యోతికి వివాహం అయ్యి అత్తారింటికి వెళ్లగా.. అప్పిరెడ్డి.. జేసీబీ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు.ఈ క్రమంలో రెండు రోజుల క్రితం అప్పిరెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరాడు. చికిత్స పొందుతూనే బుధవారం నాడు చనిపోయాడు. అప్పటికి రాఖీ పండుగకు సమయం దగ్గర పడుతుండటంతో.. తమ్ముడికి రాఖీ కట్టేందుకు పుట్టింటికి వచ్చేందుకు రెడీ అవుతోంది జ్యోతి. ఇంతలోనే ఆమెకు పిడుగులాంటి వార్త తెలిసింది. ఆస్పత్రిలో చేరిన తమ్ముడు అటు నుంచి అటే కానరాని లోకాలకు వెళ్లాడనే కబురందింది.కన్నబిడ్డలా ప్రేమగా పెంచి పెద్ద చేసిన తమ్ముడు.. జీవితాంతం తనకు తోడుగా ఉంటానని బాస చేసిన తోబుట్టువు చనిపోయాడని తెలిసిన ఆ అక్క పరుగున పుట్టింటికి చేరుకుంది. వస్తూ వస్తూ ఈ సంవత్సరం తమ్ముడికి కట్టడానికి కొన్న రాఖీని కూడా తెచ్చింది. తమ్ముడి మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. తమ్ముడు లేరా.. రాఖీ కడతాను.. ఇదే మనిద్దరికి చివరి రాఖీ అంటూ తమ్ముడి మృత దేహానికి రాఖీ కట్టి గుండెలు పగిలేలా విలపించింది. ఆమె బాధ చూసి ప్రతి ఒక్కరి హృదయం ద్రవించింది. ఆమెను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఈ ఘటనతో పండుగ ముందు గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

# ప్రమాదంలో సింగూరు ప్రాజెక్టు..

### ఏ క్షణంలోనైనా గండి పడేందుకు అవకాశం



సంగారెడ్డి-నవభూమిబ్యూరో
రాజధాని హైదరాబాద్ నగరానికి తాగు నీరు.. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు తాగు, సాగు నీరు అందించే సింగూరు రిజర్వాయర్ ప్రమాదంలో పడింది. ఆనకట్టకు వెంటనే మరమ్మతులు చేయకపోతే ఏ క్షణమైనా డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ హెచ్చరికలు జారీ చేసింది. డ్యామ్ పైభాగంలో రాతి కట్టడం దెబ్బతిన్నదని.. దీనికి వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్యానెల్ సూచించింది. పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. 1976లో సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరులో సింగూరు రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభించారు. దీని సామర్థ్యం 29.91 టీఎంసీలు. 1989లో ఈ ఆనకట్ట నిర్మాణం పూర్తయింది. హైదరాబాద్ తాగునీటి కోసం దీని నుంచి 6.96 టీఎంసీలు కేటాయించారు. అలానే డ్యాం పరిసర ప్రాంతాల్లో సాగునీటి అవసరాలు తీర్చడానికి, మంజీరా నదిలో పూడికను తగ్గించడానికి ఈ ప్రాజెక్టును నిర్మించారు.డ్యామ్ రిహాబిలిటేషన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (డీఆర్ఐపీ) కింద సింగూరు ప్రాజెక్టు ఉంది. ఇదిలా ఉంటే చైర్మన్ అశోక్‌కుమార్ గంజు సారథ్యంలో ఆనకట్ట భద్రత సమీక్షా కమిటీ జూన్ 23న డ్యామ్‌ను పరిశీలించింది. ప్రాజెక్టు పరిస్థితిని వివరిస్తూ, వెంటనే చేపట్టాల్సిన మరమ్మతు పనులను తెలియజేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. వాస్తవానికి సింగూరు రిజర్వాయర్ డిజైన్ ప్రకారం దీనిలో 517.8 మీటర్ల వరకు నీటిని నిల్వ చేయాలి. కానీ మిషన్ భగీరథ అవసరాల కోసం 520.50 మీటర్ల వరకు నీరు నిల్వ చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు 2017 అక్టోబరు 30న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే అప్పటి నుంచి కూడా సింగూరు రిజర్వాయర్‌లో అనుమతించిన 520 మీటర్లకు మించి.. 522 మీటర్ల కన్నా ఎక్కువగానే నీటిని నిల్వ చేస్తున్నారని కమిటీ గుర్తించింది. దీనివల్లే జలాశయం దెబ్బతిన్నదని తేల్చింది. కట్ట దెబ్బతినడమే కాకుండా మరమ్మతులకు అవకాశం లేకుండా పోయిందని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో వెల్లడించింది. దెబ్బతిన్న రాతి కట్టడాన్ని వెంటనే సరిచేయకపోతే ఆనకట్టుకు ఏ క్షణంలోనైనా గండి పడే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించింది. ఒకవేళ అలా జరిగితే, దిగువన ఉన్న మంజీరా బ్యారేజీ, నిజాంసాగర్‌తోపాటు చెక్‌డ్యామ్‌లు కూడా దెబ్బ తింటాయని పేర్కొంది. ఆనకట్టకు రక్షణగా ఉన్న పిట్టగోడకు నిలువునా చీలిక వచ్చిందని, ఒకవైపు గోడ వంగి ఉందని వివరించింది. కట్ట పునాదిని వెంటనే గ్రౌటింగ్ చేయాలని అభిప్రాయపడింది. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి.. వర్షాకాలం అయిపోగానే మరమ్మతులు చేపట్టాలని కమిటీ సూచించింది. కట్ట మరమ్మతులకు అవసరమైన నిధులు డ్రిప్ నుంచి రాకపోవచ్చని, రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని తెలిపింది.

# బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్-నవభూమిబ్యూరో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.
ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

**ఎందుకిలా అంటే..**

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది. అంతేకాదు.. అందుకు సంబంధించిన ఓ ఆడియో సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సరిగ్గా అలాంటి వేళ.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, అబ్రహం.. ఇప్పటికే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. వారిద్దరు బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది.

**పార్టీని ముంచిన లేఖ..**

ఇంకోవైపు.. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభ సక్సెస్ అయింది. ఆ కొద్ది రోజులకే తన తండ్రి,బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఈ లేఖలో పలు అంశాలపై ఆమె చర్చించింది.
అంతేకాకుండా.. మాజీ సీఎం కేసీఆర్ చుట్టు దయ్యాలు చేరాయంటూ ఆమె వ్యాఖ్యానించింది. దీంతో ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు.. బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని విమర్శలు సంధించాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గంగా చోటు చేసుకున్న పరిణామాలన్నీ.. ఈ విమర్శలతో బహిర్గతమైనట్లు అయింది.

**భవిష్యత్తుపై నమ్మకం లేక..!**

అదీకాక.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికల్లో అసలు సిసలు సూత్రధారి ఎవరనేది ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఆ పార్టీలోని పలువురు నేతల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

## బీజేపీలోకి బీఆర్ఎస్ ముఖ్య నేతలు

(1వపేజీ తరువాయి)ఇదే సమయంలో గులాబీ పార్టీకి చెందిన కొందరు నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. తాజాగా బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావుతో భేటీ అయ్యారు. బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ నెల 11వ తేదీ తరువాత బాల రాజు సహా మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు బీజేపీ కండువా కప్పుకొనేందుకు సిద్ధమయ్యారు. బీజేపీలోకి గువ్వల చేరికను రాంచందర్ రావు అధికారికంగా ప్రకటించారు. గువ్వల ఈ నెల 11వ తేదీన బీజేపీలో చేరనున్నారు. ఆయనతో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీలో చేరే అవకాశం కనిపి స్తోంది. గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత ఆ పార్టీపై బుధవారం సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపుతానంటూ వేలాది ఫోన్లు వచ్చాయని, ఇంత జరిగినా బీఆర్ఎస్‌లో ఎవ్వరూ తనను పట్టించుకోలేదని బాలరాజు అన్నారు. ఫాం హౌస్ కేసులో వంద కోట్లకు అమ్ముడుపోయానంటూ తనపై అబాండాలు మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల ప్రకారమే తనకు ఇచ్చిన రోల్‌ను ఫాంహౌస్‌లో పోషించానని, ఆ విషయం పార్టీ పెద్దలకు తెలుసని అన్నారు. బాలరాజు 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట ఎమ్మెల్యేగా రెండుసార్లు విజయం సాధించారు.

## రాహుల్ ఆరోపణలతో ఈసీ అలర్ట్

(1వపేజీ తరువాయి)డౌన్ అయిపోయాయంటూ ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా రాహుల్ గాంధీ ఆరోపణల వీడియోల్ని ట్వీట్లు చేస్తున్నారు. ఇప్పటికైనా ఈసీ రాహుల్ గాంధీ ఆరోపణలకు జవాబు చెప్పాలని కోరుతున్నారు.

## మధ్యతరగతి, మహిళలకు మోదీ కేబినెట్ గుడ్ న్యూస్

(1వపేజీ తరువాయి)నిర్ణయాలలో ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు, మహిళలకు ఉపశమనం కలిగించే చర్యలు ఉన్నాయి. మధ్యతరగతి వర్గాలకు చౌక ధరలో ఎల్‌పీజీ అందించేందుకు 30,000 కోట్ల రూపాయల సబ్సిడీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్యాస్ ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్న ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో ఇది ఎంతో సహాయపడుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. రక్షాబంధన్‌కు ఒక రోజు ముందు, మహిళలకు బహుమతిగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు లక్షిత సబ్సిడీని 2025-26లో కూడా కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికోసం ప్రభుత్వం 12,000 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 10.33 కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. విద్యా, మౌలిక సదుపాయాల బలోపేతం కేబినెట్ తీసుకున్న ఇతర ముఖ్య నిర్ణయాలలో మౌలిక సదుపాయాలు, సాంకేతిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు.అస్సాం, త్రిపుర రాష్ట్రాల అభివృద్ధి కోసం కేబినెట్ 4,250 కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధి కోసం %వీజు=×జు% పథకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ పథకం కోసం 4,200 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ నిధులతో దేశవ్యాప్తంగా ఉన్న 175 ఇంజనీరింగ్ కళాశాలలు, 100 పాలిటెక్నిక్‌లకు ప్రయోజనం చేకూరుతుంది. టంప్ సుంకాల బెదిరింపులు.. పుతిన్‌తో ధోవల్ భేటీ వెనుక అసలు కారణం ఇదే! రద్దీగా ఉండే చెన్నై-పుదుచ్చేరి రహదారిపై ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి, మరాక్కానం-పుదుచ్చేరి హైవే 4 లేన్‌లుగా మార్చడానికి 2,157 కోట్ల రూపాయలను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో నిర్మిస్తారు. ప్రస్తుతం చెన్నై, పుదుచ్చేరి, విల్లుపురం, నాగపట్నం మధ్య కనెక్టివిటీ ఉన్న 2 లేన్ల జాతీయ రహదారి 332%ూా (చీఎ-332ూా%), సంబంధిత రాష్ట్ర రహదారులపై ఆధారపడి ఉంది. ఇక్కడ ట్రాఫిక్ ఎక్కువగా ఉండటం వల్ల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవన ప్రమాణాలకు కొత్త దిశానిర్దేశం చేయనున్నాయని భావిస్తున్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన..

(1వపేజీ తరువాయి)చెందిన శ్రీను, మధురవాడకు చెందిన కె.ఎల్లాజీ, బుక్కావీధికి చెందిన చింతకాయల ముత్యాలు, వన్‌టౌన్‌కు చెందిన డి.సన్యాసిరావుతోపాటు మరో ముగ్గురు పనిచేస్తున్నారు. గురువారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో వెల్డింగ్ పనులు చేస్తుండగా భారీ పేలుడు సంభవించింది.పేలుడు ధాటికి చెక్క, రేకులతో కూడిన వెల్డింగ్ షాప్ తునాతునకలైంది. పక్కనున్న మరికొన్ని షాపులు కూడా బాగా దెబ్బతిన్నాయి. గణేష్, శ్రీను మంటల్లో పడి పూర్తిగా కాలి చనిపోయారు. ముత్యాలు కాలు విరిగిపోయి ఎగిరి దూరంగా పడిపోయింది. అతడు అత్యంత తీవ్రంగా గాయపడ్డాడు. ఎల్లాజీకి 95 కాలిన గాయాలు అయ్యాయి. సన్యాసిరావు పొట్ట, శరీరంలోకి ఇనుపముక్కలు చొచ్చుకుపోయాయి. పక్క షాపుల యజమానులు చెంగలరావు, రంగారావు తీవ్రంగా గాయపడ్డారు. అందర్నీ ఆస్పత్రికి తరలించారు. ముత్యాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో ముగ్గురు పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

## నేడు అల్లూరు జిల్లాకు సీఎం చంద్రబాబు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బాబు పాడేరుకు వస్తున్నారు. గిరిజన ప్రాంతం నుంచే ఆయన ఆదివాసీలకు పెద్ద ఎత్తున వరాలు ప్రకటిస్తారు అని అంటున్నారు. ఇదీ షెడ్యూల్ : ఇక చూస్తే కనుక ముఖ్యమంత్రి శనివారం ఉదయం పది గంటలకు పాడేరు మండలం లగిసపల్లిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు చేరుకుంటారు. ఆయన అక్కడ నుంచి 10.25 గంటలకు వంజంగి గ్రామానికి బయలుదేరి వెళతారు. వంజంగి గ్రామంలో దేవాలయ సందర్శన తో పాటు ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో భాగంగా గిరిజనులతో భాగస్వామ్యం ఉంటుంది. వారి గృహాలను సైతం బాబు ముఖ్యమంత్రి హోదాలో సందర్శిస్తారు.

# రాహుల్ డిక్లరేషన్ విడుదల చేయాలి: ఈసీ డిమాండ్


ఓట్ల చోరీ జరిగిందంటూ సంచలన ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం తాజాగా సవాలు విసిరింది. ఈ ఆరోపణలను ప్రస్తావిస్తూ ఓ డిక్లరేషన్‌పై సంతకం చేసి విడుదల చేయాలని రాహుల్ గాంధీకి తేల్చి చెప్పింది. లేని పక్షంలో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని సూచించింది. రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమని, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఈసీ పేర్కొంది.
డిక్లరేషన్ విడుదల చేయకపోతే రాహుల్ గాంధీకి తన వ్యాఖ్యలపై నమ్మకం లేనట్టు భావించాల్సి వస్తుందని ఈసీ పేర్కొంది. కాబట్టి, పౌరులను తప్పుదారి పట్టించినందుకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కోరింది. రాహుల్ గాంధీవి అసంబద్ధ ఆరోపణలని తోసి పుచ్చింది. భారత్‌లో ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకమని, అవకతవకలు జరగకుండా అనేక రక్షణ వ్యవస్థలు ఉన్నాయని పేర్కొంది.

**రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు..**

ఎన్నికల అవకతవకలపై అణు బాంబు ప్రయోగిస్తానంటూ ఇటీవల హెచ్చరించిన రాహుల్ గాంధీ గురువారం ఢిల్లీలో పలు సంచలన ఆరోపణలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఆరోపణలు గుప్పించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఒక్క చోట పరిశీలిస్తేనే పలు అక్రమాలు బయటపడ్డాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా చాలా చోట్ల ఓట్ల చోరీ జరిగిందని అన్నారు. ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. ఐదు రకాల అవకతవకలతో ఈ మోసం జరిగిందని అన్నారు. ఒక్క సెగ్మెంట్‌లోనే లక్షకు పైచిలుకు తప్పుడు ఓట్లు బయటపడ్డాయని అన్నారు. ప్రజాస్వామ్యంపై ఇదో అణుబాంబు అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవాలని అన్నారు.ఇక రాహుల్ గాంధీ ఆరోపణలపై కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పందించారు. ఓటర్ల జాబితాలో అనర్హుల చిట్టాను ఇవ్వాలని కోరారు. తొలగించిన అర్హుల పేర్లను ఇవ్వాలని కూడా కోరారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కూడా ఘాటుగా స్పందించింది. ఈ ఆరోపణలపై తన సంతకంతో కూడిన ఓ డిక్లరేషన్ విడుదల చేయాలని కోరింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ శనివారం 09 । ఆగస్టు । 2025

## ఐఎండీ అలర్ట్.. ఆగస్టు 12 వరకు ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో వర్షాల వెదర్ మళ్లీ మారింది. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ఆగస్టు 12 వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలో ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, హర్యానా, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్?లలో ఆగస్ట్ 8 నుంచి 12 వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.దీంతోపాటు ఆగస్ట్ 8 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బీహార్, ఝార?ండ్ రాష్ట్రాల్లోనూ ఆగస్ట్ 8 నుంచి 10 వరకు భారీ వర్షాలు పడతాయని ఐఎండీ



తెలిపింది. ఇప్పటికే అక్కడి చాలా నదులు ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి.ఇదే సమయంలో తెలంగాణలో రాబోయే రెండు రోజులు వర్షాలు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని వెల్లడించింది. వర్షాల సమయంలో గంటకు 30 నుంచి 50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గురువారం హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. కర్నాటకలో బెంగళూరు రూరల్, తుమకూరు, చిత్రదుర్గ, దవనగెరె, కోప్పల్, బాగలకోట్, బెల్గాం వంటి జిల్లాల్లో కూడా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## ఎస్ఐని చంపేశాడు.. ఎన్‌కౌంటర్ అయ్యాడు



**చెన్నై-నవభూమి:** తిరుప్పూరు జిల్లా కుడిమంగళం స్పెషల్ సబ్‌ఇన్స్‌పెక్టర్ షణ్ముగవేల్ హత్యకేసు నిందితుడు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. మంగళవారం అర్ధరాత్రి తాగిన మత్తులో కూలీలు మూర్తి(60), ఆయన కుమారులు తంగపాండి(25), మణికంఠన్(30) ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో మూర్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న ఎస్సై షణ్ముగవేల్.. తన డ్రైవర్‌తో వెళ్లి ఘర్షణను అడ్డుకున్నారు. ఈ సమయంలో ముగ్గురూ కలిసి ఎస్సైపై దాడి చేసి చంపేశారు. ఈ ముగ్గురూ పోలీసులకు లొంగిపోయినట్లు తొలుత ప్రచారం జరిగింది. మణికంఠన్‌ను ఉడుమలైపేటలో అరెస్టు చేసినట్లు ప్రకటించిన పోలీసులు.. షణ్ముగవేల్‌పై దాడికి ఉపయోగించిన వేటకొడవలిని స్వాధీనం చేసుకునేందుకు గురువారం వేకువజామున అతడిని తీసుకెళ్లారు. చిక్కానత్తు ఉప్పువాగు ఒడ్డున వేటకొడవలిని స్వాధీనం చేసుకుంటుండగా.. మణికంఠన్ పోలీసులపై అదే ఆయుధంతో దాడి చేశాడు. ఈ ఘటనలో ఎస్సై శరవణకుమార్ కుడిచేతికి గాయమైంది. ఆత్మరక్షణ కోసం మణికంఠన్‌పై సీఐ కాల్పులు జరపగా.. అతడు గాయపడ్డాడు. ఉడుమలపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే మణికంఠన్ చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. ఎస్సై శరవణకుమార్‌కు అదే ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## తండ్రి హత్యకు ప్రతీకారం




**చెన్నై-నవభూమి:** అప్పుడు ఆ పిల్లాడి వయసు రెండేళ్లు. ఆ చిన్నారి కళ్లెదుటే తండ్రిని పాశావికంగా నరికి చంపేశారు. అతడు పెరిగి పెద్దయ్యాడు. అతనితోపాటు తన తండ్రిని చంపిన వ్యక్తిపై పగా పెరుగుతూ వచ్చింది. అంతేకాదు.. ఆ హత్య చేసిన వ్యక్తి కనిపించినప్పుడల్లా.. 'మీ నాన్నను నడిరోడ్డుపై చంపింది నేనేరా' అంటూ హేళన చేస్తున్నాడు. అంతే అతడిని చంపేయాలని నిర్ణయానికొచ్చాడు. ఇదేమీ సినిమా కథ కాదు. తమిళనాడు రాజధాని చెన్నైలో బుధవారం జరిగిన యథార్థ సంఘటన.ఆ కుర్రాడి పేరు యువనేష్. బీబీఏ చదువుతున్నాడు. అతడి చేతిలో హత్యకు గురయ్యింది రౌడీషీటర్ ఫుల్‌కాన్ రాజ్‌కుమార్ (42). ఈ రాజ్‌కుమార్ 2008లో చెన్నై శివారు ప్రాంతమైన టీపీ సత్రం వద్ద పేరుమోసిన రౌడీ సెంథిల్‌ను హత్య చేశాడు. తండ్రిని చంపేసిన రాజ్‌కుమార్‌పై కోపం పెంచుకున్న యువనేష్.. బుధవారం రాత్రి నలుగురు స్నేహితులతో వెళ్లి.. ఇంట్లో నిద్రిస్తున్న రాజ్‌కుమార్‌ను చంపేశాడు. పోలీసులు.. యువనేషను, అతడి ఇద్దరు స్నేహితులను గురువారం అరెస్టు చేశారు.

## అబద్ధాల 'నిజలింగ'



**బెంగళూరు-నవభూమి:** కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లా గుండ్లుపేట మఠాధిపతిగా వ్యవహరించిన నిజలింగస్వామి అలియాస్ మహమ్మద్ నిసార్ గురించి కలకలం రేపే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. గుండ్లుపేట తాలూకా చౌడహళ్లి గ్రామంలోని గురుమల్లేశ్వర విరక్తమఠం మఠాధిపతిగా నిజలింగస్వామీజీ వ్యవహరించారు. ఆయన ముస్లిం మతస్థుడని తెలియడంతో గ్రామస్థులు మఠం నుంచి బహిష్కరించారు. యాదగిరి జిల్లా శహపుర తాలూకాకు చెందిన ఆయన పూర్వనామం మహమ్మద్ నిసార్. బాల్యంలోనే సన్యాసం స్వీకరించారు. బసవణ్ణ వచనాలు, మానవతా బోధనలు చేసేశారు. 2020లో బసవదీక్ష స్వీకరించారు. బసవకల్యాణలో బసవ మహాముని బసవ ప్రభుస్వామీజీ నుంచి లింగదీక్ష పొందారు. 2020 ఆగస్టు 15న బసవలింగస్వామీజీగా మారారు.గుండ్లుపేట మఠం శాఖకు ఆయనను మఠాధిపతిగా నియమించారు. ఆయన ఎస్ఎస్ఎల్‌సీ మార్కుల జాబితా ఇటీవల వెలుగులోకి రాగా, అందులో మహమ్మద్ నిసార్ అని పేరు ఉండటం కలకలం రేపింది. అతడి మూలం ఇస్లాం మతం కావడంతో భక్తుల నుంచి వ్యతిరేకత వచ్చింది. భక్తులు రెండు వర్గాలుగా విడిపోయారు. దీంతో ఆయన సోమవారం పీఠాన్ని వదిలి వెళ్లిపోయారు. కాగా, మఠా?ధిపతిగా ఉంటూనే ఆయన ముస్లింలు ధరించే టోపీలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినట్లు గ్రామస్థులు గుర్తించారు. స్వామీజీగా ఉంటూనే మద్యం సేవించేవారని, మాంసాహారాన్ని భుజించేవారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## 20 వేల డాలర్లకు గ్రీన్‌కార్డు!




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికాలో శాశ్వత నివాసానికి జారీ చేసే గ్రీన్ కార్డు కోసం ఏళ్ల తరబడి నిరీక్షణకు చెక్ పెట్టేందుకు ఓ ప్రతిపాదన ముందుకువచ్చింది. గ్రీన్‌కార్డు కోసం పదేళ్లకు పైగా ఎదురుచూస్తున్న వారు 20 వేల డాలర్లు (రూ.17.5 లక్షలు) చెల్లిస్తే వారి దరఖాస్తును త్వరగా పరిష్కరించేందుకు అవకాశాన్నిచ్చే బిల్లును యూఎస్ ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. 2035లోగా చట్టబద్ధమైన వీసా బ్యాక్‌లాగ్‌లు గణనీయంగా తగ్గించేందుకు డిగ్నిటీ యాక్ట్ ఆఫ్ 2025 పేరుతో సభ్యులు మారియా ఎల్విరా సలాజర్, వెరోనికా ఎస్కోబార్ ఆ బిల్లును ప్రతిపాదించారు. దశాబ్దాలుగా ఉన్న సమస్య పరిష్కారానికి ఈ బిల్లును తెచ్చినట్లు సలాజర్ చెప్పారు.ప్రతిపాదిత బిల్లు ప్రకారం.. కుటుంబం లేదా ఉద్యోగాల విభాగాల్లో గ్రీన్‌కార్డు కోసం దశాబ్దానికి పైగా నిరీక్షిస్తున్న వారు ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజు కింద 20 వేల డాలర్లు చెల్లించే అవకాశం ఉంటుంది. ఫీజు చెల్లించిన వారికి ప్రామాణిక క్యూ కంటే ముందు కార్డు పొందే అర్హత వస్తుంది. ఉద్యోగ ఆధారిత, ఫ్యామిలీ స్పాన్సర్డ్ గ్రీన్‌కార్డుల్లో ఒక్కో దేశానికి గరిష్ఠంగా ఉన్న 7% పరిమితిని 15 శాతానికి పెంచాలని బిల్లులో ప్రతిపాదించారు. అలాగే డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ శాశ్వత నివాసానికి ఓ మార్గాన్ని బిల్లు సూచించింది. వర్క్ వీసాపై అమెరికాకు వచ్చిన వారి పిల్లలు పదేళ్ల పాటు స్థిరంగా ఇక్కడే నివాసం ఉన్నట్లయితే వారికి చట్టబద్ధ శాశ్వత నివాస (ఎల్‌పీఆర్) హోదాను కల్పించనున్నారు.

# 30 ఏళ్లుగా మోదీకి రాఖీ కడుతున్న ముస్లిం మహిళ




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధానికి పాకిస్తాన్ చెల్లెలు.. 30 ఏళ్లుగా నరేంద్ర మోదీకి రాఖీ కడుతున్న ఖమర్ మొహ్సిన్ షేక్, ఇంతకీ ఆమె ఎవరు?రాఖీ పండగ వచ్చిందంటే చాలు.. దేశవ్యాప్తంగా హిందూ మహిళలు తమ సోదరులకు రాఖీలు కడతారు. అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమ, అనుబంధాలను కలగలిపేదే రక్షా బంధన్ . అక్క లేదా చెల్లెలు.. తమ సోదరులకు రాఖీ కట్టి.. వారి క్షేమాన్ని, విజయాన్ని కోరుకుంటుంది. ఇక ఆ సోదరులు కూడా తమ సోదరిని జీవితాంతం రక్షిస్తూ, అండగా ఉంటానని హామీ ఇస్తారు. అయితే చాలా మంది తోడబుట్టిన వారికి మాత్రమే కాకుండా.. సోదరభావంతో మెలిగే వారికి కూడా రక్షాబంధన్ రోజున రాఖీ కడతారు. ఇక రాజకీయ నాయకులకు పార్టీ నేతలు, కార్యకర్తలు రాఖీలు కట్టడం చూస్తూనే ఉంటాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏటా చాలా మంది మహిళలు, రాజకీయ నాయకులు, స్కూల్ పిల్లలు కూడా రాఖీలు కడుతూ ఉంటారు. కానీ ఒక మహిళ మాత్రం ప్రతి సంవత్సరం మోదీకి ప్రత్యేకంగా రాఖీ కడతారు. ఆమెనే పాకిస్థాన్‌లో జన్మించి, భారత్‌లో స్థిరపడిన ఖమర్ మొహ్సిన్ షేక్ . గత 30 ఏళ్లుగా ఆమె మోదీకి రాఖీ కడుతూనే ఉన్నారు.శనివారం రాఖీ పండగ ఉన్న నేపథ్యంలో ఖమర్ మొహ్సిన్ షేక్.. ప్రధాని మోదీకి కట్టేందుకు ప్రత్యేకంగా రాఖీని తయారు చేశారు. అయితే గత 30 సంవత్సరాలుగా ఆమె మోదీకి రాఖీ కడుతూ.. తమ అన్నాచెల్లెళ్ల బంధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి ఏడాది ఖమర్ మొహ్సిన్ షేక్.. స్వయంగా తన చేతులతో కొన్ని రాఖీలను తయారు చేసి.. చివరికి వాటిలో ఒకటి సెలెక్ట్ చేసి మోదీ చేతికి కడతారు. ఈ సంవత్సరం 'ఓం' గుర్తుతో ఉన్న రాఖీని ఖమర్ ప్రత్యేకంగా తయారు చేశారు. ఈ ఓం గుర్తు రాఖీ సంప్రదాయానికి, భక్తికి నిదర్శనమని మొహ్సిన్ తెలిపారు.

**ఖమర్ మొహ్సిన్ షేక్ ఎవరు?**

పాకిస్తాన్ కరాచీలో పుట్టిన ఖమర్ మొహ్సిన్ షేక్.. పెళ్లి చేసుకున్న తర్వాత గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. అయితే 30 ఏళ్ల క్రితం నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు నుంచే ఆయనకు మొహ్సిన్ షేక్ రాఖీ కట్టడం ప్రారంభించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) కార్యకర్తగా నరేంద్ర మోదీ ఉన్నప్పటి నుంచే ఆమె రాఖీ కట్టేవారు. ఆ సమయంలో 'సోదరీ.. ఎలా ఉన్నారు?' అని మోదీ మొహ్సిన్‌ను పలకరించడంతో తమ మధ్య అన్నాచెల్లెళ్ల బంధం ప్రారంభం అయిందని ఆమె గుర్తుచేసుకున్నారు.అయితే మొదట మోదీకి రాఖీ కట్టినప్పుడు ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నట్లు మొహ్సిన్ తెలిపారు. ఆ కోరిక నెరవేరిన తర్వాత భారతదేశానికి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించినట్లు వెల్లడించారు. తాను కోరిన ఆ కోరిక కూడా నెరవేరిందని అందుకే ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రపంచాన్ని పాలించాలని కోరుకుంటున్నట్లు మొహ్సిన్ తన మనసులో మాట బయటపెట్టారు.

## లైంగిక సమ్మతి వయసు 16 ఏళ్లకు తగ్గించాలని సుప్రీంలో వాదనలు.. 18 ఏళ్లు ఉండాలన్న కేంద్రం



**న్యూఢిల్లీ-నవభూమి:** లైంగికపరమైన కార్యక్రమాలకు అనుమతి తెలిపేందుకు ఇప్పటివరకు ఉన్న 18 ఏళ్ల వయో పరిమితిని తగ్గించాలన్న ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ససేమిరా ఒప్పుకోలేదు. 18 ఏళ్ల లోపు ఉన్న వారిని లైంగిక మోసాలు, లైంగిక దాడుల నుంచి రక్షించేందుకు.. ఈ 18 ఏళ్ల వయోపరిమితిని తీసుకువచ్చి.. కఠినంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. లైంగిక సమ్మతి వయసును తగ్గిస్తే.. అది తీవ్ర అనర్థాలకు దారి తీస్తుందని వెల్లడించింది. ఈ క్రమంలోనే 18 ఏళ్లు దాటిన వారే లైంగిక చర్యకు సమ్మతి తెలిపేందుకు అర్హులు అనే నిబంధనను.. తాజాగా సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంది. ఇందులో వయో పరిమితిని తగ్గించడం కుదరదని తేల్చి చెప్పేసింది. లైంగిక సమ్మతి వయసును 18 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాలకు తగ్గించాలంటూ సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ సుప్రీంకోర్టులో చేసిన వాదనకు కేంద్ర ప్రభుత్వం తాజాగా స్పందించింది.ఈ వాదనకు స్పందనగా కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటి లిఖిత పూర్వక సమాధానాన్ని సుప్రీంకోర్టుకు అందజేశారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, ఇతర లైంగిక దాడుల నుంచి.. 18 ఏళ్లలోపు ఉన్న మైనర్లను కాపాడేందుకే లైంగిక సమ్మతి వయసును చట్టపరంగా 18 ఏళ్లుగా నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కౌమార దశలో ఉన్న యువతీ యువకుల మధ్య లైంగిక సంబంధిత ప్రేమ పేరుతో ఈ వయోపరిమితిని 2 ఏళ్లు తగ్గించడం అనేది చట్టపరంగా వ్యతిరేకమే కాకుండా అది సమాజానికి కూడా ప్రమాదకరమని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటి సుప్రీంకోర్టుకు వెల్లడించారు.18 ఏళ్ల లోపు పిల్లల మౌనాన్ని, వారి ఎమోషన్స్‌ను ఆసరాగా చేసుకుని.. వారిపై లైంగిక దాడులకు పాల్పడే వారిని.. ఈ నిబంధన అడ్డుకుంటుందని.. ఒకవేళ వారు దాన్ని పట్టించుకోకుండా లైంగిక దాడులకు పాల్పడితే చట్టప్రకారంగా కఠిన శిక్షలు విధిస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. వయోపరిమితిని తగ్గించడం వల్ల.. దాన్ని ఆసరాగా చేసుకుని పిల్లలను అక్రమంగా రవాణా చేయడం, బాలలపై జరిగే నేరాలు విపరీతంగా పెరిగిపోతాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో ఉన్న మైనర్లను రక్షించడమే తమ ప్రభుత్వానికి కీలకమని.. ఈ విషయంలో ఎలాంటి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చి చెప్పింది.లైంగిక వేధింపుల నుంచి మైనర్లను కాపాడేందుకు ఈ 18 ఏళ్ల వయోపరిమితి చాలా ముఖ్యమని కేంద్ర ప్రభుత్వం వాదించింది. దీన్ని దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. ఈ లైంగిక సమ్మతి వయసును తగ్గిస్తే.. దేశంలో బాలల రక్షణ కోసం గత కొన్ని దశాబ్దాలుగా చేస్తున్న కృషి నీరుగారిపోతుందని.. పోక్సో వంటి కఠిన చట్టాలు తీసుకురావడంలో అర్థం లేదని వెల్లడించింది. 18 ఏళ్ల లోపు వారికి లైంగిక సమ్మతిపై సరైన అవగాహన, పరిణతి ఉండవని పేర్కొన్న కేంద్రం.. దాన్ని తగ్గిస్తే వారికి పెను ముప్పుగా మారుతుందని కేంద్రం వివరించింది.


## విచారణే లేకుండా శిక్ష!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తున్న కేసుల్లో శిక్షపడిన సందర్భాలు అతి తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. నిందితులకు శిక్ష పడేలా చేయలేకపోయినా వాళ్లను ఏళ్ల తరబడి విచారణ లేకుండా జైళ్లలో ఉంచడం ద్వారా శిక్షించడంలో ఈడీ విజయం సాధించిందని వ్యాఖ్యానించింది. ఈడీ చేపట్టిన కేసుల్లో నేర నిరూపణ జరిగిన వాటి శాతం ఎంతని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మల ధర్మాసనం ప్రశ్నించింది. భూషన్ పవర్ అండ్ స్టీల్ లిమిటెడ్ (బీపీఎస్ఎల్) కంపెనీని జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌కు అప్పగించే ప్రతిపాదనను ఇటీవల సుప్రీంకోర్టు నిలువరించింది. దివాలా చట్టంలోని పలు నిబంధనలకు విరుద్ధంగా ఈ అప్పగింత ప్రయత్నం ఉందని వ్యాఖ్యానించింది.ఈ తీర్పుపై పునస్సమీక్షించాలని అప్పులు ఇచ్చిన బ్యాంకులు, బీపీఎస్ఎల్‌ను కొనాలనుకుంటున్న జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థ సుప్రీంకోర్టును కోరాయి. గురువారం విచారణ సందర్భంగా బీపీఎస్ఎల్ కుంభకోణం విచారణ కొలిక్కిరాని విషయం ప్రస్తావనకు వచ్చింది. ఇన్నేళ్లయినా ఈడీ కుంభకోణం విచారణను కొలిక్కి తీసుకురాలేక పోయిందని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. బ్యాంకుల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ఈడీ చాలా బాగా పనిచేస్తోందన్నారు. ఈడీ ఇప్పటిదాకా వివిధ కుంభకోణాలకు సంబంధించి నిందితుల నుంచి రూ.23,000 కోట్లు వసూలు చేసి బాధితులకు అప్పగించిందని తెలిపారు. తమకు ప్రచారం చేసుకునే అవకాశం లేకుండాపోయిందన్నారు. ఈ సందర్భంగా, సీజేఐ స్పందిస్తూ, ఈడీ కేసుల్లో శిక్షలు పడటమే చాలా తక్కువగా ఉందని, విచారణ లేకుండా జైళ్లలో ఉంచడం ద్వారా ఈడీ నిందితులకు శిక్షలు విధిస్తోందని వ్యాఖ్యానించారు.

## వయస్సు తగ్గించుకోవడానికి కోట్లు ఖర్చు చేస్తున్న బిలియనీర్

### ఆశ్చర్యపరుస్తున్న కొత్త వైద్య ప్రయోగాలు




**న్యూఢిల్లీ-నవభూమి:** చాలామంది యవ్వనంగా ఉండడానికే ఎక్కువగా ఇష్టపడతారు.ఏజ్ పెరిగినా కూడా అందం అలాగే ఉండాలని అనుకుంటూ ఉంటారు. కానీ అలా ఉండడం అందరికీ సాధ్యం కాదు. అయితే కొంతమంది ఎంత ఏజ్ వచ్చినా కూడా యంగ్ గానే కనిపిస్తారు. కానీ ఇక్కడ ఒక బిలియనీర్ మాత్రం యవ్వనంగా కనిపించడానికి చేస్తున్న ప్రయోగాలు.. వాటి ద్వారా వెలువడుతున్న ఫలితాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. 47 ఏళ్ల బిలియనీర్ అయిన బ్రయాన్ జాన్సన్ మాత్రం వృద్ధాప్యాన్ని తగ్గించుకోవడం కోసం గత కొద్ది సంవత్సరాల నుండి ఎన్నో ప్రయోగాలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే వృద్ధాప్యాన్ని తగ్గించే తన ప్రయోగంలో ఒక షాకింగ్ అనుభవాన్ని ఎదుర్కొన్నట్టు తాజాగా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నాడు. మరి ఇంతకీ బ్రయాన్ జాన్సన్ ప్రయోగంలో ఏం తేలింది? అతను ఎదుర్కొన్న పరిస్థితి ఏంటి? వైద్యరంగంలో ఇది ఎలాంటి మార్పు? అనేది ఇప్పుడు తెలుసుకుందాం. వృద్ధాప్యాన్ని తగ్గించడం కోసం 47 ఏళ్ల బ్రయాన్ జాన్సన్ అనే వ్యక్తి చాలా సంవత్సరాల నుండి ప్రయోగాలు చేస్తున్నాడు. ఆయన ఈ ఏజ్ తగ్గించుకునే ప్రయోగాల కోసం.. ఏడాదికి ఏకంగా దాదాపు రెండు మిలియన్లని ఖర్చు చేస్తున్నట్టు తెలుస్తోంది. మల్టీమిలీనియర్ అయినటువంటి బ్రయాన్ జాన్సన్ కి ఈ ఖర్చు తక్కువ మొత్తమే అయినప్పటికీ ఈయన యాంటీ ఏజింగ్ పై చేసే ప్రయోగాలపై చాలామంది ఆశ్చర్యపోతున్నారు. కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నారు. అయితే అలాంటి బ్రయాన్ జాన్సన్ తాజాగా మరో ప్రయోగం చేశారు. అదే మిథిలిన్ బ్లూ.. %ూశ్రీంశీ =ఖుఁ% - తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన నిర్ణయం.. కేంద్ర ప్రభుత్వానికి పోటీగా కొత్త పాలసీ ఇక అసలు విషయం ఏమిటంటే.. తాజాగా బ్రయాన్ జాన్సన్ తన ట్విట్టర్ ఖాతాలో "నా మూత్రం ఇప్పుడు నీలం రంగులోకి మారింది. ఈరోజే నేను మిథిలిన్ బ్లూను ప్రారంభించాను" అంటూ రాసుకొచ్చారు. అయితే వైద్యంలో చాలా రోజుల నుండి ఉపయోగించే సింథటిక్ డై ఇది. ఈ రసాయనాన్ని కూడా ఆమోదించింది. దీన్ని మెథెమోగ్లోబినిమియాకి చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. అయితే ఈ రసాయనం వృద్ధాప్య ఛాయల్ని తగ్గించడంలో ప్రయోజనం అందిస్తుందని బ్రయాన్ జాన్సన్ నమ్ముతున్నాడు. అయితే మిథిలీన్ బ్లూ అనేది బ్రయాన్ జాన్సన్ వృద్ధాప్యాన్ని తగ్గించడానికి చేసే ప్రయోగంలో ఒక భాగం మాత్రమే.కానీ ఆయన ప్రతిరోజు ఎన్నో ప్రయోగాలు చేస్తున్నాడు. ముఖ్యంగా వృద్ధాప్యాన్ని తగ్గించుకోవడం కోసం ఆయన కఠినమైన శాఖాహారాన్ని,కేలరీలు తక్కువగా ఉండే ఫుడ్ ని తీసుకుంటున్నారు. అలాగే రెడ్ లైట్ థెరపీ, ఆక్సిజన్ చికిత్సలు కూడా చేయించుకుంటున్నారు. అంతేకాకుండా టీనేజ్ లో ఉన్న తన కొడుకు ప్లాస్మాని కూడా ఇంజెక్ట్ చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రతిరోజు కఠిన వ్యాయామాలు చేయడం వంటివి ఆయన రోజువారి నియమావళిలో ఉంటాయి. ఇక తాజాగా మిథిలిన్ బ్లూ అనే సరికొత్త ప్రయోగం చేసి తన మూత్రం నీలి రంగులోకి మారింది అంటూ తెలియజేశాడు. ఇక బ్రయాన్ జాన్సన్ గత కొద్దిరోజుల నుండి తన యాంటీ ఏజింగ్ స్టార్టప్ ను అమ్మడానికి లేదా మూసివేయాలనే ఆలోచనలో ఉన్నారు.ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో ఆయన బయటపెట్టారు.అయితే దానికి కారణం ఆయన ఏం చెప్పారంటే..నాకు ప్రస్తుతం డబ్బు అవసరం లేదు. ఇది ఒక సమస్యాత్మక సంస్థ.. అందుకే దీన్ని అమ్మాలని లేదా మూసివేయాలని చూస్తున్నాను అంటూ చెప్పుకొచ్చారు.

## ఉగ్రవాద ఏరివేత చర్యలతో కశ్మీర్ వాసుల అష్టకష్టాలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** కశ్మీర్‌లోని కుల్గామ్‌లో భద్రతాదళాలు చేపడుతున్న ఉగ్రవాద ఏరివేత చర్యలు తమపైనా తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను మరో ప్రాంతానికి తరలించాలంటూ జిల్లాలోని అఖాల్ గ్రామస్థులు అభ్యర్థిస్తున్నారు.గత వారం రోజులుగా నిరంతరం కొనసాగుతున్న కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలతో తమకు కంటి మీద కునుకు లేకుండా పోతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'రాత్రి వేళ కూడా కాల్పులు, బాంబు పేలుళ్ల మోతతో నిద్ర కూడా పోవడం లేదు. ఇళ్లల్లోని నిత్యావసరాలు కూడా నిండుకుంటున్నాయి. పిల్లలు కూడా భయాందోళనలకు లోనవుతున్నారు. రాత్రిళ్లు రోదిస్తున్నారు. ఔషధాలు, నిత్యావసరాల కొరత ఏర్పడింది. సమీపంలో నివసించే సంచార జాతుల వారు కూడా నిత్యావసరాల కొరతతో సతమతమవుతున్నారు' అని స్థానికుడు ఒకరు వాపోయారు.ఈ కష్ట సమయంలో గ్రామాధికారులు తమకు చేతనైన మేరకు నిత్యావసరాలు అందిస్తున్నారని కూడా అన్నారు. అవసరమైన సందర్భాల్లో అంబులెన్స్ ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌పీకి వారు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే తమ గ్రామం నుంచి అనేక మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారని గ్రామస్థులు తెలిపారు. మిగిలిన తమను కూడా ఇతర ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు.అఖాల్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాగున్నారన్న సమాచారం అందడంతో ఆగస్టు 1న భద్రతా దళాలు ఉగ్రవాద ఏరివేత ఆపరేషన్‌ను ప్రారంభించాయి. అత్యాధునిక సర్వేలెన్స్ ఉపకరణాలు, డ్రోన్స్‌తో నిర్వహిస్తున్న ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకూ ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఏడాది కశ్మీర్‌లో భద్రతా దళాలు నిర్వహించిన అత్యంత సుదీర్ఘ ఆపరేషన్ ఇదేనని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఫ్రెంచ్ ఫ్రైస్ తింటున్నారా.. తస్మాత్ జాగ్రత్త..



ఫ్రెంచ్ ఫ్రైస్.. పిల్లలను మొదలుకొని పెద్దల వరకు ఎంతో ఇష్టంగా తినే స్నాక్. చూడడానికే కాదు తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటుంది. కాబట్టి దీనిని తినడానికి ఎంతోమంది ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. అయితే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన స్నాక్ ఐటమ్ గా గుర్తింపు సొంతం చేసుకున్న ఈ ఫ్రెంచ్ ఫ్రైస్ ప్రాణానికే ముప్పు అని మీకు తెలుసా..? ఒక కప్పు ఫ్రెంచ్ ఫ్రైస్ 25 సిగరెట్లు కాల్చడంతో సమానమని.. ఈ ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం వల్ల మానసిక సమస్యలు, బరువు పెరగడం, గుండె సమస్యలే కాదు ఏకంగా క్యాన్సర్ కి కూడా దారితీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే ఇప్పుడు మరో అధ్యయనం ఊహించని నిజాన్ని బయటపెట్టి అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ముఖ్యంగా ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం వల్ల ఆ వ్యాధి వచ్చే అవకాశం ఉంది అని కూడా హెచ్చరిస్తున్నారు. తాజాగా హార్వర్డ్, కేంబ్రిడ్జి యూనివర్సిటీలు దాదాపు 40 సంవత్సరాల సుదీర్ఘ పరిశోధన తర్వాత ఈ విస్తుపోయే నిజాన్ని బయటపెట్టారు. అసలు విషయంలోకి వెళ్తే.. ఫ్రెంచ్ ఫ్రైస్ తినే వారిలో డయాబెటిస్ ముప్పు అధికంగా పెరుగుతోందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వారానికి మూడుసార్లు ఫ్రెంచ్ ఫ్రైస్ తినే వారిలో 20% డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని తమ రీసెర్చ్ లో తేలింది అని పరిశోధకులు వెల్లడించారు. ఒక కప్పు ఫ్రెంచ్ ఫ్రైస్ లో ఇంత ప్రమాదం ఉందని, అయితే ఇంతే మోతాదులో బంగాళదుంపలను ఉడికించి లేదా కాల్చి తింటే ఈ స్థాయిలో ముప్పు ఉండదని కూడా పరిశోధకులు వెల్లడించారు. మొత్తానికైతే ఈ ఫ్రెంచ్ ఫ్రైస్ తో గుండెపోటు మాత్రమే కాదు డయాబెటిస్ కూడా వస్తుందని హెచ్చరిస్తున్నారు. మరి ఇకనైనా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి జంక్ ఫుడ్ కి దూరం అవుతారేమో చూడాలి. వైద్యులు ఏమంటున్నారంటే? ఇకపోతే ఈ ఫ్రెంచ్ ఫ్రైస్ తయారీలో ఉపయోగించే పద్ధతులే ఇలా ప్రాణాంతకంగా మారుతున్నాయని కూడా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫ్రెంచ్ ఫ్రైస్ అధిక ఉష్ణోగ్రతల వద్ద నూనెలో డీప్ ఫ్రై చేసి తయారుచేస్తారు. ఈ ప్రక్రియలో అనారోగ్య సమ్మేళనాలు ఎన్నో ఏర్పడతాయి. ముఖ్యంగా ఫ్రెంచ్ ఫ్రైస్ వేయడానికి హెూటల్స్ లో ఏ నూనె ఉపయోగించారో తెలియదు.. ఆ నూనె ఎన్నిసార్లు ఉపయోగించారో తెలియదు. నూనెను పదేపదే వేడి చేయడం వల్ల ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ ఏర్పడతాయి. ఇవి గుండెకు హానిని కలిగిస్తాయి. ఈ ట్రాన్స్ ఫ్యాట్ శరీరంలో పేరుకుపోయి, కార్డియో వాస్కులర్ ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. అంతేకాదు ఇది ధూమపానం కంటే హానికరం. ఇందులో ఉండే అధిక ఉప్పు రక్తపోటును పెంచుతుంది. హైపర్ టెన్షన్ కారణంగా గుండె జబ్బులు, స్ట్రోక్ కి కారణం అవుతుంది. ఎక్కువ సోడియం గుండె రక్తనాళాలపై కూడా ఒత్తిడిని కలిగిస్తుంది. అంతేకాదు అధిక క్యాలరీలు ఫ్రెంచ్ ఫ్రైస్ లో ఉంటాయి. ఇవి అనారోగ్యకర కొవ్వులు కాబట్టి క్రమం తప్పకుండా వీటిని తింటే బరువు పెరుగుతారు. ఇదిలా ఉండగా హార్వర్డ్ చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనం ప్రకారం ఫ్రెంచ్ ఫ్రైస్ తినే వ్యక్తులు ఆరోగ్యకర స్నాక్స్ తినే వారితో పోల్చుకుంటే అధికంగా బరువు పెరిగినట్లు సమాచారం. 20 సంవత్సరాల పాటు 1,20,000 మంది పై అధ్యయనం నిర్వహించగా.. నాలుగు సంవత్సరాలకు సగటున 1.5 ఫౌండ్ల బరువు పెరిగినట్లు తమ అధ్యయనంలో కనుగొన్నారట. ఇలాంటి ప్రాణాంతక వ్యాధులను కలిగించే ఈ ఫ్రెంచ్ ఫ్రైస్ ను తినకపోవడమే మంచిది అని కూడా చెబుతున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




## చెమటోడ్చి పెంచిన పార్టీని ముక్కలు చేయడం భావ్యమా..

**చెన్నై–నవభూమిబ్యూరో:** పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) అనే వటవృక్షాన్ని తన చెమటతో పెంచి పోషించానని, ప్రస్తుతం తన తనయుడే ఆ వృక్షాన్ని గొడ్డలతో నరికి ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని పీఎంకే వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్ ఆవేదన వ్యక్తం చేశారు. దిండివనం తైలాపురం గార్డెన్‌లో గురువారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్బుమణి తన నివాసానికి వచ్చినప్పుడల్లా తల్లిని మాత్రమే పరామర్శించి వెళ్తున్నాడన్నారు. పార్టీలోని 34 విభాగాలకు చెందిన ప్రతినిధులను డబ్బుతో తన వెంట తిప్పుకుంటున్న అన్బుమణి వల్లే పార్టీలో సంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. ఈ కారణంగానే యేళ్ల తరబడి తనను 'అయ్యా...!' అని వినమ్రంగా సంబోధించినవారంతా ప్రస్తుతం అందరూ తనను 'రాందాస్' అని పేరుపెట్టి పిలిచే స్థాయికి తెచ్చిన ఘనత అన్బుమణికే దక్కిందన్నారు. కుట్రలు కుతంత్రాలు పన్నుతూ పార్టీని హస్తగతం చేసుకోవాలని అన్బుమణి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారని, మే నెలలోనే పార్టీ అధ్యక్ష పదవి ఖాళీ అయిన విషయం కూడా ఆయనకు తెలియదని రాందాస్ అన్నారు. చెమటోడ్చి పెంచిన పీఎంకే అనే వృక్షంలోని ఓ కొమ్మ నరికి, ఆ కొమ్మకు గొడ్డలి బిగించుకుని వృక్షాన్ని సమూలంగా ముక్కలు చేసేందుకు అన్బుమణి ప్రయత్నిస్తున్నాడంటూ రాందాస్ ఆరోపించారు. తైలాపురం గార్డెన్ పీఎంకే ప్రధాన కార్యాలయమని, ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశానని, ప్రస్తుతం తాను చేస్తున్న న్యాయపోరాటంలో గెలిచి పార్టీపై పూర్తి ఆధిపత్యం సంపాదిస్తానని రాందాస్ ధీమా వ్యక్తం చేశారు. అన్బుమణి మాయమాటలకు మోసపోయి ఆయన వెంట తిరుగుతున్నవారంతా తన దగ్గరకు తిరిగిరావాలని, వారిని తల్లిలా తాను ఆదరించడానికి సిద్ధంగా ఉన్నానని రాందాస్ స్పష్టం చేశారు.

## ఎన్నికల బహిష్కరణ- ప్రజాస్వామ్యానికి ముప్పు

ప్రజాస్వామ్య పండుగగా కీర్తించబడే ఎన్నికలు ప్రతి పౌరుడి రాజకీయ జీవితంలో అత్యంత కీలక ఘట్టం. ఇది కేవలం హక్కు మాత్రమే కాదు, సమాజం, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత కూడాను. ఒక పౌరుడు తన ఓటు హక్కును వినియోగించడం అనేది కేవలం వ్యక్తిగత అభిప్రాయం వ్యక్తీకరణ కాదు – అది సమష్టి నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం, ప్రజాస్వామ్య నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించడం. అందువల్ల, ఈ హక్కును సద్వినియోగం చేయడం ప్రతి పౌరుడి పౌర కర్తవ్యం. ఈ బాధ్యతను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడటం, ఎన్నికలలో విస్తృతంగా పాల్గొనేలా ప్రోత్సహించడం, ప్రజాస్వామ్య పద్ధతిపై విశ్వాసాన్ని బలోపేతం చేయడం రాజకీయ పార్టీల విధి, ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీల ప్రత్యేక ధర్మం. అయితే వాస్తవం వేరుగా ఉంటుంది. ప్రపంచంలోని పాత, కొత్త ప్రజాస్వామ్యాలలోనూ, అప్పుడప్పుడూ కొన్ని రాజకీయ పార్టీలు లేదా కొన్ని ప్రజా వర్గాలు ఎన్నికల ప్రక్రియను బహిష్కరించాలనే నిర్ణయం తీసుకుంటాయి. వారు భావించే దాని ప్రకారం, ఎన్నికల్లో పాల్గొనకపోవడం ద్వారా తమ అసంతృప్తిని, నిరసనను ప్రభుత్వానికి, సమాజానికి గట్టిగా వినిపించవచ్చని. అయితే చరిత్ర ఒక స్పష్టమైన సత్యాన్ని చెబుతోంది – ఎన్నికల బహిష్కరణలు చాలా అరుదుగానే విజయవంతమయ్యాయి. చాలా సందర్భాలలో అవి ప్రతిపక్షాలను బలహీనపరిచాయి, అధికార పక్షానికి సులభ విజయాన్ని అందించాయి, ఫలితంగా పాలకులకు మరింత బలమైన రాజకీయ ఆధిపత్యాన్ని కల్పించాయి. ఈ సంవత్సరాంతంలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ పట్ల తీవ్రమైన సందేహాలు వ్యక్తం చేస్తూ, ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తున్నాయి. విమర్శకుల వాదన ప్రకారం, ఈ సవరణ ప్రక్రియ ఓటర్ల పేర్లను భారీ ఎత్తున తొలగించేలా రూపుదిద్దుకుంది. ముఖ్యంగా పేదలు, మైనారిటీలు, వలస కూలీలు ఈ ప్రక్రియలో ఎక్కువ నష్టపోతారని వారి ఆరోపణ. ఓటర్ల ధ్రువీకరణ విధానం పారదర్శకంగా లేకపోవడం, ఎన్నికల సంఘం స్పష్టత చూపకపోవడం వల్ల బిహార్ ప్రజల్లో అపనమ్మకం పెరిగింది. ఈ అనుమానాలను ఎన్నికల సంఘం తక్షణమే నివృత్తి చేయాలి. ఎందుకంటే, ఓటర్ల విశ్వాసం కోల్పోతే ప్రజాస్వామ్య ప్రక్రియపై సమాజం నమ్మకం క్షీణిస్తుంది. అయితే, ఈ వివాదం ఉన్నప్పటికీ, ఎన్నికల బహిష్కరణ ఎంతవరకు సబబు అనే ప్రశ్నను విపక్షాలు తీవ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. బంగ్లాదేశ్ 2014 పార్లమెంటరీ ఎన్నికల ఉదంతం బహిష్కరణల ప్రమాదాన్ని స్పష్టంగా చూపిస్తుంది. ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధికార అవామీలీగ్ రాజీనామా చేసి తటస్థ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఎన్నికలను బహిష్కరించింది. అవామీలీగ్ నిష్పాక్షికతపై అనుమానాలు ఉన్నప్పటికీ, %దీప్టీ% ఎన్నికల్లో పాల్గొనకపోవడం పాలక పక్షానికి ప్రతిఘటన లేకుండా అధికారాన్ని సులభంగా అందించింది. ఫలితంగా, 153 నియోజకవర్గాల్లో అవామీలీగ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. అనేక విశ్లేషకులు అంగీకరించినట్టు, BNP పోటీచేసి ఉంటే గెలుపు సాధ్యమయ్యేది. భారతదేశంలో 1992 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు మరో ఉదాహరణ. శిరోమణి అకాలీదళ్ బహిష్కరణ పిలుపు ఇవ్వడంతో ఓటింగ్ శాతం రికార్డు స్థాయిలో తగ్గింది – కొన్ని జిల్లాల్లో కేవలం 13% మాత్రమే పోలింగ్ జరిగింది. ఈ పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి సులభ విజయాన్ని అందించింది. ప్రతిపక్షం లేని అసెంబ్లీతో ప్రజాస్వామ్యం పాక్షికమైపోయింది.

జమ్మూ–కశ్మీర్‌లో వేర్పాటువాద గుంపులు దశాబ్దాలుగా ఎన్నికలను బహిష్కరిస్తూనే ఉన్నాయి. వారు ఎన్నికల్లో పాల్గొనడం భారత పరిపాలనకు న్యాయబద్ధత కల్పించడమేనని వాదిస్తారు. అయితే, ఈ బహిష్కరణ వారి రాజకీయ ప్రభావాన్ని తగ్గించి, ప్రధాన స్రవంతి నిర్ణయాలలో వారిని పక్కన పెట్టింది. వెనిజులా, జింబాబ్వే, కెన్యా వంటి దేశాలు కూడా ఇదే కథ చెబుతున్నాయి. వెనిజులాలో 2005, 2018, 2020లో ప్రతిపక్ష బహిష్కరణలు పాలక పార్టీకి భారీ మెజారిటీలు అందించాయి. జింబాబ్వేలో 2008లో మోర్గాన్ స్వాన్‌గిరాయి ఎన్నికల నుంచి వైదొలగడంతో రాబర్ట్ ముగాబే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ అన్ని ఉదాహరణలు ఒక నిజాన్ని నిరూపిస్తున్నాయి – ఎన్నికల బహిష్కరణ ప్రజాస్వామ్య ప్రక్రియను ఆపలేదని, కానీ ప్రతిపక్ష బలాన్ని నిర్వీర్యం చేసిందని. భారత రాజ్యాంగం ఎన్నికల బహిష్కరణ కారణంగా ఎన్నికను రద్దు చేసే అవకాశం ఇవ్వదు. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయి, పోలైన ఓట్ల ఆధారంగా విజేతలు ప్రకటించబడతారు. అంటే, పోటీ నుంచి వైదొలగడం అనేది బరిలో ఉన్న అభ్యర్థికి సులభ విజయాన్ని అందించే మార్గం మాత్రమే. ప్రతిపక్షం తమ నిరసనను వ్యక్తపరచడానికి బహిష్కరణకంటే మెరుగైన మార్గాలను అన్వేషించాలి. ఎన్నికల్లో పోటీ చేసి, బహిరంగ వేదికపై ప్రజా సమస్యలను చర్చకు తీసుకురావడం, అవినీతి, పారదర్శకత లోపాలను బహిర్గతం చేయడం బలమైన వ్యూహం. ఎన్నికల బహిష్కరణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయదు, అది ప్రజాస్వామ్యాన్ని సన్నగిల్లిస్తుంది. ఎన్నికల బహిష్కరణ మాదిరిగానే పార్లమెంటు సమావేశాల బహిష్కరణ, వాకౌట్లు కూడా ప్రతిపక్షాలకు నష్టమే. ముఖ్యమైన బిల్లులు, రాజ్యాంగ సవరణలు ఎటువంటి చర్చ లేకుండా ఆమోదం పొందే అవకాశం పెరుగుతుంది. 2020లో సాగు చట్టాలు, పూర్వంలో పలు రాజ్యాంగ సవరణలు – ఇవన్నీ ప్రతిపక్ష గైర్హాజరీతోనే ఆమోదించబడ్డాయి. బిహార్‌లోని ప్రతిపక్షాలు తమ బహిష్కరణ నిర్ణయాన్ని పునరాలోచించాలి. ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజా అనుమానాలను తొలగించాలి, పారదర్శకతను నిర్ధారించాలి. పౌర సమాజం, మీడియా, న్యాయస్థానాలు జాగ్రత్తగా పర్యవేక్షించాలి. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. వాటిలో పాల్గొనడం అనేది పౌరుని మౌలిక కర్తవ్యమే కాకుండా, రాజకీయ పార్టీల వ్యూహాత్మక అవసరం కూడా. బహిష్కరణ నిరసనకన్నా బాధ్యతను విడిచిపెట్టడం అవుతుంది. ప్రతిపక్షం బరిలో ఉంటేనే ప్రజాస్వామ్యం సార్థకమవుతుంది. లేకపోతే, ఎన్నికల పోరులో గెలుపు వదిలేసినట్టే అవుతుంది.

# ఆదివాసీలపై హత్యాకాండ ఆపాలి



ఆదివాసులు అడవితల్లి ముద్దు బిడ్డలు. ఈ సమాజానికి మూల వారసులు. భారతదేశానికి అసలు వారసులు, నీతి నిజాయితికి నిలువెత్తు నిదర్శనం. ప్రాచీన చరిత్రకు, సంస్కృతి సాంప్రదాయాలకు నిరాడంబరతకు నిలువుటద్దం ఈ ఆదివాసీలు. నేడు ఈ ఆదివాసేతర (అ)నాగరిక సమాజంలో ఇమడలేక 70 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో తమ మనుగడ కోసం, అస్థిత్వం కోసం అల్లాడిపోతూ ఈ సామ్రాజ్యవాద అబివృద్ధి నమూనాలో అంతం అవుతున్నారు. క్రీ.శ 1240 నుండి 1750 వరకు ఉన్న మద్యకాలంలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా విలసిల్లిన గోండ్వాన రాజ్యాలను ఏలిన ఆదివాసులు నేడు ఈ దోపిడి నాగరిక సమాజం పరిణామక్రమంలో తమ మనుగడ, అస్తిత్వం, జీవన విధానం విధ్వంసం అయి పాలకుల చేత అణిచివేయబడి, గిరిజనేతర నాగరిక సమాజం చేత దోపిడికి గురువుతూ అంతరించిపోతున్నారు. తరతరాలుగా వలసవాద దోపిడికి వ్యతిరేఖంగా, సామ్రాజ్యవాద దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీలు నేడు ఈ ఆదునిక (అ) నాగరిక ప్రజాస్వామిక యుగంలో తమ జీవించే హక్కు కోసం పోరాడి అలసి సొలసి ఆవిరైపోతున్నారు. నేడు ప్రపంచంలో, దేశంలో, రాష్ట్రం, జిల్లాలో ఎక్కడైనా సరే ఆదివాసీలు అస్తిత్వం అంచులో కొట్టుమిట్టులాడుతున్నారు. తరతరాలుగా అడవిలో కొండలలో జంతువులతోమమేకం అయి వాటితో అవినాభావ సంబందంతో సహజీవనం గడిపే ఆదివాసీలు తమ సాంస్కృతిక జీవన వ్యవస్థ వారసత్వం విధ్వంసం కాబడి జల్ జంగిల్ జమీన్ అనేది గిరిజనేతర వలసలతో ధ్వంసం చేయబడి ఆదివాసుల స్వయంపాలన, ఆదివాసుల స్వయం నిర్ణయపు హక్కు హరించడమేకాక ఈ సామ్రాజ్యవాద అబివృద్ధి నమూనలో జరిగే విధ్వంసరకర అభివృద్ధిలో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న నేపద్యంలో ఆదివాసుల సాంప్రదాయక పోరాటాలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఆదివాసుల వారసత్వపు హక్కులు, అటవీ వనరుల హక్కులకు సంబందించిన తదితర సమస్యలపై 1982 ఆగస్టు 9న జెనివా లో 26 మంది స్వాతంత్ర్యం, మానవ హక్కుల మేదావులతో' వర్కింగ్ గ్రూప్ల సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో 140 దేశాల ప్రతినిదులు పాల్గొన్నారు. ఈ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలనూ సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అబివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచంలో 100 దేశాలలో 5 వేల ఆదివాసీ



తెగలకు చెందిన 50 కోట్ల ఆదివాసీలు 6700 భాషలను మాట్లాడుతున్నారు. మన దేశంలో 461 ఆదివాసీ తెగలు ఉండగా దానిలో 92 శాతం ఆదివాసీలు నేటికి అడవి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి ఆదివాసిల కోసం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం నాడు తీర్మానించిన విదానాలు, లక్ష్యాలు, అబివృద్ధి ఆశాయాలు నేడు కాలరాయబడుతున్నాయి. నేటి పాలకులు ఆదివాసీలపై అనుసరిస్తున్న అత్యంత అమానుషా విద్వంస కాండ, అణిచివేత నేడు మన కళ్ళముందు కనిపిస్తున్నది. ఐక్యరాజ్యసమితి తీర్మానించిన విధనాలు లక్ష్యాలు, ఆశాయాలు ప్రదానంగా అందులో ఆరు ముఖ్యంశాలు ఉన్నాయి. అవి 1) ఆదివాసిల స్వయం పాలన హక్కు, 2) ఆదివాసీల స్వేచ్ఛ హక్కు, 3) ఆదివాసీల మానవ హక్కులు సంరంక్షించే హక్కు, 4) ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు జీవన విదానం, భాషా వేషాదారణనూ రక్షించే హక్కు, 5) ఆదివాసీల కోసం స్వయంపాలన వ్యవస్థలు ఏర్పాటు చేసే హక్కు, 6) ఆదివాసీల విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పన చర్యలకు జీవం పోసే హక్కు గా తీర్మానించింది. కాని వాస్తవంగా జరుగుతున్నదేమిటి.? ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి ముసుగులో ధ్వంసం కాబడుతున్నది ఎవరు...? అంటే ఆదివాసీ అడవి బిడ్డలే...! అమెరికాలో రెడ్ ఇండియన్స్ అనే ఆదివాసీలనూ అంతం చేసి వారి వనరులను దోచుకొనిఅమెరికా అగ్ర రాజ్యంగా అవతరించింది. అదే సామ్రాజ్యవాదం నేడు దేశంలో, దండకారణ్యంలో, రాష్ట్రంలో, జిల్లాలో అడుగుబెట్టి ఆదివాసి ప్రాంతాలలో ఉన్న సహజ వనరులు ఖనిజ సంపదనూ రాజ్యంగ వ్యతిరేకంగా దొడ్డిదారిలో దోచుకొని ఆదివాసీలను నిలువునా నిర్వాసితులు చేస్తున్నారు. దండకారణ్యంలో ఆదివాసీలపై నరమేధం కొనసాగుతుంది. ఆదివాసీ మహిళల పై అంతులేని అత్యాచారాలు కొనసాగుతున్నాయి. ఆదివాసీల స్థితిగతులు పట్టించుకొనేవారు లేక నానాటికి దిగాజారి పోతున్నారు. ఆదివాసీల రాజ్యంగ రక్షణలు రాలిపోతున్నాయి. 5వ షేడ్యూల్, 6వ షేడ్యూల్ ఆదివాసీ భూబాగంలో ఉన్న ప్రాంతాలనూ రాజ్యంగ వ్యతిరేకగా కేవలం ముఖ్యమంత్రి పాలన చేస్తు కలెక్టర్ల చేత కర్ర పెత్తనం చేయిస్తున్నాడు. నేడు ఆదివాసీ ప్రాంతాలు ఆదివాసేతర (గిరిజనేతర) రాజకీయ యంత్రాంగంలో బందీగా మిగిలిపోతున్నాయి. ఏజెన్సీలో ఆదివాసి ప్రజాప్రతినిదులు గిరిజనేతర రాజకీయ పార్టీలలో కీలు బొమ్మలుగా, తోలుబొమ్మలుగా మారిపోయారు. ఏజెన్సీలో ఆదివాసీలను దొపిడి చేస్తు ఆదివాసీలపై పెత్తనం చెలాయిస్తున్న గిరిజనేతరులు.... నేడు ఆదివాసీల రిజర్వేషన్స్ కబ్జా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. ఏజెన్సిలో చట్ట విరుద్ధంగా, రాజ్యంగా విరుద్దంగా, పీసా చట్టానికి వ్యతేరేకంగా ఆదివాసీల సమాదుల పైనా ప్రాజెక్టు ఓసీలు తీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆదివాసుల పాలిట శాపంగా మారింది. తెలంగాణలో పూర్తి గా ఆదివాసుల హక్కులు కనుమరుగు అయిపోయాయి. జిల్లాల పునర్విభజన పేరుతో ఆదివాసీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలలో కలిపారు. తెలంగాణలో 90 శాతం ఆదివాసుల రిజర్వేషన్స్ ఉద్యోగాలు లంబాడీలు అక్రమంగా, చట్టవ్యతిరేకంగా దోచుకుంటున్నారు. మరోవైపు చెల్లప్ప కమీషన్ ద్వారా మరో మూడు కులాలను యస్ టి జాబితాలో కలిపి ఆదివాసులను నిర్వీర్యం చేస్తున్నారు. భారతదేశంలో ఏజెన్సి ఏరియాలో ఉన్న గిరిజనేతరులు ఆదివాసుల రిజర్వేషన్కు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తు ఆదివాసుల పై ఆదిపత్యం చెలాయిస్తున్నారు. దీనికి రాజకీయ పార్టీలు కూడ మద్దతు తెలుపుతున్నాయి. ఏజెన్సిలో ఇంత ఆదివాసీల జీవన విదానం ద్వంసం అవుతున్న ప్రజాస్వామి కవాదులు, ప్రజా సంఘాలు, మేదావులు, రాజకీయ పార్టీలు సైతం నోరు మెదపటం లేదు. ఆదివాసీలపై దోపిడిలో మేము సగ బాగం అంటూ విచిత్ర విన్యాసాలు చేస్తున్నాయి. నేడు ఆదివాసీలు తమ అస్తిత్వం కోసం చేస్తున్న పోరాటంలో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు చేస్తున్నా పోరాటంలో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ఆదివాసీల వైపు ఉంటారో గిరిజనేతరుల వైపు ఉంటారో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. రెడ్ ఇండియన్స్ అనే ఆదివాసులనూ అంతం చేసి అమెరికా అగ్ర రాజ్యంగా అవతరించినట్లుగానే తెలుగు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదివాసులనూ అంతం చేసి బంగారు తెలంగాణ, స్వర్నాంధ్రాప్రదేశ్ చేయాలని కలలు కంటున్నారు. గిరిజనేతరులు, ఈ ఆదునిక నాగరిక సమాజం రాజకీయ పార్టీలు, అన్ని కలసి ఈ బూర్జవ బూటకపు ప్రజాస్వామ్య యుగంలో ఆదివాసీల హక్కులు కాలరాస్తున్నారు. నేడు ఆదివాసీలు కోరేది ఏమిటి... ఏజెన్సీలో గిరిజనేతరుల ఓటు హక్కు రద్దు చేయాలి. ఏజెన్సీలో గిరిజనేతరుల దందాలు అరికట్టాలి. యస్టి జాబిత నుండి లంబాడీలనూ తొలగించాలి. చెల్లప్ప కమీషన్ రద్దు చేయాలి. ఐటిడిఏ లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి. ఐటిడిఏ లో అటెండరు నుండి ఐఏయస్ వరకు ఆదివాసేలనే నియమించాలి. ఏజెన్సిలో 1/70 చట్టాని, పీసా చట్టాన్ని, జీవో నెం3ని పకడ్బందీగా అమలు చేయాలి. ఏజెన్సీలో పోలీసునూ ఐటిడిఏ నియంత్రణలోకి తీసుకరావలి. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలి. ఏజెన్సీకి లో ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. ఏజెన్సీలో గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు. పై డిమాండ్స్ సాదన కోసం ఆదివాసీల ఆత్మాగౌరవ పోరాటాలను మరింత పదునెక్కించి ఆదివాసీల హక్కుల కోసం, జల్ జంగిల్ జమీన్ కోసం కొమురం భీం, బిర్సాముండా, సోయం గంగులు, సమ్మక్క సారక్క పోరాట స్ఫూర్తితో మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావల్సిన అవసరం ఉంది.

అ అంటే అడవి, ఆ అంటే ఆదివాసి. అడవి లేనిదే ఆదివాసి లేదు. ఆదివాసి లేనిదే అడవి లేదు. తల్లి బిడ్డల బంధం వారిది. ఒకరి నుండి ఒకరిని విడదీయలేని పేగు బంధం వారిది. నేల నుండి మొక్కను పీకినట్టుగా, నీటి నుండి చేపను తీసినట్టుగా, అడవి నుండి ఆదివాసులను గెంటి వేయడం కోసం ప్రభుత్వాలు అనేక కుట్రలు పన్నుతున్నాయి. దీనికి దీర్ఘకాలిక వ్యూహాలను పన్నుతున్నాయి. కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కెసిఆర్ పాలనలో ప్రజాస్వామ్యం ధ్వంసమయిందని, ప్రాథమిక హక్కులు కాలరాచారని ప్రజలలో ఉండిన అసంతృప్తిని ఆధారం చేసుకుని, రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలతో పాటు ఏడో హామీ ప్రకటించాడు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుపుతానని, గత పాలనలో సాగిన అప్రజాస్వామిక పాలనా రీతులను సవరిస్తానని హామీ ఇచ్చాడు. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఉన్న కోట్లాది విలువైన వనరులను బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం భారత ప్రభుత్వం దేశ మూలవాసులైన ఆదివాసులపై అతి క్రూరంగా మారణకాండను కొనసాగిస్తూనే, అదే విధంగా వారికి మద్దతుగా ఉద్యమిస్తున్న ఉద్యమ కారులను కూడా అత్యంత కిరాతకంగా హత్య చేస్తూ దానికి ఆపరేషన్ కగార్ అనే పేరుతో లక్షలాది బలగాలతో మధ్య భారతాన్ని సరిహద్దు ప్రాంతంగా మారుస్తూ యుద్ధ స్థితిని కొనసాగిస్తుంది. ఇది గాజా, యుక్రేయిన్ల స్థితిని దాటిపోయింది. 4 వేల కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో కొనసాగుతుంది. ఇందులో 237 గ్రామాల్లో గోండు, మారియా, అబూజ్, హల్వా, తెగలకు చెందిన 35 వేల మంది ఆదివాసులు జీవిస్తున్నారు. ఇక్కడ ఇనుప ఖనిజం, గ్రాఫైట్, సున్నపురాయి, యురేనియంతో పాటు 28 రకాల 70 కోట్ల టన్నుల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ఖనిజ వనరులను కార్పొరేట్లకు అప్పజెప్పడానికే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 104 ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈ ఎం.ఒ.యు.ల ఒప్పందాలు 2005 నుంచి కొనసాగుతున్నాయి.

**(మిగతాది రేపటి సంచికలో)**

**వూకే రామకృష్ణ దొర**
**ఆదివాసీ జర్నలిస్ట్ అసోసియేషన్,**
**తెలంగాణ రాష్ట్ర నాయకులు**
**సెల్: 9866073866**

**(ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం**

# అంతరిక్ష కలలకు పునాది - హిమాలయాల అంచున 'హోప్'



అంతరిక్ష పరిశోధనలో భారతదేశం తన విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. చంద్రుడిపైకి, అంగారక గ్రహంపైకి రాకెట్లను విజయవంతంగా పంపిన ఇస్రో, ప్రపంచ అంతరిక్ష రంగంలో ఒక ముఖ్యమైన శక్తిగా ఎదిగింది. ఇప్పుడు ఇస్రో తన తదుపరి పెద్ద లక్ష్యమైన మానవసహిత అంతరిక్ష యానంపై దృష్టి పెట్టింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ఇస్రో లడఖ్‌లోని త్సోకర్ లోయలో 'హిమాలయన్ ఔట్‌పోస్ట్ ఫర్ ప్లానెటరీ ఎక్స్‌ప్లోరేషన్' (హోప్) అనే అత్యాధునిక అనలాగ్ మిషన్‌ను మొదలుపెట్టింది. అనలాగ్ స్పేస్ మిషన్ అంటే, ఇతర గ్రహాలపై లేదా అంతరిక్షంలో ఉండే పరిస్థితులను భూమిపైనే కృత్రిమంగా సృష్టించి అధ్యయనం చేయడం. ఇది శాస్త్రవేత్తలకు, అంతరిక్ష సంస్థలకు ఒక నియంత్రిత వాతావరణంలో మానవ, రోబోటిక్ అంతరిక్ష అన్వేషణకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించడానికి, ప్రయోగాలు చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని కల్పిస్తుంది. హోప్ మిషన్ కేవలం ఒక సాధారణ ప్రయోగం కాదు: ఇది భవిష్యత్తులో మన వ్యోమగాములను సురక్షితంగా అంతరిక్షంలోకి పంపడానికి చేసే ఒక సమగ్ర రిహార్సల్. భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు అవసరమైన శిక్షణ, పరిశోధనలను ఇది అందిస్తుంది. ఈ మిషన్‌ను జూలై 31, 2025న ఇస్రో చైర్మన్, అంతరిక్ష శాఖ కార్యదర్శి డాక్టర్ వి. నారాయణన్ ప్రారంభించారు. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా, భారతీయ పరిశ్రమల నుండి ఎక్కువ భాగస్వామ్యం కోసం అంతరిక్ష రంగాన్ని తెరిచామని కూడా ఆయన పేర్కొన్నారు. ఇస్రో చైర్మన్ చెప్పినట్లుగా, ఈ మిషన్ భారతదేశ భవిష్యత్ అంతరిక్ష లక్ష్యాలకు బలమైన పునాదిని వేస్తోంది. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో 'హోప్' ప్రాజెక్ట్: ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కేవలం ఇస్రో సొంతం కాదు. ఇది బెంగళూరుకు చెందిన ప్రైవేట్ సంస్థ 'ప్రోటోప్లానెట్' సహకారంతో ఏర్పాటు చేయబడింది. ఇస్రోలోని హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ ఈ ప్రాజెక్ట్‌కు



అవసరమైన మార్గదర్శకత్వం, ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. ప్రభుత్వ–ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం భారత అంతరిక్ష పరిశోధనలో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇస్రో, యువ స్టార్టప్‌ల నైపుణ్యంతో పరిశోధనలను మరింత వేగవంతం చేస్తోంది. ఈ మిషన్ గగన్‌యాన్ మిషన్‌తో పాటు, 2040 నాటికి చంద్రుడిపైకి భారతీయులను పంపాలనే ఇస్రో లక్ష్యానికి ఒక కీలకమైన మెట్టు. అంతరిక్షంలోకి వెళ్లే ముందు మానవ శరీరం అంతరిక్ష పరిస్థితులకు ఎలా స్పందిస్తుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గతంలో ఇస్రో 'లడఖ్ హ్యూమన్ అనలాగ్ మిషన్', 'అనుగామి' వంటి చిన్న స్థాయి అధ్యయనాలు నిర్వహించినప్పటికీ, 'హోప్' మిషన్ వాటికి ఒక పూర్తిస్థాయి, సమగ్రమైన కొనసాగింపు.

త్సోకర్ లోయ – అంతరిక్షానికి ఆదర్శవంతమైన వాతావరణం: లడఖ్‌లోని త్సోకర్ లోయ ఈ ప్రయోగానికి ఒక సరైన ప్రదేశం. ఇక్కడ ఉన్న వాతావరణం అంగారక గ్రహంపై ఉండే పరిస్థితులకు చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతాన్ని జాగ్రత్తగా ఎంచుకోవడానికి గల కారణాలను ఇస్రో శాస్త్రవేత్తలు వివరించారు. సముద్ర మట్టానికి 4,530 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ ప్రదేశంలో అధిక అతి నీలలోహిత కిరణాలు, తక్కువ గాలి పీడనం, విపరీతమైన చలి, ఉప్పు నేలలు ఉంటాయి. ఇవన్నీ అంతరిక్షంలో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేయడానికి సహాయపడతాయి. ఇక్కడి వాతావరణ పీడనం సముద్ర మట్టంతో పోలిస్తే కేవలం 60% మాత్రమే ఉంటుంది. ఇది అంతరిక్షంలో ఉండే పరిస్థితులను అనుకరించడానికి ఉపయోగపడుతుంది. అంతేకాకుండా, ఇక్కడ పగలు, రాత్రి ఉష్ణోగ్రతలలో తీవ్రమైన మార్పులు ఉంటాయి. పగటిపూట ఉష్ణోగ్రత 25 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటే, రాత్రిపూట మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోతుంది. ఈ పరిస్థితులు చంద్రుడి ఉపరితలంపై ఉండే పరిస్థితులను పోలి ఉంటాయి. ఈ వాతావరణంలో వ్యోమగాముల కోసం నిర్మించిన నివాస గదులు, వాటిలో ఉపయోగించే పరికరాలు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. త్సోకర్ లోయలోని ఉప్పు నేలలు అంగారక గ్రహంపై ఉండే ఉపరితలం నిర్మాణాన్ని పోలి ఉంటాయి. ఇది భవిష్యత్ అంగారక మిషన్లకు అవసరమైన రోవర్లు, సాంకేతిక పరికరాలను పరీక్షించడానికి ఉపయోగపడుతుంది.

మిషన్ లక్ష్యాలు– లోతైన పరిశోధనలు: 'హోప్' మిషన్‌లో భాగంగా, ఒక చిన్న బృందం 10 నుంచి 15 రోజుల పాటు ఒక ప్రత్యేకమైన నివాస గదిలో పూర్తి ఏకాంతంలో ఉంటుంది. ఈ నివాస గదిలో రెండు భాగాలు ఉంటాయి. ఒకటి 8 మీటర్ల వెడల్పు ఉన్న ప్రధాన నివాస గది, మరొకటి 5 మీటర్ల వెడల్పు ఉన్న సహాయక గది. ఈ గదులు వ్యోమగాములకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తాయి. ఈ సమయంలో, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఐఐటీలు, ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఏరోస్పేస్ మెడిసిన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల పరిశోధకులు వ్యోమగాముల శారీరక, మానసిక మార్పులను నిశితంగా పరిశీలిస్తారు. దీనిలో భాగంగా, ఎపిజెనెటిక్స్ (జన్యువులలో మార్పులు), మైక్రోబయల్ అనాలిసిస్ (సూక్ష్మజీవుల విశ్లేషణ), ఆస్ట్రోబయాలజీ (అంగారక గ్రహంపై జీవం ఉనికి పరిశోధన) వంటి అంశాలపై లోతైన పరిశోధనలు నిర్వహిస్తారు.

పరిశోధనా ఫలితాల ఉపయోగాలు: ఈ సమాచారం భవిష్యత్తులో వ్యోమగాముల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన నియమాలను రూపొందించడానికి ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఈ అధ్యయనం ద్వారా సేకరించిన డేటా, భవిష్యత్ అంతరిక్ష ప్రయాణాలలో వ్యోమగాముల ఆహారపు అలవాట్లు, వ్యాయామ ప్రణాళికలు, మానసిక ఆరోగ్య చికిత్సలను రూపొందించడానికి కూడా సహాయపడుతుంది.

భవిష్యత్ లక్ష్యాలకు 'హోప్' పాత్ర: 'హోప్' మిషన్ ద్వారా సేకరించిన విలువైన సమాచారం భారత భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలకు బలమైన పునాదిగా నిలుస్తుంది. ఇది గగన్‌యాన్ మిషన్ విజయానికి, వ్యోమగాముల భద్రతకు అవసరమైన ఆరోగ్య, మానసిక సమాచారాన్ని అందిస్తుంది. అంతేకాకుండా 2035 నాటికి నిర్మించాలనుకుంటున్న భారతీయ అంతరిక్ష కేంద్రం కోసం నివాస గది నమూనాలు, లైఫ్–సపోర్ట్ ప్రోటోకాల్స్ వంటివి ఇక్కడ పరీక్షించబడతాయి. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై మనిషిని పంపాలన్న మన కలలకు 'హోప్' ఒక ముందడుగు. ఇక్కడ జరిగే నమూనాల సేకరణ, రోవర్ల ప్రయోగం వంటి అనుకరణలు చంద్రుడిపై భవిష్యత్ యాత్రలకు ఒక పటిష్టమైన పునాదిని వేస్తాయి. ఈ మిషన్ భారతదేశపు అంతరిక్ష పరిశోధనలు కేవలం ఉపగ్రహ ప్రయోగాలకు మాత్రమే పరిమితం కాకుండా, మానవ అంతరిక్ష యాత్రల వైపు దూసుకెళ్తున్నాయని చాటి చెబుతోంది.

సవాళ్లు– పరిష్కారాలు:


ఈ ప్రాజెక్ట్ అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. అధిక ఎత్తులో ఆక్సిజన్ కొరత కారణంగా వ్యోమగాములకు అనారోగ్య సమస్యలు రావచ్చు. ఒంటరితనం, పరిమిత వనరులు వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు. అలాగే, తీవ్రమైన చలిలో పరికరాలు పనిచేయకపోవడం ఒక పెద్ద సమస్య. ఈ సవాళ్లను అధిగమించడానికి, వ్యోమగాముల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడానికి అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తారు. మానసిక ఆరోగ్య నిపుణుల సహాయంతో, వ్యోమగాములకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. భవిష్యత్తులో ఈ మిషన్ల వ్యవధిని పెంచి, మరిన్ని కఠినమైన ప్రయోగాలను నిర్వహించాలని ఇస్రో ప్రణాళికలు వేస్తోంది.

చిన్న అడుగుతో మొదలైన 'హోప్' మిషన్, ఆత్మనిర్భర్ భారత్‌కు, అంతరిక్ష రంగంలో మన దేశం శక్తిగా ఎదగడానికి గొప్ప నిదర్శనం. హిమాలయాల అంచున మొదలైన ఈ ప్రయాణం, భవిష్యత్తులో విశ్వాంతరాలను చేరుకోవడానికి మనకు గొప్ప స్ఫూర్తినిస్తుంది.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**


**భక్తి**

## ఆ బంధం ఒక పవిత్ర శక్తి



ఆధ్యాత్మిక ప్రయాణంలో మానవ సంబంధాలు అతి ముఖ్యమైనవి. మానవ సమాజాన్ని పూర్తిగా విడిచిపెట్టి, అడవులలోకి వెళ్ళి, ఏదో ఒక మంత్రాన్ని నిరంతరం జపిస్తే భగవంతుడి సాక్షాత్కారం లభిస్తుందని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ సంఘంలో అందరితో కలిసి జీవిస్తూ, పవిత్రమైన మానవ సంబంధాలను ఆనందించినప్పుడే ఆత్మసాక్షాత్కారం త్వరగా, మరింత సులభంగా లభిస్తుందంటారు" శ్రీమాతాజీ నిర్మలాదేవి. రాఖీ... చూడడానికి కేవలం ఒక దారపుపోగే కానీ... దాని విలువ వెలకట్టలేని మమతల పెన్నిధి. పవిత్రమైన సోదరీ సోదర బంధానికి అది ప్రతీక. మహాభారతంలో ద్రౌపది, శ్రీకృష్ణుల అనుబంధం ఈ బంధం గొప్పతనాన్ని చాటిచెబుతుంది. నిండు సభలో... దుర్యోధనుడి ప్రోద్బలంతో ద్రౌపదీ వస్త్రాపహరణానికి దుశ్శాసనుడు ప్రయత్నించినప్పుడు... ద్రౌపది చేసిన ఆర్తనాదానికి... ఎక్కడో ద్వారకలో ఉన్న శ్రీకృష్ణుడు వచ్చి, ఆమె మర్యాదను కాపాడిన కథ ప్రసిద్ధమైనది. ద్రౌపదిపై శ్రీకృష్ణుడికి ఉన్న సోదరీ ప్రేమకు ఇది నిదర్శనం. అలాగే... చరిత్రలో మరో ఉదంతం ఉంది. భారతదేశంపై దండెత్తి వచ్చిన అలెగ్జాండర్‌ను పురుషోత్తముడనే రాజు బంధిస్తాడు. భారతీయ సంప్రదాయాల గురించి తెలిసిన అలెగ్జాండర్ భార్య ఒక రాఖీని పురుషోత్తముడికి బహుమతిగా పంపిస్తుంది. వెంటనే అలెగ్జాండర్‌ను పురుషోత్తముడు చెర నుంచి విడుదల చేస్తాడు. పురుషోత్తమునిలో అకస్మాత్తుగా వచ్చిన ఈ మార్పునకు కారణం... తన భార్య పంపిన రాఖీ అని తెలుసుకున్న అలెగ్జాండర్ ఆశ్చర్యపోతాడు. సంస్కృతి సంప్రదాయాలకు, సోదర సోదరీ బంధానికి భారతీయులు ఇచ్చే విలువను గ్రహిస్తాడు. రక్షాబంధన్ ప్రాశస్త్యం గురించి శ్రీ మాతాజీ నిర్మలాదేవి వివరించిన మరో సంఘటన ఛత్రపతి శివాజీ జీవితానికి సంబంధించినది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
శనివారం
09 । ఆగస్టు । 2025




## మహిళా జర్నలిస్టుపై దాడి చేసిన అనిరుద్ధాచార్య మద్దతుదారులు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త అనిరుద్ధాచార్యమద్దతుదారులు ఢిల్లీ విమానాశ్రయం వద్ద మహిళా జర్నలిస్టుపై అటాక్ చేశారు. ఇటీవల మహిళలపై అనిరుద్ధాచార్య వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఏబీపీ మీడియా సంస్థకు చెందిన జర్నలిస్టు అజాతికా సింగ్‌పై ఆయన మద్దతుదారులు దాడి చేశారు. అనిరుద్ధాచార్య ముందే ఈ ఘటన జరిగింది. లేడీ రిపోర్టర్ కురులను పట్టి గుంజేశారు. గతంలో అమ్మాయిలు 14 ఏళ్లలో పెళ్లి చేసుకుని కుటుంబాలను చక్కదిద్దేవాళ్లు అని, కానీ ఇప్పుడు 25 ఏళ్ల మహిళ అనేక మందితో తిరుగుతోందన్నట్లు ఇటీవల అనిరుద్ధాచార్య కామెంట్ చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో ఆయన సారీ చెప్పారు. అయితే ఢిల్లీ విమానాశ్రయం వద్ద ఆ వివాదం గురించి లేడీ రిపోర్టర్ ప్రశ్న వేసింది.

ఆ ప్రశ్నకు అనిరుద్ధాచార్య సమాధానం ఇవ్వలేదు. నవ్వుకుంటూ ముందుకు వెళ్లిపోయారు. ఆ సమయంలో ఆయన భక్తులు ఆ లేడీ జర్నలిస్టుపై చేయి చేసుకున్నారు.

## ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించింది.. 9 కోట్లు కోల్పోయిన వృద్ధుడు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఏప్రిల్‌లో షార్వీ అనే మహిళలకు ఫేస్‌బుక్‌లో ఆ వృద్ధుడు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాడు. కానీ ఆ రిక్వెస్ట్‌ను ఆ మహిళ తిరస్కరించింది. కొన్ని రోజుల తర్వాత షార్వీ అకౌంట్ నుంచి ఆ వృద్ధుడికి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. ఇక ఆ ఇద్దరూ ఫోన్ నెంబర్ల ద్వారా చాటింగ్ చేసుకున్నారు. ఫేస్‌బుక్ నుంచి వాట్సాప్‌లో చాటింగ్ మొదలుపెట్టారు. భర్తకు దూరంగా ఉంటున్నట్లు షార్వీ ఆ వృద్ధుడికి చెప్పింది. నెమ్మదిగా అతన్ని డబ్బులు అడిగింది. పిల్లలు ఆరోగ్యంగా లేరని చెబుతూ అతనికి టోకరా వేసింది.కొన్ని రోజుల తర్వాత కవిత అనే మహిళ కూడా ఆ వృద్ధుడితో వాట్సాప్‌లో చాటింగ్ మొదలుపెట్టింది. షార్వీకి స్నేహితురాలిని అని చెప్పుకున్నదామె. ఫ్రెండ్ కావాలనుకుంటున్నట్లు పేర్కొన్నది. ఆ తర్వాత అసభ్యకరమైన మెసేజ్‌లను పంపించింది. ఆమె కూడా డబ్బులు అడగడం ప్రారంభించింది. ఆ ఏడాది డిసెంబర్‌లోనే దినాజ్ పేరుతో మరో మహిళ ఆ వృద్ధుడితో చాటింగ్ చేసింది. షార్వీ సోదరిని అని చెప్పుకున్నది. షార్వీ చనిపోయిందని, ఆస్పత్రి బిల్లు కట్టాలని ఆ వృద్ధుడిని డబ్బులు అడిగింది. షార్వీతో సంభాషించిన వాట్సాప్ చాటింగ్ స్క్రీన్‌షాట్లను పంపి దినాజ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ వృద్ధుడి నుంచి డబ్బులు వసూల్ చేసింది.డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆ వ్యక్తి అడిగినప్పుడు, సూసైడ్ చేసుకోనున్నట్లు దినాజ్ బెదిరించింది. అయితే ఆ సమయంలోనే జాస్మిన్ అనే మరో మహిళ కూడా ఆ వృద్ధుడితో చాటింగ్ మొదలుపెట్టింది. దినాజ్ స్నేహితురాలిని అని ఆమె చెప్పింది. హెల్ప్ చేయాలని కోరగా ఆ వృద్ధుడు ఆమెకు డబ్బులు పంపాడు. ఏప్రిల్ 2023 నుంచి జనవరి 2025 వరకు ఆ వృద్ధుడు.. సుమారు 8.7 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశాడు. 734 సార్లు లావాదేవీలు నిర్వహించాడు. అతని దగ్గర ఉన్న మొత్తం డబ్బును పోగొట్టుకున్నాడు. ఆ తర్వాత ఆ వృద్ధుడు తన కోడలి దగ్గర 2 లక్షలు తీసుకుని మహిళకు చెల్లించాడు. మళ్లీ కొడుకు దగ్గర 5 లక్షలు తీసుకుని ఆ మహిళకు ట్రాన్స్‌ఫర్ చేశాడు.అనుమానంతో తండ్రి గురించి కొడుకు ఆరా తీశాడు. అయితే సైబర్ ఫ్రాడ్ జరిగినట్లు తెలుసుకున్న వృద్ధుడు షాక్‌లోకి వెళ్లాడు. ప్రస్తుతం అతనికి చికిత్స చేయిస్తున్నారు. ఆ వృద్ధుడు మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. జూలై 22వ తేదీన ఈ కేసులో సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారిస్తున్న పోలీసులు.. కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకే మహిళ నాలుగు రకాల పేర్లతో చాటింగ్ చేస్తూ ఆ వృద్ధుడిని మోసం చేసినట్లు గుర్తించామ్నారు.

## స్కూటర్ పార్కింగ్ వివాదం.. హత్యకు గురైన స్టార్ హీరోయిన్ తమ్ముడు!



**న్యూఢిల్లీ-నవభూమి:** మార్కెట్ దగ్గర చిన్న స్కూటర్ పార్కింగ్ వివాదం.. ఆఖరికి హీరోయిన్ తమ్ముడి హత్యకు దారితీసింది. అసలు విషయంలోకి వెళ్తే.. ప్రముఖ బాలీవుడ్ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న హుమా ఖురేషి కజిన్ బ్రదర్ ఇప్పుడు హత్యకు గురయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఢిల్లీలోని నిజాముద్దీన్ ప్రాంతంలో జంగ్పురా భోగల్ మార్కెట్ లేన్ లో ఈ ఘటన జరిగింది. గురువారం రాత్రి 11 గంటల సమయం లో గేట్ వద్ద ఒక వ్యక్తి స్కూటర్ పార్క్ చేసి ఉంచారు. దానిని తొలగించమని హుమా ఖురేషి బంధువైన ఆసిఫ్ ఖురేషీ కోరారు. దీంతో ఈ విషయంలో కొందరు వ్యక్తులు ఆసిఫ్ ఖురేషీతో వాగ్వాదానికి దిగారు. దీంతో మాటా మాటా పెరగడంతో వారు పదునైన ఆయుధాలతో ఆసిఫ్ ఖురేషీ పై దాడి చేశారు. దాడిలో ఆసిఫ్ ఖురేషీకి తీవ్రంగా గాయాలవడంతో చుట్టుపక్కల వారు వెంటనే అప్రమత్తమయ్యి ఆసిఫ్ ఖురేషీను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అయితే ఈ ఘటనతో ఆసిఫ్ ఖురేషీ భార్య కన్నీటి పర్యంతమవుతోంది. చిన్న పార్కింగ్ విషయం కారణంగా తన భర్తను దారుణంగా హత్య చేశారు అని ఆమె కన్నీరు మున్నీరవుతున్నారు. ఆమె మాట్లాడుతూ.. ఆసిఫ్ పొరుగువారి స్కూటీని తీసివేయాలని కోరారు. కానీ వారు మాత్రం గొడవకు దిగారు.. ఇంత చిన్న విషయానికి హత్య చేయాల్సిన అవసరం ఏముంది?” అంటూ ఆమె మండిపడ్డారు. ఇకపోతే ఈ కేసుకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. అందులో గౌతం, ఉజ్వల్ అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. ఇక హీరోయిన్ హుమా ఖురేషికి ఆసిఫ్ ఖురేషి కజిన్ బ్రదర్ కావడంతో ఈ విషయం మరింత వైరల్ గా మారింది.హుమా ఖురేషీ కెరియర్ విషయానికి వస్తే.. బాలీవుడ్ లో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె సౌత్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన ‘కాలా’ అనే సినిమా ద్వారా తమిళ్ ప్రేక్షకులను పలకరించింది. ప్రముఖ డైరెక్టర్ పా.రంజిత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ధనుష్ నిర్మించారు.. బాక్స్ ఆఫీస్ వద్ద సుమారుగా రూ.150 కోట్లకు పైగా కలెక్షన్లు వస్తువులు చేసి, రికార్డు సృష్టించింది ఈ సినిమా. ఈ సినిమా తర్వాత అజిత్ హీరోగా వచ్చిన ‘వలిమై’ అనే సినిమాలో కూడా హుమా ఖురేషి నటించింది. రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.240 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి మరో రికార్డు అందుకుంది. అలా రెండు చిత్రాలతో తమిళ్ హీరోలకు లక్కీ లేడీగా మారింది ఈ ముద్దుగుమ్మ. ఇక హుమా ఖురేషి ‘ గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్ ‘ అనే చిత్రంతో తొలిసారి ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఆ తర్వాత పలు భాష సినిమాలలో అవకాశాలు అందుకుంది.. అలా బాలీవుడ్ తో పాటు తమిళ్, మరాఠీ, మలయాళం, ఇంగ్లీష్ చిత్రాలలో నటించి మెప్పించింది.

## తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన నిర్ణయం..



**చెన్నై-నవభూమి:** కేంద్ర ప్రభుత్వానికి పోటీగా కొత్త పాలసీ చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్టాలిన్ ఈ రాష్ట్ర విద్య విధానాన్ని ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వంతో పోరాటానికి రాజీ పడబోమని తమిళనాడు సీఎం స్టాలిన్ సంకేతాలిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానానికి పోటీగా తమ రాష్ట్రంలో కొత్త పాలసీ అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి తమిళనాడు సర్కారుకు మధ్య హిందీ భాషపై వివాదం కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో స్టాలిన్ తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారింది. తమ ప్రజల కోసం సొంతంగా రాష్ట్ర విద్య విధానం అమలు చేస్తున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. %యాశ్రీంశీ =ఘుం% - కోడలు మందు తాగుతోందని మామ ఫిర్యాదు..ఆఖరికి చిక్కుల్లో పడ్డ మామ.. ఇది కదా అసలు ట్విస్ట్! చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్టాలిన్ ఈ రాష్ట్ర విద్య విధానాన్ని ఆవిష్కరించారు. కేంద్రం చెబుతోన్న త్రిభాషా సూత్రాన్ని తోసి పుచ్చుతూ ద్విభాషా అజెండాతో దీన్ని రూపొందించారు. ఈ ముసాయిదా పాలసీని రూపొందించేందుకు 2022లో రిటైర్డ్ జడ్జి జస్టిస్ మురుగేశన్ ఆధ్వర్యంలోని 14 మంది సభ్యుల కమిటీని నియమించారు. ఈ కమిటీ గత ఏడాది తమ ప్రతిపాదనలను సీఎం స్టాలిన్ కు అందజేశారు. కమిటీ సూచనల మేరకు నూతన విద్య విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు సీఎం స్టాలిన్ శుక్రవారం ప్రకటించారు. వయస్సు తగ్గించుకోవడానికి కోట్లు ఖర్చు చేస్తున్న 47 ఏళ్ల బిలియనీర్: కొత్త వైద్య ప్రయోగాలు ఆశ్చర్యపరుస్తున్నాయి! మాతృభాషతో పాటు ఆంగ్లం, కృత్రిమ మేధ, సైన్స్ రంగాలకు అధిక ప్రాధాన్యమిచ్చేలా ఈ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించారు. అంతేకాదు నీట్ లాంటి ప్రవేశ పరీక్షలను తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్త విద్య విధానంలో ప్రవేశ పరీక్షకు బదులుగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు ఇవ్వాలని నిర్ణయించారు. 11, 12వ తరగతుల మార్కుల ఆధారంగా ఆర్ట్స్, సైన్స్ వంటి కోర్సుల్లో యూజీ ప్రవేశాలు కల్పించేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు చేశారు. త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేసే జాతీయ విద్య విధానం అమలు విషయంలో కొంతకాలంగా కేంద్రం, తమిళనాడు మధ్య వివాదం కొనసాగుతోంది. హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దాలని కేంద్రం ప్రయత్నిస్తోందని స్టాలిన్ సర్కారు ఆరోపిస్తోంది. జాతీయ విద్య విధానాన్ని అమలు చేయడం లేదన్న కారణంతో సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్రానికి అందాల్సిన రూ.2,152 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేయడం లేదని ఆరోపణలు చేసింది.


## రాహుల్ గాంధీకి శశి థరూర్ సపోర్ట్.. ఓట్ల వివాదంపై గళమెత్తిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత రాజకీయాల్లో ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. కేరళ తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ చాలా రోజుల తర్వాత రాహుల్ గాంధీకి బహిరంగంగా మద్దతుపకటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఓట్ల చోరీ చేసిందన్న రాహుల్ గాంధీ ఆరోపణలకు థరూర్ సపోర్ట్ ఇచ్చారు. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో ఐక్యతను సూచిస్తుందా లేక కొత్త వివాదానికి దారి తీస్తుందా అనేది మాత్రం ఆసక్తికరంగా మారింది.లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ, గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ, ఎన్నికల కమిషన్ కలిసి 2024 ఎన్నికలను రిగ్గింగ్ చేశాయని, దీని వల్ల ప్రజాస్వామ్యం బలహీనపడుతోందన్నారు. మన రాజ్యాంగం ఒక వ్యక్తి-ఒక ఓటు సూత్రంపై నడుస్తుంది. కానీ, ఓటర్ల జాబితాలో నకిలీ పేర్లు, అసాధారణ ఓటింగ్ శాతం పెరుగుదల, ఎన్నికల కమిషన్ పక్షపాతం వంటి అంశాలు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు.


మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరిగిందని, కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య జనాభా కంటే ఎక్కువగా ఉందని ఆయన ఆరోపించారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఓటింగ్ శాతం హఠాత్తుగా పెరగడం, కానీ పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలు లేకపోవడం వంటి అంశాలు సందేహాలను రేకెత్తిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అభిప్రాయ సేకరణలు, ఎగ్జిట్ పోల్స్ తప్పుగా ఉండటం, మీడియా సృష్టించిన వాతావరణం కూడా ఈ సందేహాలను మరింత బలపరుస్తున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.ఈ క్రమంలోనే శశి థరూర్ రాహుల్ గాంధీ ఆరోపణలకు మద్దతు ప్రకటించడం కాంగ్రెస్ పార్టీలోనే కాక, రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం కలిగించింది. గత కొన్ని నెలలుగా థరూర్ పార్టీ హైకమాండ్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించడం, అత్యవసర పరిస్థితిని విమర్శించడం వంటి అంశాలతో ఆయన కాంగ్రెస్‌లో విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రాహుల్ గాంధీ ఆరోపణలకు థరూర్ మద్దతు ఇవ్వడం కీలక పరిణామంగా భావించవచ్చు.ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫాం థరూర్ ఇలా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం మన దేశ ఆత్మ. దాన్ని నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక మోసం ద్వారా నాశనం చేయడానికి అనుమతించకూడదు. రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై పూర్తి దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ ఓటమి నిరాశలో ఇలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తోందని బీజేపీ నాయకులు అన్నారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పనిచేస్తోందని, కాంగ్రెస్ ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమని వారు ఆరోపించారు. ఈ వివాదం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది.

## ధరాలీ సహాయక చర్యల్లో ఇస్రో సహకారం.. రెస్క్యూ టీమ్స్‌కు శాటిలైట్ చిత్రాలు





**ఉత్తరకాశీ-నవభూమి:** జిల్లాలోని ధరాలీ గ్రామాన్ని ఇటీవల జలప్రళయం పెను విషాదంలోకి నెట్టింది. ఖీర్ గఢ్, భాగీరథీ నదులు ఉప్పొంగడంతో వరద నీరు ఒక్కసారిగా గ్రామాన్ని ముంచెత్తింది. పూర్తిగా పర్వత ప్రాంతాల్లో ఉన్న ధరాలీ గ్రామం బురదలో కూరుకుపోయింది. వరదలో పలు ఇండ్లు కొట్టుకుపోయాయి. మరికొన్ని ఇళ్లను బురద కప్పేసింది. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. వంద మందికిపైగా గల్లంతయ్యారు.దాంతో గల్లంతైన వారిని గుర్తించేందుకు రెస్క్యూ అపరేషన్ కొనసాగుతోంది. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కూడా తనవంతు సహకారం అందిస్తోంది. ధరాలీ గ్రామానికి సంబంధించిన శాటిలైట్ చిత్రాలను రెస్క్యూ టీమ్స్‌కు ఇస్తోంది. ఆ శాటిలైట్ చిత్రాల ఆధారంగా గ్రామంలో భవనాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి బురద తొలగిస్తున్నారు. బురదలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు ఇస్రో ఇస్తున్న శాటిలైట్ చిత్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అధికారులు చెబుతున్నారు.రెస్క్యూ ఆపరేషన్‌కు అవసరమైన అత్యాధునిక పరికరాలను యుద్ధ ప్రాతిపదికన విమానాల్లో ధరాలీ గ్రామానికి తరలిస్తున్నట్టు అధికారులు వివరించారు. కాగా గంగోత్రికి వెళ్లే యాత్రికులు మార్గమధ్యలో ధరాలీ గ్రామంలో ఆగుతుంటారు. ఈ క్రమంలో ధరాలీపై కొండచరియలు విరిగిపడ్డాయి. గ్రామాన్ని వరద ముంచెత్తింది. దాంతో పలు రోడ్లు మూతపడి యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఏఐ ప్రేమాయణం.. యువతలో పెరుగుతున్న డిజిటల్ రొమాన్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఒకప్పుడు “చాట్‌బాట్” అనే పదం వినగానే వినోదం కోసం ఉపయోగించే సాంకేతిక సాధనంగా మాత్రమే భావించేవారు. కానీ ప్రస్తుతం యువతలో ఈ చాట్‌బాట్‌లు ఒక్కోసారి “బాయ్‌ఫ్రెండ్”, “గర్ల్‌ఫ్రెండ్”, “స్నేహితుడు”, “ఆత్మీయుడు” అనే రూపాల్లో మారిపోతున్నాయి. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్‌ల విస్తరణతో పాటు, ఏఐ టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ.. భావోద్వేగాలతో మమేకమవుతున్న పరిస్థితికి దారితీస్తోంది. ఈ కొత్త ధోరణిపై మానసిక ఆరోగ్య నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. -ఏఐతో ప్రేమ..? నిజంగానే జరుగుతోందా? ఒకప్పుడు రోబో సినిమాలో “ఇనుములో హృదయం మొలిచెనే...” అంటూ వచ్చిన పాట ఫిక్షన్‌గా కనిపించినా.. ఇప్పుడు అదే వాస్తవంగా మారుతోంది. హైదరాబాద్, విశాఖపట్నం వంటి నగరాల నుంచే కాదు.. పల్లెప్రాంతాల్లో కూడా యువత ఏఐ చాట్‌బాట్‌లతో భావోద్వేగ బంధాలు ఏర్పరుచుకుంటున్నారు. అవి ప్రేమగా మారుతున్నాయి, ఫ్లర్టింగ్, శృంగార సంభాషణలవుతున్నాయి. -భావోద్వేగంగా బంధించుకున్న బాలిక.. డాక్టర్ నితిన్ కొండాపురం చెప్పిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఒక 12 ఏళ్ల బాలిక, చాట్‌జీపీటీకి ‘చిన్నా’ అని పేరు పెట్టి, దానితో రోజూ చాటింగ్ చేస్తూ, తన అన్ని గోప్యమైన భావాలను పంచుకుంటూ, దానితో భావోద్వేగంగా బంధించుకుపోయింది. తల్లిదండ్రులు గమనించేలోగా.. ఈ కృషి ఆమె మానసిక స్థితిని దెబ్బతీసింది. ఇది ఒంటరి సంఘటన కాదు.. యువతలో ఇటువంటి బిహేవియర్ రోజురోజుకీ పెరుగుతోంది. ఆశ్చర్యపరుస్తున్నాయి! -ఏఐతో శృంగార ఫాంటసీ ప్రపంచం ఒక 22 ఏళ్ల యువకుడు, ఏఐ చాట్‌బాట్‌ను గర్ల్‌ఫ్రెండ్‌లా భావిస్తూ.. గిఫ్ట్‌లు అడగడం, పాటలు ప్లే చేయించడం లాంటి రిలేషన్‌షిప్ ఫీలింగ్‌లను అనుభవిస్తున్నాడు. ఈ ఆర్టిఫిషియల్ భాగస్వామ్యం అతనికి అసలైన మానవ సంబంధాల కన్నా ఎక్కువ సుఖాన్ని ఇస్తోంది. కారణం? ఏఐ ఎప్పుడూ తనను జడ్జ్ చేయదు, తిరస్కరించదు, నెగటివ్‌గా స్పందించదు. -అధిక డిజిటల్ అడిక్షన్.. ప్రమాదంలో పిల్లలు..! డాక్టర్ గౌతమి నాగభైరవ చెబుతున్న ఘటనల ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా 12 ఏళ్ల చిన్నారులు ఏఐతో భావోద్వేగ బంధాలు ఏర్పరచుకొని.. అనుచితమైన కంటెంట్‌ను యాక్సెస్ చేస్తున్నారు. మరికొందరు టీనేజ్ యువతులు తల్లిదండ్రుల నియంత్రణను తిరస్కరిస్తూ, సెక్సువల్ ఓరియెంటేషన్‌పై అయోమయంలో పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఏఐతో గైడెన్స్ తీసుకుంటూ.. కోలీగ్‌లపై శారీరక ఆకర్షణ పెంచుకొని తమ వ్యక్తిత్వాన్ని మార్చుకుం టున్నారు. వర్చువల్ గర్ల్‌ఫ్రెండ్/బాయ్‌ఫ్రెండ్ యాప్‌లు తీసుకొచ్చాయి. ఇవి 60 లక్షల యాక్టివ్ యూజర్లను కలిగి ఉండటం.. దీని విస్తృత వ్యాప్తిని సూచిస్తోంది. ఈ యాప్‌లు ప్రేమ, ఫ్లర్టింగ్, ఎమోషనల్ అటాచ్‌మెంట్‌ను డిమాండ్ పై అందిస్తున్నాయి. డిజిటల్ డిపెండెన్స్‌కు కారణాలేంటి? ఒంటరితనం, మానవ సంబంధాల్లో నిరాశ, సోషల్ ఇంటరాక్షన్ లోపం, తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడి, ఎవరూ జడ్జ్ చేయకూడదనే కోరిక, ఏఐ ద్వారా సత్వర స్పందనలు కారణంగా చెబుతున్నారు. ఎమోషనల్ బంధాలు: నిజ జీవితానికి భిన్నం డాక్టర్ ఆర్తి ష్రాఫ్ చెప్పినట్లు.. ఏఐ ఎప్పుడూ సానుకూలంగా స్పందిస్తుంది. కానీ మనుషుల మధ్య సంబంధాలు అలా ఉండవు. విభేదాలు, అభిప్రాయాల తేడాలు సహజం. అలాగే.. ఏఐకి శారీరక స్పర్శ తెలియదు. భావోద్వేగ హార్మోన్ల విడుదల కోసం మానవ సంపర్కం అవసరం. అది ఏ టెక్నాలజీ భర్తీ చేయలేని విషయం. పిల్లల భవిష్యత్‌ను కాపాడాలంటే..? తల్లిదండ్రుల పర్యవేక్షణ పెంచాలి. స్క్రీన్ టైమ్‌ను పరిమితం చేయాలి. డిజిటల్ డిపెండెన్స్ గురించి అవగాహన కల్పించాలి. మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అవసరమైతే థెరపి, కౌన్సిలింగ్‌కు వెళ్లాలి ఏఐ చాట్‌బాట్‌లు తెలివైన సహాయకులు, కానీ మానవ సంబంధాలకు ప్రత్యామ్నాయం కావు. మానవ మనస్సు, హృదయం.. సాంకేతికతకంటే విశాలమైనవి. భావోద్వేగాల పంచుకోవడానికీ, ప్రేమించే హక్కు కోసం కూడా నిజమైన సంబంధాలు అవసరం. యువత ఈ విషయం తెలుసుకోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం ఈ విషయాన్ని బలంగా గుర్తించి, చర్యలు తీసుకోవాల్సిన సమయం ఇదే!

## టైర్ పంక్చర్ స్కామ్.. రూ.8 వేలు నష్టపోయిన వ్యక్తి, ఎలాగో తెలుసా..




**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా ఎప్పుడైనా బైక్ పంక్చర్ జరిగితే మామూలుగా రూ.100 నుంచి రూ.200 ఖర్చవుతుంది. కానీ ఓ వ్యక్తి మాత్రం పంక్చర్ కారణంగా ఏకంగా రూ.8,000 నష్టపోయాడు. అదేంటీ అంత రేటా అంటే. అది పంక్చర్ స్కామ్ అని తేలింది. అసలు ఏం జరిగిందో ఓసారి తెలుసుకుందాం పదండి. ఒకరోజు గురుగ్రాంలో ప్రణయ్ కపూర్ అనే వ్యక్తి తన కారు డ్రైవ్ చేస్తుండగా డాష్‌బోర్డ్‌పై టైర్ ప్రెజర్ వార్నింగ్ లైట్ వెలిగింది. వెంటనే దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌కు వెళ్లి టైర్ చెక్ చేయించేందుకు ఇచ్చాడు.

అక్కడ ఉన్న టైర్ షాప్ అతను దాన్ని చూసి, సార్ పంక్చర్ అయ్యిందని, టైర్ తీసి చెక్ చేయాలన్నాడు. టైర్‌ను జాక్ మీద ఎత్తి, ఓ స్ప్రే బాటిల్‌తో సోపు నీళ్లు చల్లి బ్రష్‌తో రుద్ది ఒక స్క్రూ బయటకి తీసి చూపించాడు. ఆ తర్వాత మీ టైరుకు నాలుగు పంక్చర్లు అయ్యాయని వెల్లడించాడు. ఒక్కో పంక్చర్‌కు మష్రూమ్ ప్యాచ్ వేయాలి. ఒక్కో దానికి రూ.300, మొత్తం రూ.1,200 అవుతుందన్నాడు.

ప్రణయ్‌కి ఎక్కడో అనుమానం వచ్చింది. వెంటనే అక్కడ రిపేర్ చేయించకుండా, ఓ ప్రొఫెషనల్ టైర్ షాప్‌కి తీసుకెళ్లాడు. అక్కడ టెక్నీషియన్ చెక్ చేసి ఒక్క పంక్చర్ మాత్రమే ఉందని చెప్పాడు. మిగతా మూడు కూడా ఎక్కడో చెక్కినట్టున్నాయని వెల్లడించాడు. అవన్నీ కూడా ఓ టూల్ ద్వారా పంక్చర్ చేసినట్లుగా ఉన్నాయన్నాడు. ఆ క్రమంలో ఓ చిన్న టూల్ చూపించాడు. అదే వాళ్లు స్కామ్ చేసే సమయంలో ఉపయోగించే టూల్ అని పేర్కొన్నాడు. టైర్ చెక్ చేస్తున్నట్టుగా నటిస్తూ, ఆ టూల్‌తో కొత్త పంక్చర్లు చేస్తారని వెల్లడించాడు.

తెలుసుకున్న తర్వాత..అప్పటికే టైర్ పూర్తిగా డ్యామేజ్ కావడంతో కొత్త టైర్ వేసుకోవాల్సి వచ్చిందని ప్రణయ్ చెప్పాడు. అందుకోసం రూ. 8,000 వేలు ఖర్చు అయ్యిందని దీని గురించి ప్రణయ్ ఇన్‌స్టాగ్రామ్‌లో తన అనుభవాన్ని షేర్ చేస్తూ ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఈ స్కాం గురించి తెలుసుకున్న తర్వాత మీరు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. పెట్రోల్ పంప్ టైర్ షాప్‌లలో పంక్చర్ రిపేర్ చేయించే

## పద్మనాభస్వామి గుడిలో ‘బీ’ గదిని తెరవండి.. డిమాండ్ చేసిన ప్రభుత్వ ప్రతినిధి



**తిరువనంతపురం-నవభూమి:** కేరళ రాజధాని తిరువనంతపురం లో ఉన్న శ్రీ పద్మనాభస్వామి ఆలయం)లోని నేలమాలిగకు చెందిన ‘బీ’ గదిని తెరవాలని డిమాండ్ వచ్చింది. గురువారం జరిగిన టెంపుల్ అడ్వైజరీ కమిటీ, టెంపుల్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ మీటింగ్‌లో ఈ అంశంపై చర్చ జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ కమిటీ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఎం వేలప్పన్ నాయర్ ఆ మీటింగ్‌లో మాట్లాడారు. నేలమాలిగలోని ‘బీగదిని తెరువాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ మిగితా సభ్యులు ఎవరూ ఆ ప్రతిపాదనకు స్పందించలేదు. నేలమాలిగల విషయంలో కీలక నిర్ణయం తీసుకునే ఆలయ ప్రధాన అర్చకుడు గురువారం జరిగిన సమావేశానికి హాజరుకాలేదు. ఆలయం నైరుతీ దిక్కున్న ఏ, బీ గదులు ఉన్నాయి. ఓ గది ఉత్తరం దిక్కుకు, ఓ గది దక్షిణ దిక్కుకు ఉంటాయి. ఆలయంలోని శ్రీ పద్మనాభస్వామి వారి శిరస్సు ప్రాంతంలో ఆ గదులు ఉన్నాయి. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. జూన్ 2011లో నేలమాలిగలోని ఏ గదిని తెరిచారు. ఆ గదిలో ఉన్న సంపదను ఇన్వెంటరీలో ఎక్కించారు. అయితే బీ గది తెరిచే అంశంలో తీవ్ర అభ్యంతరాలు గతంలో వ్యక్తం అయ్యాయి.

ఆ గదిని ఓపెన్ చేసే నిర్ణయం టెంపుల్ అడ్మినిస్ట్రేటివ్, అడ్వైజరీ

## మొన్న 3 గంటల్లో ముంచేస్తే.. ఇప్పుడు గంటలో ముంచేసింది



**హైదరాబాద్-నవభూమి:** క్లౌడ్ బరస్ట్.. అదేనండి మేఘ విస్ఫోటనం. ఓ పెద్ద మేఘం విరిగి.. వర్షంగా మారి ఒక నగరం మీద తన ఆగ్రహాన్ని చూపిస్తే ఎలా ఉంటుంది? గురువారం రాత్రి హైదరాబాద్ మహానగర జీవులకు ఇది బాగా అర్థమైంది. మూడు నాలుగు రోజుల క్రితం మూడు గంటల పాటు ధాటిగా కురిసిన వానకు హైదరాబాద్ మహానగరం ఆగమాగం అయితే.. ఈసారి అంతకు మించి అన్నట్లుగా గంటలోనే కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ మహనగరం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. శ్రావణ శుక్రవారం.. అందునా రెండో శుక్రవారం అంటే.. వరలక్ష్మీవ్రతాన్ని గ్రాండ్ గా చేసుకునే రోజు. దీనికి ఒక రోజు ముందు వీధులన్నీ కోలాహలంగా ఉంటాయి. పెద్ద ఎత్తున షాకింగ్ తో రోడ్లు కిక్కిరిసి ఉంటాయి. హైదరాబాద్ మహానగరం గురించి చెప్పాల్సిన అవసరమే ఉండదు. అలాంటి మహానగరంలో సరిగ్గా సాయంత్రం ఆరున్నర - ఏడు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విరుచుకుపడిన వానతో హైదరాబాద్ మహానగరం ఉక్కిరిబిక్కిరి కావటమే కాదు.. వర్షపు తీవ్రతతో ఆగమాగైంది. దీనికి మూడు నాలుగు రోజుల క్రితమే మూడు గంటల్లో హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైతే.. అందుకు భిన్నంగా గురువారం రాత్రి గంటలోనే పన్నెండు సెంటీమీటర్లకు పైనే నమోదైన వర్షపాతంతో మహానగరం చిగురుటాకులా వణికిపోయింది. హైదరాబాద్ లో అత్యధికంగా ఖాజాగూడ (గచ్చిబౌలికి దగ్గరగా ఉండే ప్రాంతం) 13.15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా.. చాలా ప్రాంతాల్లో పదకొండు సెంటీమీటర్ల వరకు వర్షం నమోదైంది. అమీర్ పేట ఎల్లారెడ్డి గూడ.. యూసఫ్ గూడ శ్రీక్రిష్ణ నగర్ లో వరద పోటెత్తటమే కాదు.. భుజాల్లోతున నీరు ప్రవహించిన వైనంతో స్థానికులు హడలిపోయారు. పలు నాలాలు ఓవర్ ఫ్లో కాగా.. రోడ్లు మొత్తం వరదనీరు ముంచెత్తింది. మొత్తంగా వాహనదారులు ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో.. లక్షలాది మంది తీవ్ర అవస్థలకు గురయ్యారు. సాయంత్రం ఇంటికి బయలుదేరిన చాలామంది తాము తమ గమ్యస్థానాల్ని చేరుకునేందుకు అయ్యే సమయానికి రెండు రెట్ల అధిక సమయాన్ని రోడ్ల మీద వెచ్చించాల్సి వచ్చింది. పొంగిపొర్లిన నాలాలతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అనూహ్య రీతిలో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా హైదరాబాద్ మహానగర ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. పలు చెట్లు కూలిపోగా.. పలు వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున అపార్టుమెంట్ల సెల్లార్లలోకి వర్షపునీరు చేరి.. తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. మొత్తంగా గురువారం గంట పాటు కురిసిన వానను.. హైదరాబాద్ మహానగర జీవి మర్చిపోలేని చేదు



## సకల సంపత్కర వ్రతం

సృష్టిలో ఉన్న ఐశ్వర్యాలన్నీ లక్ష్మీ స్వరూపాలే. అవి అనంతాలు. ఆమె కృప కలిగినవారికి మానసిక, భౌతిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు పుష్కలంగా లభిస్తుంది. సద్గుణాలు మానసికమైనవైతే, సంపదలు భౌతికమైనవి. పరాశక్తిని శ్రీమహాలక్ష్మిగా ఆరాధించి... ఆమె అనుగ్రహంతో లౌకిక, పారలౌకిక ప్రయోజనాలు ఎలా సాధించుకోవాలో మంత్రశాస్త్రాలు, వివిధ గ్రంథాలు విస్తారంగా తెలియజేశాయి. ఆ తల్లిని శ్రావణమాసంలో 'వరలక్ష్మీ దేవి'గా పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని 'వరలక్ష్మీ శుక్రవారం' అంటారు. ఈ రోజున వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఆచరిస్తారు. జగత్తులోని సకల ప్రాణులకు బతుకుతెరువు కల్పించేది శ్రీమహాలక్ష్మి. సకల సంపదలకు ఆమె అధిష్ఠాన దేవత. శ్రీహరికి ఆమె ప్రాణసమానురాలు. ఆమెను హృదయంలో ప్రతిష్ఠించుకున్నాడు. సస్య స్వరూపిణి అయిన ధాన్యలక్ష్మిగా, వైకుంఠంలో స్వర్గలక్ష్మిగా, గృహాలలో గృహలక్ష్మిగా, అలాగే జితేంద్రియగా, శాంతస్వరూపిణిగా, అరిషడ్వర్గాలనుంచి విముక్తి కలిగించే జ్ఞానప్రదాయినిగా ఆమెను పురాణాలు కీర్తించాయి. అయితే... అష్టైశ్వర్యాల కోసం అష్ట లక్ష్మీ రూపాలలోనే ఆమెను ఎక్కువగా భావన చేయడం, పూజించడం పరిపాటి. కాగా... 'సిద్ధలక్ష్మి, మోక్షలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతి, శ్రీలక్ష్మి, వరలక్ష్మి' అంటూ ఆరు రూపాలలో ఆమెను 'శ్రీసూక్తం' వర్ణించింది. సమస్త ఐశ్వర్యాలను, జయాన్ని, జ్ఞానాన్ని, ఐహిక-ఆముష్మిక సంపదలను వర్షించేది కాబట్టే ఆమెను వరలక్ష్మిగా ఆరాధిస్తున్నాం..



# రాఖీ బంధన్: ప్రేమ, రక్షణ, బంధుత్వానికి చిహ్నం



భారతీయ సాంప్రదాయాలలో పండుగలు కేవలం ఆనందోత్సవాలే కాదు, జీవన విలువలను, మానవ సంబంధాలను, సమాజంలోని ఐక్యతను ప్రతిబింబించే పవిత్ర సందర్భాలు. అలాంటి మహత్తర పర్వదినాలలో లిలిశ్రావణ పౌర్ణమిలిలి ఒకటి. హిందూ చాంద్రమాన క్యాలెండర్‌లో శ్రావణ మాసపు పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజు ఉత్తర భారతదేశంలో లిలి"రాఖీ బంధన్"లిలి లేదా "రక్షా బంధన్" పేరుతో ప్రసిద్ధి చెందింది. రాఖీ బంధన్ పండుగలో చెల్లెలు తన అన్నకు రాఖీ కడుతుంది. ఇది కేవలం ఓ దారంతో కట్టే కంకణం కాదు, అది పరస్పర రక్షణకు, స్నేహానికి, అనుబంధానికి ప్రతీక. ఈ పండుగ ద్వారా అన్న చెల్లెలి బంధం మరింత గాఢం అవుతుంది.

రక్షా బంధన్ పండుగకు మూలాలు పురాణకాలం వరకు వెళ్తాయి. భవిష్య పురాణం, విష్ణు పురాణం, మహాభారతంలో రక్షా బంధనానికి సంబంధించిన కథలు ఉన్నాయి.

లి లిలిఇంద్ర-శచీ కథ:లిలి భవిష్య పురాణంలో దేవాసుర సంగ్రామం సందర్భంగా, ఇంద్రుడు శత్రువులను ఓడించలేక తడబడుతాడు. అప్పుడు ఇంద్రాణి (శచీ దేవి) ఒక పవిత్ర రక్షా సూత్రాన్ని కట్టి, భగవంతుని ఆశీర్వాదంతో ఇంద్రుడు విజయాన్ని సాధించాడని కథ.

-కృష్ణద్రౌపది బంధం:లిలి మహాభారతంలో, శిశుపాలవధ అనంతరం కృష్ణుడి చేతికి గాయం అవుతుంది. ద్రౌపది తన చీర చింపి కృష్ణుడి చేతికి కడుతుంది. ఆ బంధం వల్లే వాస్త్రహరణ సమయంలో కృష్ణుడు ద్రౌపదిని రక్షించాడని విశ్వాసం.

-అలెగ్జాండర్‌పోరస్ ఘటన:లిలి చారిత్రకంగా, అలెగ్జాండర్ భార్య రోక్సానా భారత రాజు పోరస్‌కు రాఖీ కట్టి, యుద్ధంలో అలెగ్జాండర్‌ను చంపవద్దని కోరిందని ఒక వాదన ఉంది.

ఈ ఉదాహరణలు రాఖీ బంధనాన్ని కేవలం కుటుంబ పరిధిలోనే కాకుండా, శత్రుత్వాలను తగ్గించే శాంతి సంకేతంగా కూడా ప్రతిష్ఠించాయి.

**-సామాజిక ప్రాముఖ్యత**

రాఖీ బంధన్ పండుగ సారాంశం ు పరస్పర రక్షణ. సాధారణంగా చెల్లెలు రాఖీ కట్టి అన్న రక్షణ పొందుతుంది. కానీ ఆధునిక కాలంలో ఈ బంధం విస్తరించి, స్నేహితులు, బంధువులు, పొరుగువారు, ఇంతవరకు సమాజంలో ఉన్న వేరే మత, వర్గాలవారికీ రాఖీ కడతారు.

సామాజిక ఐక్యత:లిలి పండుగ మత, జాతి, ప్రాంత భేదాలకతీతంగా మానవ సంబంధాలను బలపరుస్తుంది.

మహిళా భద్రత సంకేతం: అన్న చెల్లెలి బంధం ద్వారా మహిళా రక్షణపై అవగాహన పెరుగుతుంది.

శాంతి, సౌహార్ద్రం:లిలి శత్రుత్వాలు, విభేదాలను తగ్గించి, సౌహార్ద్రాన్ని పెంచే పర్వదినం.

ప్రాంతీయ భేదాలు, ఆచారాలు

భారతదేశంలోని విభిన్న రాష్ట్రాల్లో ఈ పండుగకు భిన్న రూపాలు ఉన్నాయి.

-ఉత్తర భారతదేశం: రాఖీ బంధన్ ప్రధాన పండుగ. అన్న, తమ్ముడు, బావ మొదలైన వారికి రాఖీలు కడతారు.

-మహారాష్ట్ర: కోకన ప్రాంతంలో "నారియల్ పౌర్ణిమ"గా సముద్ర దేవుడికి కొబ్బరికాయలు సమర్పిస్తారు.

-దక్షిణ భారతదేశం: ఆవని అవిట్టం పేరుతో బ్రాహ్మణులు ఉపాకర్మం చేస్తారు.

-పశ్చిమ బెంగాల్, ఒడిశా: ఈ రోజున "ఝులన్ పూర్ణిమ" పండుగ జరుపుతారు.

ఆధునిక సందర్భం – సరిహద్దులు దాటి రాఖీ

ఈ పండుగ ఇప్పుడు జాతీయ సరిహద్దులను దాటి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఉదాహరణకు, లిలిముస్లిం మహిళలు హిందూ అన్నలకు క్రైస్తవులు హిందూ స్నేహితులకులిలి రాఖీ కడుతున్న ఉదంతాలు తరచుగా వస్తున్నాయి.

ఇటీవల, పాకిస్తానీ మహిళ ఖమర్ మొహ్సిన్ షేక్ 30 ఏళ్లుగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి రాఖీ కడుతున్న ఉదాహరణ, రాఖీ బంధం మత, దేశ సరిహద్దులను అధిగమించే శక్తి ఉందని చూపిస్తుంది.

**ఆర్థిక, సాంస్కృతిక ప్రభావం**

రాఖీ బంధన్ పండుగతో పండుగ మార్కెట్లు కిటకిటలాడుతాయి. రాఖీలు, బహుమతులు, మిఠాయిలు, వస్త్రాలు అమ్మకాలు పెరుగుతాయి. ఇది చిన్న, మధ్య తరహా వ్యాపారులకు మంచి ఆదాయం తీసుకొస్తుంది.

రాఖీ రూపకల్పన: సాంప్రదాయ రాఖీలతో పాటు డిజిటల్ రాఖీలు, కస్టమ్ డిజైన్లకు డిమాండ్ పెరుగుతోంది.

ఆన్‌లైన్ మార్కెట్:లిలి విదేశాల్లో ఉన్న సోదరులకు రాఖీ పంపడానికి ఈ-కామర్స్ వేదికలు పెద్దగా ఉపయోగపడుతున్నాయి.

ఇప్పటి సమాజంలో రాఖీ బంధన్ పండుగను కేవలం రక్షణ వాగ్దానం కాదని, పరస్పర గౌరవం, సమానత్వం, పరస్పర సహకారానికి ప్రతీకగా చూడాలి. అన్నచెల్లెలు పరస్పరం ఒకరికి ఒకరు అండగా నిలబడే సంకల్పం ఈ పండుగకు నూతన అర్థాన్ని ఇస్తోంది.

శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకునే రాఖీ బంధన్ పండుగ శతాబ్దాలుగా కొనసాగుతున్న బంధాల పండుగ. ఇది కుటుంబాల్లో ప్రేమ, విశ్వాసం, భద్రత, ఐక్యతను బలపరుస్తుంది. ఈ పండుగ మత, భాష, సరిహద్దు విభేదాలను అధిగమించి మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. రాఖీ కడే చేతి స్నేహసూచకం మాత్రమే కాదు, అది శాంతి, పరస్పర రక్షణ, గౌరవం, ఐక్యత అనే విలువలతో నిండిన పవిత్ర బంధం. కాలం మారినా, ఈ పండుగ అందించే సందేశం మాత్రం శాశ్వతమే ు లిలిమనిషి మనిషిని కాపాడాలి, మనిషి మనిషిని ప్రేమించాలి.

**- సహాయ మీడియా**



# శ్రావణ పౌర్ణమి రోజు వీటిని దానం చేయండి.. అనారోగ్యం, అప్పుల బాధ నుంచి విముక్తి!

హిందూ సంప్రదాయంలో పౌర్ణమి)కి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి చాలా విశేషమైనదిగా భావిస్తారు. ఈ రోజును జంధ్యాల పౌర్ణమి రాఖీ పౌర్ణమి అని కూడా అంటారు. ఈసారి ఆగస్టు 9వ తేదీన శ్రావణ పూర్ణిమ జరుపుకోనున్నారు. ఈరోజునే రక్షా బంధన్ (%=ఖఎంప్తుఖ దీఖఅన్తుఖఅ% 2025) పండుగ జరుపుకుంటారు. అంతే కాకుండా ఈ రోజున మహాశివుడు, శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవికి పూజలు చేయడం శుభప్రదమని నమ్ముతారు.

శ్రావణ పౌర్ణమి రోజు బెల్లం, ధాన్యం, పప్పులు, బియ్యం, గోధుమలు దానం చేయడం వల్ల పరమేశ్వరుడి అనుగ్రహం కలుగుతుందని నమ్ముతారు. పరమేశ్వరుడు కష్టాలను తొలగించి సిరిసంపదలు కలుగుతాయని విశ్వాసం. అలాగే ఈ శ్రావణ పూర్ణిమ రోజు శివాలయంలో దీపం వెలిగించడం లేదా దీపదానం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, అలాగే అప్పుల బాధ నుంచి విముక్తి లభిస్తుందని విశ్వాసం.

**లక్ష్మీదేవి పూజ, దుస్తులు దానం**

శ్రావణ పౌర్ణమి లేదా శ్రామణ పూర్ణిమ రోజు సాయంత్రం ఇంట్లో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల ఇంట్లో సుఖసంతోషాలు, సంపదలు కలుగుతాయి. అలాగే.. ఈ పవిత్రమైన రోజున వస్త్రదానం చేస్తే కూడా మంచి ఫలితాలు కలుగుతాయని భావిస్తారు. పేదవాళ్లకి, అవసరమైన వాళ్లకి రాఖీ పౌర్ణమి రోజు దుస్తులను దానం చేయడం వల్ల శుభ ఫలితాలు పొందుతారు. అలాగే సమస్యలు తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని నమ్మకం.

**బెల్లం, నల్ల నువ్వులు దానం**

శ్రావణ పౌర్ణమి రోజు బెల్లం దానం చేయడం వల్ల జీవితంలో సమస్యలు తొలగిపోతాయి. అలాగే నల్ల నువ్వులు దానం చేయడం కూడా చాలా మంచిది. నల్ల నువ్వుల దానం చేయడం వల్ల పితృ దోషాల నుంచి ఉపశమనం లభిస్తుందని నమ్మకం. అలాగే ఆర్థిక ఇబ్బందులు సైతం తొలగిపోతాయని భావిస్తారు. ఉదయాన్ని నిద్రలేచి స్నానం చేసి శుభ్రమైన దుస్తులు ధరించి ఆ తర్వాత నల్ల నువ్వులను దానం చేయాల్సి



ఉంటుంది.

**గురువుల ఆశీస్సులు, గోమాతకు సేవ**

ఈ శ్రావణ పౌర్ణమి రోజు గురువులు, తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకోవడం వల్ల లక్ష్మీ కటాక్షం కలుగుతుందని చెబుతారు. అలాగే ఈ రాఖీ పౌర్ణమి రోజు గోవుకు పచ్చగడ్డి తినిపించడం వల్ల కూడా విశేషమైన ఫలితాలు ఉంటాయని బలమైన విశ్వాసం.

# ఒంటరితనం వేధిస్తోందా



ఒక్కోసారి అనుకోని కారణాల వల్ల ఒంటరిగా ఉండాల్సి వస్తుంది. ఆ సమయంలో అనవసరమైన ఆలోచనలు వేధిస్తూ ఉంటాయి. అలాంటి సందర్భాల్లో కుంగిపోకుండా ఆనందంగా ఎలా గడపాలో తెలుసుకుందాం...

రోజూ కొద్దిసేపు ఇంటి పరిసరాల్లో వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల కొత్త స్నేహాలు ఏర్పడవచ్చు. మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది. వ్యాయామం, ధ్యానం లాంటివి కూడా ఉపకరిస్తాయి.

ఆత్మీయులకు ఫోన్ చేసి కొద్దిసేపు మాట్లాడడం వల్ల ఒంటరితనం అనే భావన కలుగదు. వీడియో కాల్ అయితే వెంటనే మనసు కుదుపడుతుంది.

ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండడం వల్ల ఒంటరిగా ఉన్నామనే ఆలోచన రాదు. ఇంటి పని, తోటపని లేదంటే ఆఫీసు పని ఇలా ఆసక్తి ఉన్నదానిమీద మనసు నిలిపితే ప్రయోజనకరంగా ఉంటుంది.


వంట చేయడం, సంగీతం వినడం, పుస్తకాలు చదవడం, కొత్త ప్రదేశాలను సందర్శించడం లాంటి వి అలవాటు చేసుకుంటే ఒంటరితనం వేధించదు.

ఒంటరితనాన్ని ఏకాంతంగా మార్చుకోవాలి. ఏకాంతంగా గడపడం వల్ల శక్తిని పుంజుకుని ఉత్సాహంగా ఉండగల్గుతారు.వీలైనప్పుడల్లా వృద్ధులకు, చిన్న పిల్లలకు అలాగే ఇతరులకు చేతనైన సహాయం చేస్తూ ఉంటే మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది.వ్యక్తిగత శ్రద్ధ, సమాజసేవ, ఇరుగు పొరుగు పిల్లలతో ఆడుకోవడం, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడం, సమకాలిక పరిస్థితుల్లో వస్తున్న మార్పులు తెలుసుకోవడం లాంటివి చేస్తూ సమాజంతోపాటు నడుస్తూ ఉంటే ఒంటరితనమనే భావన మాయమవుతుంది.

**ఒంటరితనం దూరం కావడానికి చిట్కాలు**

మనసు ఒంటరితనంలో మునిగితే జీవితం నిస్సారంగా అనిపిస్తుంది. కానీ కొన్ని చిన్న మార్పులతో ఆ భావనను తగ్గించుకోవచ్చు. మొదటగా, రోజువారీ జీవన శైలిలో వ్యాయామం, నడక, యోగా వంటి శారీరక చలనం చేర్చుకోండి. ఇది శరీరానికే కాదు, మనసుకూ ఉల్లాసాన్ని ఇస్తుంది. స్నేహితులు, బంధువులతో తరచుగా మాట్లాడటం, కలుసుకోవడం ద్వారా మానసిక అనుబంధం పెరుగుతుంది. హాబీలు అభివృద్ధి చేసుకోవడం పుస్తకాలు చదవడం, వంట చేయడం, చిత్రలేఖనం, సంగీతం వంటి పనులు ఒంటరితనాన్ని మరచిపిస్తాయి. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా కొత్త వ్యక్తులతో పరిచయం ఏర్పడి, జీవితం అర్థవంతమవుతుంది. డిజిటల్ యుగంలో, ఆన్‌లైన్ కమ్యూనిటీలు, క్లబ్‌లు ద్వారా కూడా అనుబంధం పొందవచ్చు. ముఖ్యంగా, తన భావాలను నిశ్శబ్దంగా మింగేసుకోకుండా, అవసరమైతే మానసిక నిపుణుల సలహా తీసుకోవాలి. ఈ విధంగా మనసుకు ఆహ్లాదం కలిగించే మార్గాలను అనుసరిస్తే, ఒంటరితనం దూరమవుతుంది.

# నిద్రాభంగంతో పార్కిన్సన్స్



నిద్రలో గొంతులోని కండరాలు రిలాక్స్ అవుతూ, శ్వాస మార్గానికి అడ్డుపడి, శ్వాస పీల్చుకోడానికి వీలుగా తరచూ నిద్ర మెలకువ అవుతూ ఉండే సమస్యే, అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా. ఈ అంతరాయం శరీరంలో ఆక్సిజన్ మోతాదులను తగ్గించి, మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. అయితే ఈ సమస్యకు పరిష్కారంగా సిపాప్ థెరపీ అందుబాటులోకొచ్చింది. మాస్క్ ద్వారా గాలి శ్వాసమార్గంలోకి ప్రవహిస్తూ, శ్వాసమార్గాన్ని తెరిచి ఉండే ఈ పరికరం వల్ల నిద్రాభంగం కలగకుండా కంటి నిండా నిద్రపోయే వీలుంటుంది. అయితే స్లీప్ ఆప్నియా సమస్యతో బాధపడేవారు, ఈ సమస్యను సకాలంలో గుర్తించలేక చికిత్సను ఆలస్యం చేస్తూ ఉంటారు. ఫలితంగా దీర్ఘ కాలంలో కేంద్ర నాడీ వ్యవస్థకు సంబంధించిన పార్కిన్సన్స్ రుగ్మత బారిన పడే ప్రమాదం ఉందని తాజా అధ్యయనాల్లో తేలింది. ఇందుకోసం పరిశోధక బృందం, స్లీప్ ఆప్నియాను కలిగిన ఉన్న 15 లక్షల మందికి చెందిన వైద్య నివేదికలను, ఆ సమస్య లేని వ్యక్తుల వైద్య నివేదికలతో సరిపోల్చినప్పుడు, స్లీప్ ఆప్నియాతో బాధపడుతూ సిపాప్ పరికరాన్ని ఉపయోగించని వ్యక్తులు అంతిమంగా పార్కిన్సన్స్ రుగ్మతకు గురవుతున్నట్టు తేలింది.

# క్షయ వల్ల పిల్లలు పుట్టరా?



క్షయవ్యాధితో దెబ్బ తినేది ఊపిరితిత్తులే కావచ్చు. కానీ, సత్వరమే చికిత్స తీసుకోకపోతే, ఆ బ్యాక్టీరియా రక్తం ద్వారా శరీరమంతా వ్యాపించి, మూత్రపిండాలు, గర్భసంచి, మెదడు కూడ దెబ్బ తినవచ్చు. వ్యాధి కారణంగా స్త్రీ, పురుషులు ఇద్దర్లోనూ సంతాన శక్తి తగ్గిపోవచ్చు. స్త్రీలల్లో క్షయ వ్యాధి గర్భసంచికి సోకినప్పుడు పిండం సరిగా ఏర్పడదు. మగవారిలో వీర్యకణం అండంలోకి ప్రవేశించేంత శక్తివంతంగా ఉండదు. ఈ వ్యాధి లక్షణాలు అంత త్వరగా బయటపడకపోయినా దాని ప్రభావం మాత్రం సంతానోత్పత్తి పైన పడుతుంది.

ఎంతో నిదానంగా వ్యాపించే ఈ వ్యాధితో స్త్రీలల్లో రుతుక్రమం తప్పడం, కలయిక సమయంలో నొప్పి కలగడం వంటి ఇబ్బందులు మొదలవుతాయి. మగవారిలో వీర్యకణాల కదలికలు తగ్గడం, హార్మోన్లు సరిగా విడుదల కాకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కొందరిలో మంట, దురద ఏర్పడి, అంగస్తంభనకు అంతరాయం ఏర్పడుతుంది.

ఒకసారి క్షయ వ్యాధి సోకిన చాలా మంది స్త్రీలు ఇక తల్లిని కాగలనో లేదోనని ఆందోళనపడుతుంటారు. కానీ, లక్షణాలు బయల్పడిన వెంటనే వైద్యులను కలిసి, సరైన చికిత్స తీసుకుంటే గర్భధారణ సాధ్యపడుతుంది. ప్రసవంతో క్షయవ్యాధి బిడ్డకు సంక్రమిస్తుందేమోనని భయపడి, కొందరు తల్లులు బిడ్డకు పాలివ్వడం మానేస్తారు. నిజానికి, క్షయ అనేది తల్లిపాల వల్ల కాదు, తల్లి శ్వాస వ ల్ల వస్తుంది. అందువల్ల ముఖానికి మాస్క్ వేసుకుని, నిస్సంకోచంగా బిడ్డకు పాలివ్వవచ్చు.

సాధారణంగా సరైన పోషకాహారం తీసుకోనివాళ్లు, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి క్షయ వ్యా?ధికి గురవుతుంటారు. అందువల్ల చికిత్స సమయంలో మందులే సమస్తం అనుకోకుండా, మద్యం, మాంసం, తీపి పదార్థాలు మానేసి, ఐరన్, విటమిన్- డి అధికంగా ఉండే ఆహార పదార్థాలు విరివిగా తీసుకోవాలి. సరైన పోషకాలు శరీరానికి అందకపోతే, మందులేవీ పనిచేయక శరీరం మరికొన్ని ఇతర ఇన్‌ఫెక్షన్ల బారిన పడవచ్చు. దానివల్ల వ్యాధి నుంచి పూర్తిగా కోలుకోడానికి మరింత సమయం పట్టవచ్చు.

# దిండు లేకుండా పడుకోవడమే మేలు..!



రాత్రిపూట తల కింద దిండు పెట్టుకోకుండా పడుకోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తీరుతాయని చెబుతున్నారు.

దిండు మీద తల పెట్టి నిద్రించడం వల్ల మెడపై ఒత్తిడి పెరుగుతుంది. మెడనొప్పి, మెడ పట్టేయడం లాంటివి ఎదురవుతూ ఉంటాయి. అదే దిండు లేకుండా పడుకుంటే మెడ సరైన స్థితిలో ఉండి విశ్రాంతి పొందుతుంది.

దిండు వేసుకోకుండా పడుకుంటే వెన్నెముక సరైన ఆకృతిలో ఉంటుంది. వీపు నొప్పి, నడుము నొప్పి తగ్గుతాయి.

దిండు లేకుండా పడుకోవడం వల్ల తల నుంచి పాదాల వరకూ రక్తప్రసరణ ఒక క్రమ పద్ధతిలో వేగంగా జరుగుతుంది. దీనివల్ల శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండె పని తీరు మెరుగుపడుతుంది.

దిండు వేసుకుని పడుకుంటే మఖభాగాలన్నీ రాపిడీకి గురై నుదుటి మీద చెంపలపై ముడుతలు వస్తాయి. మొటిమలు, గుల్లల సమస్య కూడా పెరుగుతుంది.

దిండు వల్ల కురుల సమస్యలు ఏర్పడతాయి. తలలో చుండ్రు పెరుగుతుంది. సమతలంగా లేని దిండు వేసుకోవడం వల్ల శిరోజాలకు రాపిడీ పెరిగి అవి చిక్కు పడడమే కాకుండా రాలిపోతాయి.

దిండు లేకుండా పడుకుంటే మానసిక ఒత్తిడి, అలసట తగ్గుతాయి. ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. ఉదయం లేవగానే ఉత్సాహంగా ఉంటుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
11
శనివారం
09 | ఆగస్టు | 2025






# స్టాక్ మార్కెట్ అప్‌డేట్..సెన్సెక్స్ 560 పాయింట్ల పతనం, నిఫ్టీ కూడా



**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లో నిన్న భారీ లాభాలను చూసిన ఇన్వెస్టర్లు శుక్రవారంభారీ నష్టాలను చవి చూస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌తో ట్రేడ్ చర్చలు జరపనని, టారిఫ్‌ల విషయంలో వివాదం పరిష్కారం అయ్యే వరకు వాణిజ్య ఒప్పందాలు ఉండవని చెప్పడంతో మార్కెట్‌లో నిరాశమొదలైంది.ట్రంప్ భారత ఎగుమతులపై 50% టారిఫ్‌లు విధించారు, ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ క్రమంలో ఉదయం 11 గంటల సమయంలో సెన్సెక్స్ 560 పాయింట్లు నష్టపోయి 80,063 పాయింట్లకు చేరింది. మరోవైపు నిఫ్టీ 50 కూడా 186.6 పాయింట్లు తగ్గిపోయి 24,409.55 పరిధిలో ఉంది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు.టాప్ లాసర్స్, గెయినర్స్ఇదే సమయంలో సెన్సెక్స్‌లో భారతి ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ వంటి స్టాక్స్ టాప్ నష్టాల కంపెనీల్లో ఉండగా, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా వంటి కంపెనీలు కాస్త పాజిటివ్‌గా ట్రేడ్ అవుతున్నాయి. సెక్టార్ల విషయానికొస్తే నిఫ్టీ రియల్టీ, మెటల్ సెక్టార్లు 1% కంటే ఎక్కువగా పడిపోయాయి. ఆటో, బ్యాంక్, ఎనర్జీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐటీ, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ వంటి సెక్టార్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. కానీ, నిఫ్టీ ఆయిల్, గ్యాస్, మీడియా సెక్టార్లు మాత్రం కొంచెం గ్రీన్‌లో ట్రేడ్ అవుతున్నాయి.

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్.. భారత టెక్స్‌టైల్ ఉత్పత్తుల దిగుమతులకు అమెరికా సంస్థల బ్రేక్



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా విధించిన సుంకాల ప్రభావం మొదలైంది. వాల్‌మార్ట్, అమెజాన్, టార్గెట్, గ్యాప్ వంటి ప్రముఖ అమెరికన్ రిటెయిలర్లు భారత్ నుంచి టెక్స్‌టైల్ దిగుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని అమెరికా సంస్థలు కొన్ని ఇప్పటికే భారతీయ ఎగుమతిదారులకు లేఖలు, ఈ-మెయిల్స్ ద్వారా తెలియజేసినట్టు సమాచారం.

సుంకాల ద్వారా పెరిగే అదనపు ఖర్చులు ఎగుమతిదారులే భరించాలని అమెరికా సంస్థలు కోరుతున్నట్టు సమాచారం. సుంకాల కారణంగా అమెరికా మార్కెట్‌లో భారతీయ టెక్స్‌టైల్ ఉత్పత్తుల ధరలు 30 నుంచి 35 శాతం మేర పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎగుమతులు 40 శాతం నుంచి 50 శాతం మేర పడిపోయే అవకాశం ఉందని సమాచారం.

వెల్‌స్పన్ లివింగ్, గోకుల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండో కౌంట్, ట్రైడెంట్ వంటి సంస్థలు తమ ఉత్పత్తుల్లో 40 శాతం నుంచి 70 శాతం వరకూ అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. ఇక, బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాల టెక్స్‌టైల్, అపారెల్ ఉత్పత్తులపై 20 శాతం సుంకం అమలవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా రిటెయిల్ సంస్థలు భారత్‌కు బదులు ఈ దేశాలవైపు మళ్లే అవకాశం ఉందని భారతీయ ఎక్స్‌పోర్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.భారత్‌లో తయారయ్యే దుస్తులు, టెక్స్‌టైల్ ఉత్పత్తుల్లో అత్యధికంగా 28 శాతం అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. గతేడాది ఈ ఎగుమతుల విలువ దాదాపు 36.31 బిలియన్ డాలర్లుగా ఉంది.రష్యా చమురు కొనుగోళ్లపై అభ్యంతరం చెబుతూ డొనాల్డ్ ట్రంప్ భారత ఉత్పత్తులపై తొలుత 25 శాతం సుంకం విధించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఇది అమల్లోకి వచ్చింది. బుధవారం మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 27 నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయన్నారు. అయితే, జాతీయ ప్రయోజనాలతో రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ ఇటీవల జరిగిన ఓ సభలో స్పష్టం చేశారు.

## బంగారం దూకుడు



**న్యూఢిల్లీ-నవభూమి:** పసిడి ధర మరోసారి రికార్డు సృష్టించింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి (24 కేరట్స్) బంగారం గురువారం రూ.3,600 పెరిగి సరికొత్త రికార్డు స్థాయి రూ.1,02,620కి చేరింది. కిలో వెండి ధరా రూ.1,500 లాభంతో రూ.1.14 లక్షలకు చేరింది. మరోవైపు ఫ్యూచర్స్ మార్కెట్లోనూ పసిడి ధర రికార్డు సృష్టించింది. అక్టోబరులో డెలివరీ ఇచ్చే 10 గ్రాములు మేలిమి బంగారం ధర ఎంసీఎక్స్‌లో గురువారం రూ.893 లాభంతో రూ.1,02,155 స్థాయికి దూసుకుపోయింది. హైదరాబాద్‌లోనూ పసిడి ధర రూ.320 లాభంతో రూ.1,02,550కు చేరింది. కిలో వెండి ధర మాత్రం రూ.1,000 పెరిగి రూ.1.27లక్షల వద్ద ముగిసింది. ట్రంప్ సుంకాల భయంతో చాలా మంది మదుపరులు సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడి కొనుగోళ్లకు దిగడం, డాలర్‌తో పడిపోతున్న రూపాయి మారకం రేటూ ఇందుకు దోహదం చేస్తున్నాయి.

## ఎల్ఐసీ లాభం రూ 10987 కోట్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో రూ.10, 987 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.10,461 కోట్లతో పోల్చితే లాభం 5% మాత్రమే పెరిగింది. ఇదే కాలంలో మొత్తం ఆదాయం రూ.2,10,910 కోట్ల నుంచి 2,22,864 కోట్లకు పెరిగింది. తొలి ప్రీమియం వసూళ్లు రూ.7,525 కోట్లుగాను, రెన్యువల్ ప్రీమియం వసూళ్లు రూ.59,885 కోట్లుగాను నమోదయ్యాయి. "మేం లాభదాయకత పెంచుకోవాలనుకుంటున్నాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లాభాల్లో రెండంకెల వృద్ధిని సాధించడం మా లక్ష్యం" అని ఎల్ఐసీ సీఈఓ ఆర్. దొరైస్వామి అన్నారు. తొలి ఏడాది ప్రీమియం ఆదాయంలో కంపెనీ మార్కెట్ వాటా 63.51 శాతంగా ఉందని, వ్యక్తిగత-గ్రూప్ వ్యాపారాల్లో తాము అగ్రస్థానం నిలబెట్టుకున్నామని ఆయన చెప్పారు.

## కొత్త వ్యాపారాలే చోదక శక్తులు

**న్యూఢిల్లీ-నవభూమి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వ్యాపార స్వరూపం మారిపోతోంది. ఇప్పటి వరకు పెట్రో కెమికల్స్, చమురు, గ్యాస్ ఉత్పత్తి, వాటి రిఫైనింగ్.. కంపెనీ వ్యాపారాలకు ప్రధాన ఆధారం. ముందు ముందు రిటైల్, డిజిటల్ సేవలు, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, కొత్త తరహా ఇంధన వ్యాపారాలు కంపెనీ అభివృద్ధికి ప్రధాన చోదక శక్తులు కానున్నాయి. తాజా వార్షిక నివేదికలో వాటాదారులను ఉద్దేశించిన రాసిన ముందు మాటలో ఆర్ఐఎల్ చైర్మన్ ముకేశ్ అంబానీ ఈ విషయం వెల్లడించారు. ఇదే సమయంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్ఐఎల్ డీప్ టెక్ కంపెనీగా రూపాంతరం చెందుతుందన్నారు. ఇందుకోసం దాదాపు వెయ్యి మందికి పైగా శాస్త్రవేత్తలు కృత్రిమ మేధ (ఏఐ), పునరుత్పాదక ఇంధన వనరులు, అధునాతన లోహాల అభివృద్ధి, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ కోసం పని చేస్తున్నట్టు వెల్లడించారు. వీరు అభివృద్ధి చేసిన ప్రతి టెక్నాలజీని ఆర్ఐఎల్‌కు చెందిన ప్రతి వ్యాపార విభాగంలో భాగం చేస్తామన్నారు. అంతర్జాతీయ టెలికాం రంగంలో ప్రధాన శక్తిగా ఎదిగేందుకు ఆర్ఐఎల్ అనుబంధ సంస్థ రిలయన్స్ జియో ఆరో తరం (6జీ) టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్టు అంబానీ కంపెనీ వార్షిక నివేదికలో వెల్లడించారు..

# ఎంట్రీ ఇచ్చి 3 రోజులే.. 67 శాతం లాభం.. ఈ స్టాక్ కొన్నవారి పంట పండిందిగా..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ డిపాజిటరీ కంపెనీ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) షేర్లు కాసులు కురిపిస్తున్నాయి. ఆగస్టు 6వ తేదీ బుధవారం రోజునే స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ స్టాక్ మదుపరులపై లాభాలు కురిపిస్తోంది. వరుసగా మూడో రోజూ భారీ లాభాల్లో ట్రేడవుతోంది. ఎన్ఎస్‌డీఎల్ ఐపీఓ ధర రూ.800గా ఉంది. కానీ, ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ.1324 వద్ద ట్రేడవుతోంది. అంటే ఐపీఓ ద్వారా షేర్లు దక్కించుకుని కొనసాగిన వారికి మూడు రోజుల్లోనే 67 శాతం మేర ప్రతి ఫలం అందిందని చెప్పవచ్చు. లక్ష రూపాయలు పెట్టి ఈ షేర్లు కొన్న వారికి మూడు రోజుల్లోనే ఆ విలువ రూ.1.67 లక్షలు దాటిందన్నమాట.రూ.4012 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఎన్ఎస్‌డీఎల్ పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. అయితే పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా షేర్లు జారీ చేశారు. ఈ ఐపీఓలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ కోటా 103 రెట్లు సబ్ స్క్రైబ్ అయింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 34 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో 7.76 రెట్లు ఓవర్ సబ్‌స్క్రిప్షన్ లభించింది. ఈ క్రమంలో ఆగస్టు 6వ తేదీన మార్కెట్లో ఈ స్టాక్ రూ.880 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. అంటే ఇష్యూ ధరతో పోలిస్తే 10 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. అదే రోజు మరింత పెరిగి రూ. 920 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. ఇక ఆగస్టు 7వ తేదీ ట్రేడింగ్ సెషన్‌లో ఈ స్టాక్ ఏకంగా 20 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్లో లాక్ అయింది.ఆగస్టు 8వ తేదీన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా టారిఫ్ భయాలతో మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. కానీ, ఎన్ఎస్‌డీఎల్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఇవాళ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 18 శాతానికి పైగా పెరిగి రూ.1339 వద్ద గరిష్ఠ స్థాయిని తాకాయి. దీంతో కంపెనీ మార్కెట్ వాల్యూ రూ.25 వేల కోట్ల మార్క్ దాటేసింది. ఇది క్యాపిటల్ మార్కెట్లో ఎన్ఎస్‌డీఎల్ సంస్థ స్థానాన్ని తెలియ జేస్తోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దేశంలో ఎన్ఎస్‌డీఎల్‌తో పాటు సీడీఎస్ఎల్ డిపాజిటరీ సేవలందిస్తోంది. దీంతో ఈ రంగంలో ఈ రెండు సంస్థలు గుత్తాధిపత్యంతో కొనసాగుతున్నాయి. 2017లో సీడీఎస్ఎల్ స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయిన సంగతి తెలిసిందే.దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 611 పాయింట్ల నష్టంతో 80,011 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. ఇక నిఫ్టీ 50 ఇండెక్స్ 190 పాయింట్లు కోల్పోయి 24,405 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. అదానీ ఎంటర్ ప్రైజెస్, భారతీ ఎయిర్ టెల్, శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ వంటి షేర్లు 3 శాతం మేర నష్టాల్లోకి జారుకున్నాయి. ఎన్‌టీపీసీ, టైటాన్ కంపెనీ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్ వంటి కొన్ని షేర్లు మాత్రమే స్వల్ప లాభాల్లో కొనసాగుతున్నాయి.

## గుడ్‌న్యూస్.. సడెన్‌గా లోన్ వడ్డీ రేట్లు తగ్గింపు.. ఇప్పటికే అమల్లోకి..!




**న్యూఢిల్లీ-నవభూమి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే అంతకుముందు వరుస సమీక్షల్లో వడ్డీ రేట్లను ఒక శాతం మేర తగ్గించగా.. ఇప్పుడు మాత్రం యథాతథంగానే ఉంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెపో రేటు 5.5 శాతంగానే ఉంది. సాధారణంగా ఆర్బీఐ వడ్డీ రేట్లను మార్చనప్పుడు.. బ్యాంకులు దీనికి పెద్దగా స్పందించవు. అంటే వడ్డీ రేట్లలో పెద్దగా మార్పులు చేయవు. కానీ ఇక్కడ మాత్రం సీన్ రివర్స్ అయింది. ఆర్బీఐ రెపో రేటును తగ్గించకపోయినప్పటికీ.. దిగ్గజ ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు గుడ్‌న్యూస్ చెప్పింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్ట్ లెండింగ్ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీనినే రుణ ఆధారిత వడ్డీ రేటు అంటారు. ఆగస్ట్ 7 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.అంటే ఇప్పుడు ఎంసీఎల్ఆర్‌కు లింక్ అయి ఉన్న లోన్ వడ్డీ రేట్లు తగ్గుతాయన్న మాట. ఎంసీఎల్ఆర్ అనేది కనీస వడ్డీ రేటుగా చెప్పొచ్చు. అన్ని బ్యాంకులకు ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ దీనిని తీసుకొచ్చింది. అంటే ఇంత కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు వీలుండదన్నమాట. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తాజాగా 5 బేసిస్ పాయింట్ల వరకు ఎంసీఎల్ఆర్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఎంపిక చేసిన టెన్యూర్లకు వర్తిస్తుంది. ఈ వడ్డీ రేట్లను సవరించిన తర్వాత బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేట్లు 8.55 శాతం నుంచి 8.75 శాతం వరకు ఉన్నాయి. అంతకుముందు ఇది 8.60 శాతం నుంచి 8.80 శాతంగా ఉండేవి.ఓవర్‌నైట్, ఒక నెల ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గగా 8.60 శాతం నుంచి ఇది 8.55 శాతానికి దిగొచ్చింది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతం నుంచి 8.60 శాతానికి చేరింది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం నుంచి 8.70 శాతానికి పడిపోయింది. ఏడాది ఎంసీఎల్ఆర్ ఇదే సమయంలో 9.05 శాతం నుంచి 8.75 శాతానికి చేరింది. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం వద్దే స్థిరంగా ఉంది. 3 సంవత్సరాల వ్యవధి ఎంసీఎల్ఆర్ చూస్తే 8.80 శాతం నుంచి 8.75 శాతానికి చేరింది. హెచ్‌డీఎఫ్‌సీ హోం లోన్ వడ్డీ రేట్లు.. రెపో రేటుకు అనుసంధానమై ఉంటాయి. ఇది టెన్యూర్లు బట్టి మారుతుంది. ఇక వేతన జీవులకు, వ్యాపారులకు స్పెషల్ హోం లోన్ వడ్డీ రేట్లు కనీసం 7.90 శాతం నుంచి గరిష్ఠంగా 13.20 శాతంగా ఉంది. ఇది కూడా ఆగస్ట్ 7 నుంచే అమల్లోకి వచ్చింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బేస్ రేటు విషయానికి వస్తే ఇది 9.35 శాతంగా ఉంది.

## ట్రంప్ సుంకాలతో ఆగమాగం




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా సుంకాల పోటుతో దేశీయ పరిశ్రమ గగ్గోలు పెడుతోంది. ఈ దెబ్బతో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే రొయ్య లు, దుస్తులు, ఆర్గానిక్ కెమికల్స్, మెషినరీ, మెకానికల్ అప్లయెన్సెస్, రత్నాభరణాల ఎగుమతులు 50 నుంచి 70 శాతం తగ్గిపోయే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జీటీఆర్ఐ) అనే మేధో సంస్థ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో తెలిపింది. చైనా, వియత్నాం, బ్రెజిల్ దేశాలతో పోల్చితే భారత్ మాత్రమే అధికంగా నష్టపోనుందని పేర్కొంది. రొయ్యలు, ఆర్గానిక్ కెమికల్స్, కార్పెట్స్, అల్లిన వస్త్రాలు (నిట్టెడ్ అండ్ వోవెన్ అపారెల్స్), వజ్రాలు, బంగారు ఆభరణాలు, ఫర్నీచర్ వంటి ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు 50-70 శాతం వరకు తగ్గిపోయే అవకాశం ఉందని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ తెలిపారు. కాగా స్టీల్, అల్యూమినియం, కాపర్, ఆటో విడి భాగాల ఎగుమతులు 30 నుంచి 50 శాతం తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఫార్మా, స్మార్ట్‌ఫోన్స్, పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులపై సుంకాల ప్రభావం చాలా తక్కువ ఉండనుందని శ్రీవాత్సవ పేర్కొన్నారు. వస్త్ర పరిశ్రమ మాత్రం ట్రంప్ తాజా సుంకాలను జీర్ణించుకోలేక పోతోంది. మన వస్త్ర ఎగుమతులపై ట్రంప్ సుంకాలను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచేశారు. ఇది ఎగుమతులపై ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పై అధికంగా ఆధారపడిన ఎంఎసఎంఈ సంస్థలకు చావు దెబ్బ అని ఈ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే ఏపీఈసీ చైర్మన్ సుధీర్ సెక్రీ తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే ఆర్థికంగా పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. మన దుస్తుల ఎగుమతిలో అమెరికాకు 33 శాతం వాటా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలపై దేశీయ రత్నాభరణాల పరిశ్రమ కూడా తీవ్ర ఆందోళనలో ఉంది. ఈ పరిస్థితుల నుంచి బయట పడేందుకు విధానపరమైన సంస్కరణల ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది. ఇదే సమయంలో అమెరికాకు ప్రత్యామ్నాయ మార్కెట్ల అన్వేషణపైనా దృష్టి పెట్టాలని కోరింది. మన రత్నాభరణాలు, వజ్రాలు, వజ్రాభరణాల ఎగుమతులపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు కొనసాగితే అమెరికా మార్కెట్ మనకు శాశ్వతంగా మూసుకుపోయినట్టేనని పరిశ్రమ వర్గాలు భయపడుతున్నాయి.

ట్రంప్ సుంకాలపై ఆటోమొబైల్ విడి భాగాల తయారీ కంపెనీలూ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యామ్నాయ మార్కెట్లు వెతుక్కోవడం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమని ఈ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే ఏపీఎంఏ జాతీయ అధ్యక్షురాలు శ్రద్ధా సూరి మార్వా తెలిపారు.ప్రస్తుత పరిస్థితి నుంచి పరిశ్రమ వర్గాలను ఆదుకునేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా పెద్ద సంఖ్య లో ఉద్యోగాలు కల్పిస్తున్న ఎగుమతి ఆధారిత వస్త్ర, తోలు ఉత్పత్తులు, రత్నాభరణాలు, ఆటో మొబైల్ విడి భాగాలు, రసాయన కంపెనీల కోసం ప్రత్యేక రాయితీలు కల్పించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. సుంకాల విషయంలో ట్రంప్ చాలా తెలివిగానే వ్యవహరిస్తున్నారు. భారత వస్తు దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. ఫార్మా, ఐటీ సేవలను మాత్రం మినహాయించారు.

## ట్రంప్ దెబ్బకు చేతులెత్తేసిన అమెజాన్, వాల్‌మార్ట్..
# భారత్ వస్తువుల కొనుగోళ్లు బంద్..!




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50శాతం సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం ఇప్పుడు వ్యాపార వర్గాల్లో గందరగోళానికి దారి తీసింది. ఈ సుంకాల భారాన్ని ఎగుమతిదారులు చెల్లించాలా లేక దిగుమతి సంస్థలు భరించాలా అనే విషయంపై అయోమయం నెలకొంది. ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల్లో అమెరికా రిటైల్ వ్యాపార సంస్థలు అప్రమత్తమయ్యాయి. ప్రస్తుతానికి భారత్ నుంచి ఎలాంటి వస్తువులను దిగుమతి చేసుకోకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. భారత్ స్టాక్ దిగుమతులు నిలిపివేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు సదరు ఎగుమతి సంస్థలకు ఇ-మెయిల్స్ ద్వారా తెలియజేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా సంస్థలు కథనాలు వెల్లడించాయి.తదుపరి నోటీసులు అందించే వరకు దుస్తులు, ఫ్యాషన్ ఉత్పత్తుల ఎగుమతులు ఆపేయాలని కోరుతూ అమెరికా వాణిజ్య సంస్థలు భారత టోకు వర్తకులకు ఇ-మెయిల్స్, లెటర్స్ పంపినట్లు మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా అమెజాన్, వాల్ మార్ట్, టార్గెన్, గ్యాప్ వంటి కంపెనీలు భారత వర్తకులకు సందేశాలు పంపించినట్లు సమాచారం. సుంకాల పెంపుతో భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై పడే అదనపు భారాన్ని భరించేందుకు కొనుగోలుదారులు సిద్ధంగా లేరనే కారణంతోనే అక్కడి కంపెనీలు ఈ మేరకు స్టాక్ నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదనపు ఖర్చులను ఎగుమతిదారులే భరించాలని ఆయా కంపెనీలు డిమాండ్ చేస్తున్నాయట.ట్రంప్ విధించిన సుంకాలతో అగ్రరాజ్యంలో భారత ఉత్పత్తుల ధరలు సుమారు 30-35 శాతం మేర పెరుగుతాయని అంచనాలున్నాయి. దీంతో కొనుగోళ్లు ఆగిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతులు 40-50 శాతం వరకు పడిపోతాయని వస్త్ర పరిశ్రమ అంచనా వేస్తోంది. ఫలితంగా ఆయా రంగాలు 4-5 బిలియన్ డాలర్ల మేర నష్టపోవచ్చని పేర్కొంది. భారత్‌లో గోకల్ దాస్ ఎక్స్‌పోర్ట్స్, వెల్‌స్పన్ లివింగ్, ఇండో కౌంట్, ట్రైడెంట్ వంటి టెక్స్ టైల్ ఎగుమతి సంస్థలు తమ విక్రయాల్లో 40 శాతం నుంచి 70 శాతం వరకు అమెరికాకే పంపుతున్నాయి. ఇప్పుడు సుంకాల పెంపుతో ఆర్డర్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.భారతీయ దుస్తులు, ఫ్యాషన్ ఉత్పత్తులకు ఇప్పటి వరకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2024-25 ఆర్థిక ఏడాదిలో 36.61 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఇందులో 28 శాతం అమెరికాకే చేరడం గమనార్హం. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలపై ప్రస్తుతం 20 శాతం లోపే టారిఫ్‌లు ఉన్న కారణంగా అమెరికా కంపెనీలు ఆయా ఉత్పత్తులను తక్కువ ధరకు ఇచ్చే దేశాల నుంచే కొనవచ్చు. దీంతో మన దేశ వస్తువులు, ఉత్పత్తులకు గిరాకీ ఒక్కసారిగా పడిపోనుంది.

# భారత్‌పై ట్రంప్ టారిఫ్‌ల యుద్ధం వెనుక అసలు కారణాలివే..?



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై టారిఫ్ వార్ ప్రకటించారు. ముందుగా 25 శాతం సుంకాలను ప్రకటించిన ట్రంప్.. ఆ తర్వాత మరో 25 శాతం సుంకాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లు 50 శాతానికి చేరాయి. ప్రతీకార సుంకాలు విధించాలని చూస్తే.. మళ్లీ టారిఫ్‌లు పెంచుతామని మోదీ సర్కారును ట్రంప్ హెచ్చరించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతోనే ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే ఇది అసలు కారణం కాదని.. ఇతర కారణాలేవో ఉన్నాయనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఆయిల్ కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి.. భారత్‌ను టార్గెట్ చేయడం వెనుక ఇతర కారణాలు చాలానే ఉన్నాయని తెలుస్తోంది. ఆ కారణాలు ఏంటో ఓ అంచనాకు వచ్చే ప్రయత్నం చేద్దాం..ఉక్రెయిన్‌పై యుద్ధం చేయకుండా రష్యాను ఆర్థిక ఆంక్షలతో కట్టడి చేయాలని అమెరికా భావిస్తోంది. కానీ భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు నిధులు లభిస్తున్నాయని, ఈ యుద్ధానికి భారత్ సహకరిస్తోందనేది అగ్రరాజ్యం వాదన. అయితే నాటో సభ్యదేశమైన టర్కీ.. 2024లో 40 బిలియన్ డాలర్లకుగాపైగా విలువైన రష్యన్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. అమెరికాతో అత్యంత సన్నిహితంగా మెలిగే యూరోపియన్ యూనియన్.. సైతం రష్యా నుంచి గ్యాస్ సహా 33 బిలియన్ డాలర్ల విలువైన రష్యన్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. రష్యాకు అతిపెద్ద క్రూడ్ ఆయిల్ దిగుమతిదారుగా ఉన్న చైనాకు.. ట్రంప్ సర్కారు టారిఫ్‌ల నుంచి 90 రోజులపాటు రిలీఫ్ ఇచ్చింది. ఇక అమెరికా సైతం రష్యా నుంచి యూరేనియం లాంటి ఖనిజాలను కొనుగోలు చేస్తోంది. వీటన్నింటిని బట్టి చూస్తే.. రష్యన్ ఆయిల్ అనేది అమెరికా పైకి చెబుతున్న సాకు మాత్రమే అని అర్థమవుతోంది. రష్యా తన మాట విని ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపేయాలని ట్రంప్ కోరుకున్నారు. తద్వారా ఉక్రెయిన్ పునఃనిర్మాణానికి ముందుకొచ్చి.. లక్ష కోట్ల డాలర్ల మేర అమెరికా వ్యాపార సంస్థలకు బిజినెస్ కల్పించొచ్చని ఆయన భావించారు. తాను అధికారంలోకి వస్తే 24 గంటల్లోనే ఉక్రెయిన్, రష్యా మధ్య కాల్పుల విరమణ జరిగేలా చూస్తానని ఎన్నికల ప్రచారంలో ట్రంప్ హామీ ఇచ్చారు. కానీ యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ విషయంలో చైనా, భారత్ సాయం తీసుకునేందుకు ప్రయత్నించారట. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయడం ఆపేయడం ద్వారా రష్యా యుద్ధం ఆపేలా చూడాలని భారత్‌ను ట్రంప్ కోరారట. కానీ ట్రంప్ బెదిరింపు ధోరణి వైఖరికి సానుకూలంగా స్పందించలేదని చెబుతారు.భారత్ సహా ఇతర బ్రిక్స్ దేశాలకు తన డైరీ, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా మార్కెట్‌ను పెంచుకోవాలని అమెరికా భావించింది. కానీ రైతుల శ్రేయస్సు, ఇక్కడి ప్రజల సెంటిమెంట్ కారణంగా.. అమెరికా నుంచి పాలు, ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి భారత్ సుముఖంగా లేదు. దీంతో అమెరికన్ సంస్థల నుంచి ట్రంప్‌పై ఒత్తిడి పెరిగింది.ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్న ఓ సంస్థ పాకిస్థాన్‌తో క్రిప్టో డీల్ కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ ముందుగా భారత్‌తోనే ఈ ఒప్పందం చేసుకోవాలని భావించారట. కానీ భారత్ ఒప్పుకోకపోవడంతో.. ఆయన పాకిస్థాన్‌తో ఒప్పందం చేసుకున్నారని చెబుతారు. ఈ డీల్ వల్లే.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌ను రక్షించడానికి అమెరికా రంగంలోకి దిగిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. భారత్, పాకిస్థా మధ్య యుద్ధాన్ని తాను ఆపేశానని ట్రంప్ గొప్పగా చెప్పుకున్నారు. ఈ దెబ్బతో తనకు నోబెల్ శాంతి బహుమతి ఖాయమని ఆయన భావించారు. అందుకు తగ్గట్టుగానే ట్రంప్ పేరును నోబెల్ శాంతి పురస్కారం కోసం పాకిస్థాన్ నామినేట్ చేసింది. కానీ భారత్ మాత్రం తాము కాల్పులు విరమించడానికి ట్రంప్ మధ్యవర్తిత్వం కారణం కాదని స్పష్టం చేసింది. ఇది ట్రంప్ కోపానికి కారణమైంది.'నేను అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తాను, ముఖ్యంగా ఇంట్లోకి ఉపయోగించే సరుకుల ధరలు తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని దారిలో పెడతాను' అని ఎన్నికల సమయంలో ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే ట్రంప్ చెప్పినట్లు ధరలు తగ్గకపోగా.. ఆయన అధికారంలోకి వచ్చాక ధరలు మరింత పెరిగాయని అమెరికన్లు భావిస్తున్నారు. ట్రంప్ పాలసీల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందనే అభిప్రాయం కూడా అమెరికన్లలో ఉంది. అమెరికాను మళ్లీ గొప్పగా చేస్తానని ఎన్నికల టైంలో చెప్పిన ట్రంప్.. అమెరికా ఇండస్ట్రీలను బతికించి, అమెరికన్లను ఉద్యోగాలు కల్పించడం కోసం దిగుమతులపై సుంకాలు విధిస్తున్నారు. కానీ దీని వల్ల వస్తువుల ధరలు పెరిగిపోతుండటం.. అమెరికన్ల కొనుగోలు తీరును ప్రభావితం చేస్తోంది.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్ స్విఫ్ట్ వ్యవస్థ ద్వారా డాలర్ల రూపంలో చెల్లింపులు చేయకుండా రూపాయిల్లోనే చెల్లింపులు చేస్తోంది. ఈ రెండు దేశాలు కలిసి రూబెల్-రూపాయి ట్రేడ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. చైనా సైతం డాలర్లలో చెల్లింపుల బదులు యువాన్లలో చెల్లింపులను ప్రోత్సహిస్తోంది. మిగతా దేశాలు కూడా ఈ బాటలోనే నడిస్తే.. డాలర్ ప్రాబల్యం తగ్గిపోతుందనే భయం అమెరికన్ పాలకుల్లో ఉంది.దెబ్బకొట్టిన ఆపరేషన్ సింధూర్..ఆపరేషన్ సింధూర్‌కు ముందు అమెరికా నుంచి ఎఫ్-35 ఫైటర్ జెట్లను కొనుగోలు చేయాలని భారత్ భావించింది. కానీ మారిన పరిణామాల నేపథ్యంలో ఎఫ్-35ల బదులు రష్యా నుంచి -57 ఫైటర్లను కొనుగోలు చేస్తే బాగుంటుందనే యోచనలో ఇండియా ఉంది. అంతే కాదు ఆపరేషన్ సింధూర్ పుణ్యమా అని రక్షణ రంగంలో భారత్ శక్తి సామర్థ్యాలేంటో ప్రపంచానికి తెలిసొచ్చింది. దీంతో భారత్ నుంచి తక్కువ ధరకు నాణ్యమైన ఆయుధాలు కొనుగోలు చేయాలని బ్రెజిల్, కరేబియన్ దేశాలతోపాటు.. కొన్ని ఆసియా దేశాలు భావిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ ఎగుమతి దారు అయిన అమెరికాకు ఇది ఏమాత్రం రుచించని పరిణామం.రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. దేశీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా మార్కెట్లో సానుకూల సెంటిమెంట్‌ను తీసుకొచ్చేందుకు కొత్త కొత్త అవకాశాలను ఆయన వెతుకుతున్నారు. ఉక్రెయిన్, ఇండియా, చైనా లాంటి దేశాలు తమకు మార్కెట్‌గా ఉపయోగపడాలని ఆశిస్తున్న ట్రంప్.. అది జరగకపోవడంతో అసహనంతో ఉన్నారు.చైనాను ట్రంప్ ఒత్తిడి చేయలేకపోవడానికి చాలా కారణాలే ఉన్నాయి. చైనా ఆర్థికంగా బలంగా ఉండటమే కాకుండా.. అరుదైన ఖనిజాలను అమెరికాకు ఎగుమతి చేస్తోంది. ట్రంప్ తోక జాడిస్తే.. డ్రాగన్ ఈ రేర్ ఎర్త్ మినరల్స్ సరఫరాను నిలిపేస్తుంది.



## అనురాగ్ కశ్యప్ 'నిశాంఛి' టీజర్ విడుదల

ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో చాలా రోజుల తర్వాత రాబోతున్న చిత్రం 'నిశాంఛి' . అమెజాన్ స్టూడియోస్ ఇండియా సమర్పణలో రాబోతున్న ఈ చిత్రాన్ని జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ఆయిశ్వర్య్ థాకరే హీరోగా బాలీవుడ్‌కి పరిచయం అవుతుండగా, వేదిక పింటో, మోనికా పన్వార్, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, కుముద్ మిశ్రా కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాను సెప్టెంబర్ 19, 2025న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ సినిమాలో కథ ఇద్దరు అన్నదమ్ముల చుట్టూ తిరుగుతుంది. వారిద్దరూ వేర్వేరు దారుల్లో పయనించడం వల్ల వారి జీవితాలు ఎలా మారిపోయాయి అనేది ఈ చిత్ర ప్రధాన కథాంశం.



## నా వ్యాఖ్యల అర్థం మార్చేశారు: మృణాల్ ఠాకూర్



సీతారామం చిత్రంతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లోనే స్టార్ హీరోయిన్‌గా నిలిచిన మృణాల్ ఠాకూర్ బాలీవుడ్‌లోనూ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. బాలీవుడ్లో దశాబ్ద కాలం పాటు సినిమాలు చేసినా దక్కని గుర్తింపు, స్టార్‌డం మృణాల్ ఠాకూర్‌కి టాలీవుడ్‌లో మొదటి సినిమా సీతారామంతో వచ్చింది. ఆ వెంటనే నానితో కలిసి హాయ్ నాన్న అంటూ నటించిన ఈ అమ్మడు మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మృణాల్ ఉంది. సౌత్‌లో కంటే బాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసే ఆసక్తిని ఈ అమ్మడు కనబర్చుతుంది. మృణాల్ ఠాకూర్ వివాదాస్పద వ్యాఖ్యలు ఎప్పుడూ అందమైన ఫోటోలు, వీడియోలు, సినిమాలతో వార్తల్లో ఉండే మృణాల్ ఠాకూర్ ఈసారి అనూహ్యంగా తన వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా వార్తల్లో నిలిచింది. ఒక ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ అందం గురించి మాట్లాడుతూ అందం ప్రమాణాలను నిర్ధేశించింది. అందం గురించి మృణాల్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. చాలా మంది మృణాల్ చేసిన ఆ వ్యాఖ్యలను సమర్ధిస్తే కొందరు మాత్రం ఆమెను సోమరి అంటూ విమర్శలు చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు వ్యంగ్యంగా ఉన్నాయని కొందరు, ఆమె తీరు ఏమాత్రం కరెక్ట్ కాదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది. మృణాల్ఇంటర్వ్యూలో తాను గతంలో అందం గురించి చేసిన వ్యాఖ్యల గురించి స్పందించింది. తన వ్యాఖ్యలఅర్థం పూర్తిగా మార్చేశారు. తాను అన్నట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు నేను చేయలేదు. నేను అందం గురించి ప్రమాణాలను నిర్ధేశిస్తాను అని కొందరు అనుకుంటున్నారు, దాంతో జనాలు నేను సోమరి అని భావించారు.నాఉద్దేశం ప్రకారం వంకరగా ఉండటానికి సోమరిగా ఉండటానికి మధ్య చాలా తేడా ఉంది.

## జడల్ ఆగయా.. 'ది ప్యారడైజ్' నుంచి నాని ఫస్ట్ లుక్ రిలీజ్



హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్ దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ నాని ఫస్ట్ లుక్‌తో పాటు సినిమాలో నాని పాత్రను రివీల్ చేశారు మేకర్స్. ఈ మూవీలో నాని జడల్ అనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం రాసుకొచ్చింది. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

## టాలీవుడ్‌లోకి సోనాక్షి సిన్హా.. సుధీర్ 'జటాధర' టీజర్ రిలీజ్



టాలీవుడ్ నటుడు సుధీర్ బాబుప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర'ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనం దిస్తున్నాడు. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే మైథాలాజికల్, సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో సోనాక్షి శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జీ స్టూడియో సమర్పణలో ఉమేశ్ కె.ఆర్.భన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## దక్షిణాదికి చెందిన ఒక పెద్ద హీరో నాకు సారీ



మిల్కీ బ్యూటీ తమన్నా ఓవైపు సినిమాలు, మరోవైపు వెబ్ సిరీస్ లతో దూసుకుపోతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించింది. చిన్న వయసులోనే తాను ఇండస్ట్రీకి వచ్చానని... కెరీర్ తొలినాళ్లలో తాను ఎన్నో ఇబ్బందులు పడ్డానని చెప్పారు. చిన్న వయసులో ఇండస్ట్రీకి రావడం వల్ల తనకు ఏమీ తెలియదని అనుకునేవారని... తన విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూసేవారని తెలిపింది. తనను అవమానించేందుకు కూడా యత్నించారని చెప్పింది. ఇండస్ట్రీకి వచ్చిన కొద్ది కాలంలోనే దక్షిణాదికి చెందిన ఒక పెద్ద స్టార్ తో నటించే అవకాశం వచ్చిందని... ఆయనతో నటించేటప్పుడు కొన్ని సన్నివేశాల్లో అసౌకర్యంగా అనిపించిందని తెలిపింది. ఇదే విషయాన్ని దర్శకనిర్మాతలకు చెప్పానని... అప్పుడు ఆ హీరో 'హీరోయిన్ ను తీసేయండి' అంటూ సెట్ లో గట్టిగా కేకలు వేశాడని చెప్పింది. అయితే, ఆ మరుసటి రోజు తనంతట తానే తన వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పాడని వెల్లడించింది. తనకు కోపం వచ్చిందని... అందుకే అరిచానని చెప్పాడని తెలిపింది.

## అనుష్క.. యోగా టీచర్ ఇంకా ఇబ్బంది పడుతోందా?



స్వీటీ జేనియర్ హీరోయిన్ అనుష్క శెట్టి స్టార్ హీరోలతో సమానంగా స్టార్ డమ్‌ను సంపాదించింది. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్‌లో అనేక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించింది. ఆమె అరుంధతి లాంటి సినిమాలో నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అయితే ఇటీవల కాలంలో ఆమె నుంచి యాక్షన్ సినిమాలు రాలేదు. కానీ, తాజా సినిమా ఘాటీతో మళ్లీ యాక్షన్ పాత్రలో కనిపించి కనువిందు చేయనుంది. క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ కానుంది. తాజాగా సినిమా నుంచి ట్రైలర్ కూడా రిలీజైంది. ఇందులో ఆమె లుక్స్ బాగా వైలెంట్‌గా ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆమె లుక్స్‌పై రరకాల కామెంట్స్ వస్తున్నాయి. లావైపోయినట్లు కనిపిస్తుందని ట్రోల్స్ వస్తున్నాయి. అయితే అనుష్క ఒకప్పుడు యోగా టీచర్. అలాంటి ఆమె శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడంలో కష్టపడుతుందని అంటున్నారు. కెరీర్ లో తొలుత యోగా టీచరైన అనుష్క.. సినీ కెరీర్ లో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించింది. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి పనిచేసింది. అరుంధతి, బాహుబలి సినిమాల్లో ఆమె పాత్రలు హీరోయిన్‌గా ఇంకో స్థాయికి తీసుకెళ్లాయి. ఇక వేదంలో ఆమె పోషించిన పాత్రకైతే విమర్శకుల నుంచి సైతం అనుష్క ప్రశంసలు అందుకుంది. కానీ అనూహ్యంగా సైజ్ జీరో సినిమా ఒప్పుకోవడం ఆమె కెరీర్ గతిని పూర్తిగా మార్చివేసింది. ఈ సినిమా కోసం అనుష్క సహజంగానే చాలా బరువు పెరిగింది. మళ్లీ తగ్గించడానికి ఎంతో కష్టపడింది. కఠినమైన ఫిట్‌నెస్ మెయింటెన్ చేసినప్పటికీ, ఆమె ముందటి సైజ్ కు తిరిగి రావడం కష్టంగా మారింది. అయితే సినిమా కోసం బరువు పెరగడం ప్రశంసించ దగినదే.. కానీ, ఆ తర్వాత యాథవిధిగా మాత్రం మారడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. బాహుబలి సినిమాల తర్వాత అనుష్క.. భాగమతి, మిస్ శెట్టి- మిస్టర్ పొలిషెట్టి చిత్రాలలో నటించింది. రెండు చిత్రాలలోనూ, అనుష్కను క్లోజ్ షాట్లలో స్లిమ్ గా చూపించడానికి నిర్మాతలు గ్రాఫిక్స్‌ను ఉపయోగించా రని తెలిసింది. అప్పట్లో దీనిపై విమర్శలు కూడా వచ్చాయి. అనుష్క బయటి ఈవెంట్లకు రాకపోవడానికి ఇది కూడా ఒక కారణం అని టాక్. ఇటీవల బాహు బలి 10ఏళ్ల సెలబ్రేషన్స్‌కు కూడా ఆమె బహిరంగంగా కనిపించలేదు. తాజాగా ఘాటి ట్రైలర్‌లో, అనుష్క కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై కూడా విమర్శలు వస్తున్నాయి. ఆమెను సన్నగా చూపించడానికి సీజీని ఉపయోగించినట్లు కనిపిస్తోంది. దీంతో అభిమానులు కాస్త, నిరాశ చెందారు. మరి సినిమా విడుదలైయ్యాక పరిస్థితులు ఎలా ఉంటాయో ముందుముందు చూడాలి!

## 'కాంతార' నుంచి కనకవతిని పరిచయం చేసిన మేకర్స్

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. 2022లో రిలీజై బ్లాక్‌బస్టర్‌హిట్‌గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్?గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 02న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు ప్రకటించారు. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేయనున్నారు.



## అషు రెడ్డి.. చీరలో కూడా హై గ్లామర్ ట్రీట్!



ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన అషు రెడ్డి తరచూ సోషల్ మీడియా వేదికగా తన ఫోటో షూట్లతో, స్టైల్ స్టేట్మెంట్లతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఒకవైపు సినిమాలు, వెబ్ షోలు, యాంకరింగ్, మరోవైపు ఇన్‌స్టాగ్రామ్‌లో రకరకాల లుక్స్‌తో ఫాలోవర్లను పెంచుకుంటోంది. ఆమె పోస్ట్ చేసే ప్రతి ఫోటో సెకండ్లలో వైరల్ అవుతూ ట్రెండింగ్ లోకి వస్తుంటుంది. లేటెస్ట్ గా అషు రెడ్డి ఒక ట్రెడిషనల్ లుక్‌లో నెటిజన్లను మెస్మరైజ్ చేసింది. చక్కటి చీరతో క్లాసీ మేకోవర్‌లో ఫోటోషూట్ చేసింది. మెస్మరైజ్ చేసే చిరునవ్వుతో, స్మార్ట్ పోజులతో అషు ఎట్రాక్షన్ పెంచింది. మోడ్రన్ ఎలిగెన్స్‌తో పాటు సాంప్రదాయ హంగు కలిపిన ఈ లుక్స్ కి నెటిజన్లు ఫిదా అయిపోయారు. క్రీమ్ కలర్ కాంబినేషన్‌లో ఉండే ఈ చీరలోని ఫ్లోరల్ డిజైన్, లైట్ మెటీరియల్ స్టైలింగ్ అషు లుక్‌ని మరింత అందంగా చూపిం చింది. ఈ ఫోటోలకి "మాయం అయింది నా మనస్సు నీ వల్ల" అంటూ క్యాప్షన్ పెట్టింది. హ్యాష్‌ట్యాగ్స్‌తో పాటు, తన ఫోటోషూట్ బృందానికి క్రెడిట్ ఇస్తూ పోస్ట్ చేసింది. ఆమెను ఫాలో అయ్యే అభిమానులు, స్నేహితులు కామెంట్స్‌లో వర్షంలా ప్రశంసలు కురిపిస్తున్నారు. "సింప్లిసిటీకి, బ్యూటీకి పర్‌ఫెక్ట్ డెఫినిషన్", "గార్జియస్", "ఫెయిరీ టేల్ లుక్" అని కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. అషు రెడ్డి ట్రెడిషనల్ లుక్‌లోనూ ఎంత స్టన్నింగ్‌గా కనిపించగలదో మరోసారి నిరూపించుకుంది. . బాక్సాఫీస్ దబిడి దిబిడే అషు రెడ్డి సోషల్ మీడియా యాక్టివిటీ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం ఫ్యాషన్ లవర్స్ మాత్రమే కాదు, యూత్ కూడా ఆమె స్టైల్‌ని ఫాలో అవుతున్నారు. ఫోటోషూట్ లలో తనదైన మార్క్ చూపించడంలో ఆమె దిట్ట. వెస్ట్రన్, మోడ్రన్ లుక్స్‌లో అయితే టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంది. ఇప్పుడు చీరలో కూడా అదే ఎఫెక్ట్ చూపించి ట్రెండ్ సెట్ చేసింది. ప్రస్తుతం ఆమె ప్రొఫెషనల్ కెరీర్ కూడా ఫుల్ జోష్ లోనే సాగుతోంది. యాంకరింగ్, షూటింగ్‌లతో బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఫాలోవర్లతో టచ్‌లో ఉంటుంది.

## అయ్యర్ ఆడేది ఖాయమే



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంగ్లండ్‌లో ఐదు టెస్టుల సిరీస్‌తో ఆకట్టుకున్న టీమిండియా ఇప్పుడిక ఆసియాకప్‌పై దృష్టి సారించనుంది. అయితే ఇది టీ20 ఫార్మాట్‌లో జరగనుండడంతో జట్టు సభ్యులు కూడా మారనున్నారు. అనేక ప్రతికూల పరిస్థితుల మధ్య సెప్టెంబరు 9 నుంచి 28 వరకు యూఏఈలో ఈ టోర్నీ జరిగేలా షెడ్యూల్‌ను ఖరారు చేశారు. అదే నెల 14న ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించే భారత్-పాక్ పోరు కూడా జరుగుతుంది. 8 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో దుబాయ్, అబుధాబి వేదికలుగా మొత్తం 19 మ్యాచ్‌లను నిర్వహిస్తారు. మరోవైపు ఆసియాకప్‌లో పాల్గొనే భారత జట్టు కూర్పుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈనెల మూడో వారంలో బీసీసీఐ తమ టీ20 జట్టును ప్రకటించే అవకాశం ఉంది. అయితే మరో ఐదు నెలల్లోనే టీ20 వరల్డ్‌కప్ ఉన్న నేపథ్యంలో ఆ మెగా టోర్నీని దృష్టిలో ఉంచుకుని కూడా తాజా జట్టును ఎంపిక చేయాల్సిన బాధ్యత సెలెక్టర్లపై ఉంది. అయితే టెస్టు, వన్డేల మాదిరి కాకుండా టీ20 జట్టులో స్థానం కోసం విపరీత పోటీ నెలకొని ఉంది. అంతేకాకుండా టెస్టు ఫార్మాట్‌లో మాదిరి జట్టు సంధి దశలో కూడా లేదు. మరోవైపు ఇంగ్లండ్‌లో పర్యటించిన జట్టు ఆటగాళ్లలో గిల్, బుమ్రా, రాహుల్, పంత్, సిరాజ్ ఆసియాకప్‌లో ఆడే అవకాశం లేదని సమాచారం.

## సిరాజ్‌కు తగినంత గుర్తింపు దక్కలేదు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంగ్లండ్ టూర్‌లో భారత ఆటగాళ్ల ప్రదర్శన అద్భుతమని దిగ్గజం సచిన్ టెండూల్కర్ కొనియాడాడు. అనూహ్య ప్రదర్శనతో అలరించిన పేసర్ మహ్మద్ సిరాజ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. వాస్తవంగా అతడికి దక్కాల్సినంత గుర్తింపు దక్కలేదన్నాడు. 'మైదానంలో అతడి వ్యవహారశైలి నాకెంతో నచ్చుతుంది. ఎన్ని ఓవర్లు బౌల్ చేసినా అలుపనేదే కనపడదు. ఓ పేసర్ ఇంత ఉత్సాహంగా ఉండడం ఏ బ్యాటర్‌కూ నచ్చదు. చివరి రోజు వరకు సిరాజ్ అదే జోష్‌ను కొనసాగించాడు. సిరీస్‌లో వెయ్యి బంతులు వేసినా.. అతడు పేస్ తగ్గకుండా గంటకు 145 కి.మీ. వేగంతో బౌలింగ్ చేయగలడని కామెంటేటర్లు చెప్పడం విన్నా. అది అతడి పోరాట తత్వానికి నిదర్శనం. ఓవల్ టెస్ట్ చివరి రోజు సిరాజ్ ప్రదర్శనను ఎంత పొగిడినా తక్కువే' అని సచిన్ అన్నాడు. సిరాజ్ ఇప్పుడు రాణిస్తున్నట్టే ఇంతకుముందూ అద్భుతంగా బౌల్ చేస్తూనే ఉన్నాడని, అయితే అతని ప్రతిభకు తగిన గుర్తింపు మాత్రం లభించలేదని సచిన్ చెప్పాడు. ఇక ఓపెనర్ యశస్వీ జైస్వాల్ కూడా పరిణతి చెందిన ఆటను ప్రదర్శించాడని ప్రశంసించాడు. చివరి టెస్ట్‌లో బ్యాటింగ్‌కు కష్టమైన పిచ్‌పై సెంచరీ చేయడం అసాధారణమన్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎంతో ప్రశాంతంగా జట్టును నడిపించాడని సచిన్ కొనియాడాడు. భారత జట్టు గొప్ప ప్రదర్శనలో రాహుల్ కూడా కీలకపాత్ర పోషించాడని

## అర్జున్ గెలుపు



**చెన్నై-నవభూమి:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో తెలుగు జీఎం అర్జున్ ఇరిగేసి శుభారంభం చేయగా.. ద్రోణవల్లి హారికకు షాక్ తగిలింది. గురువారం జరిగిన ఓపెన్ తొలి రౌండ్‌లో అమెరికా జీఎం అవోండర్ లియాంగ్‌పై అర్జున్ నెగ్గాడు. తెల్లపావులతో ఆడిన అర్జున్ 48 ఎత్తుల్లో ప్రత్యర్థి ఆటకట్టించాడు. సహచరులు ప్రణవ్-కార్తికేయన్ మురళీ మధ్య గేమ్ డ్రాగా ముగిసింది. విన్సెంట్ కీమర్ (జర్మనీ) చేతిలో నిహాల్ సరీన్ పరాజయం పాలయ్యాడు. చాలెంజర్స్ విభాగం తొలి రౌండ్‌లో సహచర జీఎం దీప్తయాన్ ఘోష్ చేతిలో హారిక ఓడింది. ఇనియన్‌తో గేమ్‌ను వైశాలి డ్రా చేసుకొంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**